File Copy
Director of Information and Publicity, A.P.

VIASLAANDHRA, VIJAYAWAD-4. Phone 376 * * * Regd No. H-203

విశాలాంధ్ర

90180

సంపుటి 14 సంచిక 211] విజయవాడ • 17-10-1964 శనివారం [6 పేజీలు 7 పై.

విశాలాంధ్ర
నవంబరు 1 నుండి చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15:50	17 00
మూడు మాసాలు	7.75	8 50
ఒక మాసం	2:65	2 90

దౌత్య విధానంలో మార్పుండదని జపాన్‌లో రష్యారాయబారి ప్రకటన

టోకియో, అక్టోబరు 16

నూతన నాయకత్వం క్రింద రష్యా దౌత్యవిధానంలో ఏ రకమయిన మార్పులు రావని టోకియోలోని రష్యారాయబారి వ్లాదిమిర్ వినోగ్రాదోవ్ తెలిపారని, జపాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది.

జపాన్‌తో రష్యా స్నేహ సంబంధాలనే కల్గివుంటుందని వ్లాదిమిర్ జపాన్ విదేశాంగ మంత్రికి తెలిపారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పార్టీ ప్రథమకార్యదర్శి, సోవియట్ ప్రధాని కృశ్చేవ్ రాజీనామా

నూతన ప్రధానిగా కోసిగిన్, పార్టీప్రథమ కార్యదర్శిగా బ్రెజ్నెవ్ ఎన్నిక

రాజమండ్రిలో బియ్యంకరువు

మూడో నాడు కూడ ప్రజల పస్తులు

రాజమండ్రి, అక్టోబరు 14

రాజమండ్రిలో వేలాది పౌరులు దసరా పండుగనుఆనందంగా గడుపుకొనడానికి నోచుకోలేక పోతున్నారు. నేడు కూడా మార్కెట్టులో ఎక్కడా బియ్యం దొరకటం లేదు.

గత మూడురోజులుగా బియ్యపు దుకాణాలలో అత్యధిక భాగం మూతపడివున్నాయి.

బాగా సంపదలు చేతివుచ్చుకొని, వేలాది ప్రజలు వీధులవెంట తిరుగుతున్నారు. అక్కడ కూడా కిలో 1కి 75 పైసలు చొప్పున దొంగ బాటుగా బియ్యం అమ్ముతున్నారు.

అధికారులు ఇంతవరకు ఈ విషయంలో తీలాంటి తర్యదు అమలు జరపటంలేదు. ప్రజా ప్రతినిధులకు చేసిన వాగ్దానాలను పైకం వాడు పాటించటంలేదు. (వి. వి)

మంగళగిరిలో బియ్యం కొరత

దుకాణాల ముందు జనం విపరీతంగా చేరుతున్న స్థితి

మంగళగిరి, అక్టోబరు 14

మంగళగిరిలో తహశీల్దారు, డిప్యూటీ తహశీల్దారు, ఏ. టి. ఎస్. ఓ. లు నేడు తంబ్రోలు రేట్లకు బియ్యం అమ్మిస్తున్నారు. ప్రజలు విపరీతంగా బియ్యపు దుకాణాల ముందు గుమిగూడారు. స్థానిక కమ్యూనిస్టు కార్యకర్తలు జనాన్ని క్రమశిక్షణతో క్యూలలో నిలబెట్టి. ఎలాంటి గొడవ జరగకుండాచూశారు.

తాడేపల్లిగూడెంనుంచి వాలుగు వ్యాగన్ల బియ్యం కొరత ఏర్పడింది.

వెనుకటి విధానాలలో మార్పేమీ ఉండదని కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్దా' వ్యాఖ్య

మాస్కో అక్టోబరు 16

సోవియట్ యూనియన్ ప్రధాని పదవికి, కమ్యూనిస్టు ప్రథమ కార్యదర్శి పదవికి కృశ్చేవ్ ఇచ్చిన రాజీనామాను సోవియట్‌పార్టీ కేంద్రకమిటీ ఆమోదించి, కోసిగిన్‌ను ప్రధానిగాను, బ్రెజ్నెవ్‌ను పార్టీ ప్రథమ కార్యదర్శిగాను ఎన్నుకుంది.

వార్ధక్యంవల్లను, ఆరోగ్యం క్షీణిస్తున్నందువల్లను ఆ బాధ్యతల నుండి తనను తప్పించవలసిందిగా కృశ్చేవ్ చేసిన విజ్ఞప్తిని, బుధవారం నాడు సమావేశమయిన పార్టీ కేంద్రకమిటీ విస్తృత సమావేశం ఆమోదించిందని టాస్ వార్తాసంస్థ తెలియచేస్తున్నది

సోవియట్ ప్రభుత్వం ఇంతవరకూ అనుసరిస్తున్న విధానాలలో ఎట్టి మార్పు ఉండబోదని, నాయకత్వం మార్పులపై వ్యాఖ్యానిస్తూ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావదా' తెలియజేసింది.

అలెక్సెయ్ కోసిగిన్ ప్రస్తుతం ప్రథమ ఉపప్రధానిగా ఉన్నారు. మాస్కోలో కృశ్చేవ్ లేని సమయంలో ప్రధానమంత్రి బాధ్యతలను కోసిగిన్ చూస్తుండేవారు. ఆయన వయస్సు 60 సంవత్సరాలు.

లియోనిడ్ బ్రెజ్నెవ్ ప్రస్తుతం సోవియట్ పార్టీ కేంద్రకమిటీ కార్యదర్శిగా ఉన్నారు. ఇంతకుముందు సోవియట్ యూనియన్ అధ్యక్షులుగా కూడ ఆయన కొంతకాలం పాటు బాధ్యతలను నిర్వహించారు. మికోయాన్ అధ్యక్షపదవిని స్వీకరించడంతో బ్రెజ్నెవ్‌పార్టీ కార్యదర్శిగా నియమింపబడ్డారు. ఆయన వయస్సు 58 సంవత్సరాలు.

తనను బాధ్యతలనుండి తప్పించవలసిందిగా కృశ్చేవ్ చేసిన విజ్ఞప్తిని విన్న సుప్రీం సోవియట్ ప్రెసీడియం సమావేశమైదర్శించి ఆమోదించిందని టాస్ ప్రకటించింది. ప్రధాన మంత్రిగా కోసిగిన్‌ను సుప్రీం సోవియట్ ప్రెసీడియం ఏకగ్రీవంగా నిర్ణయించిందని కూడ టాస్ వార్తాసంస్థ తెలియజేసింది.

ప్రభుత్వస్థాయిలోను, పార్టీస్థాయిలోను ప్రధాన మార్పులు జరగబోతున్నట్టు నేటి సాయంకాలమే వదంతులు వ్యాపించాయి. రేడియోలో ముఖ్య ప్రకటన వెలువడనున్నట్లు పట్టణ దేశాల కమ్యూనిస్టుపార్టీ పత్రికా విలేకరులకు సోవియట్ స్నేహితులు తెలిపారు.

ఈ నిర్ణయాలను తెలిపే ప్రకటనను మాస్కో కాలమాన ప్రకారం అర్ధరాత్రి దాటిన కొద్దిసేపటికి టాస్ వార్తాసంస్థ విడుదల చేసింది.

మికోయాన్ అధ్యక్షతన సుప్రీంసోవియట్ ప్రెసీడియం గురువారంనాడు సమావేశమై, ప్రధాన మంత్రిత్వ పదవి విషయమై చర్చలు జరిపిందని టాస్ ప్రకటించింది. చర్చల అనంతరం కృశ్చేవ్ విజ్ఞప్తిని ఆమోదించి, ప్రధానిగా కోసిగిన్‌ను నియమించింది.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ విస్తృత సమావేశాన్ని గురించి టాస్ విడుదల చేసిన అధికార ప్రకటనలో ఇలా ఉంది:

"సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ విస్తృత సమావేశం అక్టోబరు 14 వ తేదీన జరిగింది.

"వృద్ధాప్యంచేతను, ఆరోగ్యంక్షీణిస్తున్నందువల్లనూ, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ ప్రథమ కార్యదర్శి బాధ్యతలనుండి, కేంద్ర కమిటీ ప్రెసీడియం సభ్యత్వ బాధ్యతల నుండి సోవియట్ యూనియన్ మంత్రి మండలి అధ్యక్ష బాధ్యతలనుండి తనను తప్పించవలసిందిగా ఎన్. ఎస్. కృశ్చేవ్‌చేసిన అభ్యర్థనను సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ విస్తృత సమావేశం ఆమోదించింది.

"సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ ప్రథమ కార్యదర్శిగా ఎల్. ఇ. బ్రెజ్నెవ్‌ను సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ విస్తృతసమావేశం ఎన్నుకున్నది."

1953 లో స్టాలిన్ మరణానంతరం ఆరు నెలలకు పార్టీ ప్రథమ కార్యదర్శిగా కృశ్చేవ్ ఎన్నుకోబడ్డారు. 1939 లో పార్టీ పొలిట్ బ్యూరోలో పూర్తి సభ్యులుగాను, సుప్రీం సోవియట్ ప్రెసీడియం సభ్యులుగాను ఎన్నుకోబడ్డారు.

1958 మార్చిలో సోవియట్ ప్రధానిగా కృశ్చేవ్ ఎన్నుకోబడ్డారు.

నేటి సాయంకాలం వెలువడ వలసిన ప్రభుత్వ వార్తాపత్రిక ఇజ్వెస్తియా వెలువడ లేదు. రేపు ఉదయం వరకు విడుదలవుతుందని ఇజ్వెస్తియా అధికారులు తెలియజేశారు.

కోసిగిన్ జీవిత సంగ్రహం

సోవియట్ ప్రధానిగా ఎన్నుకోబడ్డ కోసిగిన్, ఒక పేదకార్మికుడికి జన్మించాడు పెట్రోగ్రాడ్ ఇంజనీరు పట్టభద్రుడయ్యాడు.

1927 లో కమ్యూనిస్టుపార్టీలో చేరారు. సోవియట్ యూనియన్‌లో బట్టల ఉత్పత్తిని పెంచటంలో ఆయన ముఖ్యపాత్ర నిర్వహించారు.

1946 లో ఉప ప్రధానిగాను 1948 లో తేలికరకం పరిశ్రమల మంత్రిగాను నియమింపబడ్డారు. 1952 లో ప్రెసీడియం కాండిడేట్ (ప్రత్యామ్నాయ) సభ్యుడుగా ఎన్నుకోబడ్డారు. 1953 లో వినియోగ వస్తువుల పరిశ్రమల మంత్రిగా నియమింపబడ్డారు.

1957 లో మంత్రిగా నియమింపబడ్డారు.

సోవియట్ నూతన ప్రధాని
కోసిగిన్

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నూతన ప్రధాన కార్యదర్శి
బ్రెజ్నెవ్

1960 లో ప్రథమ ఉపప్రధాని అయ్యారు.

ప్రావ్దా వ్యాఖ్య

మాస్కో, అక్టోబరు 61

ఇంతవరకూ సోవియట్ ప్రభుత్వం కొనసాగిస్తున్న విధానాలే ఇకముందుకూడా కొనసాగుతాయని నేటి ఉదయం సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా వ్యాఖ్యానించింది.

ఇటాలియన్‌పార్టీ కమ్యూనిస్టు పత్రిక లా యూనిటా మాస్కో విలేకరి సోవియట్‌పార్టీ అగ్రనాయకులను కలుసుకొనగా ఇంతవరకు అనుసరిస్తున్న విధానాలనే సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అనుసరించగలదని స్పష్టంచేశారని, ఇటాలియన్‌పార్టీ కేంద్ర కమిటీ కార్యాలయం రోమ్‌లో ఒక ప్రకటన చేసింది.

జాన్‌సన్ వ్యాఖ్య

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ పదవీవిరమణపై అమెరికా అధ్యక్షుడు జాన్‌సన్ వ్యాఖ్యానిస్తూ, "ఆ మార్పులు తీవ్రమైన సంక్షోభానికి దిగ్బంధం కావచ్చు. కాకపోవచ్చు/ లేక విధానాలలో రాబోయే మార్పులకు దిగ్బంధం కావచ్చు" అని అన్నారు.

న్యూయార్క్‌లోని ఒక ఎన్నికల బహిరంగసభలో ప్రసంగిస్తూ జాన్‌సన్ పైవిధంగా వ్యాఖ్యానించారు.

పీపుల్స్ డైలీ

చైనా కమ్యూనిస్టు పార్టీ వార్తా పత్రిక పీపుల్స్ డైలీ, మొదటి పేజీలో "కృశ్చేవ్

(మిగతా 6 వ పేజీలో)

నందా ప్రభృతులతో సాదిక్ చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 15

కార్మికశాఖ మంత్రి శ్రీ టి. యమ్. సాదిక్ నేడిక్కడ కేంద్ర హోం మంత్రి శ్రీ నందాను, ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిని విడివిడిగా కలుసుకొని చర్చలు జరిపారు.

శ్రీ సాదిక్ ఈ రోజే శ్రీనగర్ నుండి ఢిల్లీ వచ్చారు. ఆయన ఢిల్లీలో మూడు రోజులుంటారు. ఆయన ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రిని, ఇంకా ఇతర కేంద్ర మంత్రుల్ని కలుసుకొని మాట్లాడుతారు.

శ్రీనగర్ నుండి ప్రయాణం కావడానికి ముందు శ్రీ సాదిక్ పత్రికలవారితో మాట్లాడుతూ, బక్షీగులాం మహమ్మద్ పైవున్న ఆరోపణల విచారణకు ఏ కోణంలో విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసినా చేయవచ్చునని అన్నారు. ఈ విషయమై ఢిల్లీలో కేంద్ర నాయకులతో చర్చించు తానని అన్నారు.

ఫాతిమా జిన్నాకు ఢాకాలోగొప్పస్వాగతం

జెండాలూ, నినాదాలతో ప్రజల సంతోష ప్రకటన

ఢాకా, అక్టోబరు 10

పాకిస్తాన్ అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న శ్రీమతి ఫాతిమా జిన్నాకు నేడిక్కడ విమానాశ్రయంలో లక్షమందికి పైగా ప్రజలు బ్రహ్మాండమైన స్వాగతం ఇచ్చారు.

శ్రీమతి జిన్నా ఒక వారం రోజులు తూర్పు పాకిస్తాన్‌లో ఎన్నికల ప్రచారంకోసం నేడు విమానంలో ఢాకా చేరారు.

విమానాశ్రయంలో ఆమెకు మౌలానాభషానీ ఖ్వాజా నాజిముద్దీన్, మజిబర్ రహమాన్, నూరుల్ అమీన్ వంటి ప్రముఖ ప్రతిపక్ష నాయకులు స్వాగతమిచ్చారు.

విమానాశ్రయం నుంచి తోరణాలతో అలంకరించిన మార్గంలో పెద్ద మోటారుకార్లు ఊరేగింపుతో శ్రీమతి జిన్నాను విడిదికి తీసుకు వెళ్ళారు. దారి పొడుగునా జెండాలు, నినాదాలతో ప్రజలు కోలాహలంగా స్వాగతం ఇచ్చారు.

నేటి సాయంకాలం శ్రీమతి ఫాతిమాజిన్నా పెద్ద బహిరంగ సభలో ఉపన్యసించారు. ప్రాథమిక హక్కులకై ప్రజలు సాగిస్తున్న పోరాటాన్ని విజయవంతం గావించడానికి కృషిచేస్తానంటూ ఆమె అన్నారు.

బ్రిటిష్ ఎన్నికలలో లేబర్ పార్టీ విజయ సూచన

మొత్తం 630 స్థానాలకు ఇంతవరకు 430, ఫలితాలు ప్రకటన: లేబర్ పార్టీకి 247, కన్సర్వేటివ్‌లకు 181, లిబరల్ పార్టీకి 2 స్థానాలు

లండన్, అక్టోబరు 16

బ్రిటిష్ పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో కన్సర్వేటివ్‌పార్టీ పై లేబర్‌పార్టీ గెల్చుందవచ్చునని ఇంతవరకు ప్రకటించిన, ఫలితాలను బట్టి నిర్ధారణ అయింది. బ్రిటిష్ పార్లమెంటుకు గల 630 స్థానాలలో ఇంతవరకు ప్రకటించిన 430 ఫలితాలలో 247 స్థానాలు లేబర్‌పార్టీకి 181 స్థానాలు కన్సర్వేటివ్‌పార్టీకి లిబరల్ పార్టీకి 2 స్థానాలు లభించాయి.

తొలిఫలితాలలోనే కన్సర్వేటివ్ సీట్లలో 14 సీట్లను లేబర్ పార్టీ గెల్చుకొనడంతో లేబర్ పార్టీ కార్యదర్శి లెస్‌లీ విలియమ్స్ బ్రిటన్‌లో లేబర్ పార్టీ ప్రభుత్వం ఏర్పడటం తథ్యమని ప్రకటించారు.

లిబరల్ పార్టీ నాయకులు కూడా తొలి ఫలితాలు వెలువడగానే అదేవిధంగా ప్రకటించారు.

వగం ఫలితాలు తెలిసేసరికే ముగ్గురు కన్సర్వేటివ్ మంత్రులు పోస్టుమాస్టర్ జనరల్ రెజినాల్డ్ మౌలింగ్స్ లివర్పూల్‌లోను ఆరోగ్యమంత్రి అంథోనీ బార్బర్ డాంకాస్టర్‌లోను, ప్రభుత్వ భవనాలశాఖమంత్రి జిమోత్రి రిప్పన్ నార్విచ్‌లోను ఓడిపోయారు.

యుద్ధానంతరం ఇవి 6 వ సాధారణ ఎన్నికలు. ఇప్పటికి మూడు ఎన్నికలలో వరుసగా కన్సర్వేటివ్ పక్షం గెల్చుంది ప్రభుత్వాధికారంలో ఉంది.

గత సంవత్సరం "పీర్" బిరుదును విసర్జించిన తరువాత ప్రస్తుత ప్రధానిగాఉన్న అలెక్ డగ్లస్ హ్యూమ్ సకాలంలో ఓటరుగా చేరకపోవడం వలన ఈ ఎన్నికలలో వోటు చేసే హక్కు పోగొట్టుకొన్నారు.

భారతకాలమానం ప్రకారం రాత్రి 1-30 ఓట్ల లెక్కింపు ప్రారంభమయింది.

1950 లో క్రితంసారి ఎన్నికలు జరిగి నప్పుడు నూటికి 84 మంది ఓటర్లుపోలింగ్‌లో పాల్గొన్నారు.

ఉదయం నుండే మైళ్ళ ఆవర్తిత క్యూలలో వోటర్లు తమ వోటును వినియోగించుకోవాలని పార్టీల కార్యకర్తలు ప్రచారం ప్రారంభించారు పోలింగ్ ఉదయం నుండి చురుగుగానే సాగింది.

పోటీ చాలా తీవ్రంగా ఉండటంవలన ఎవరు గెల్చినా, కొద్ది మెజారిటీతో గెలుస్తారనే అభిప్రాయం ఎక్కువగా ఉండటంవలన స్టాక్ మార్కెట్ నేడు అస్థిరంగావుంది. నూటికి 4 వంతులు ధరలు తగ్గాయి.

కన్సర్వేటివ్‌ల పక్షంగా ఎక్కువమంది వందేమందులు కానిపక్షం తెలుస్తోంది.

మొదటి ఫలితాలు ప్రకటించబడగానే ఆవచ్చినమెజారిటీలనుబట్టిఏపార్టీగెల్చుందుతుందో చెప్పడానికి గణాంక నిపుణులు తమ గణాంక యంత్రాలతో (కంప్యూటర్లు) సిద్ధంగావున్నారు. లక్షలాది ప్రజలు ఫలితాల బోర్డులను టెలివిజన్‌లో చూడటానికి, వ్యాఖ్యాతల ప్రసంగాలు వినడానికి భారత కాలమానం ప్రకారం ఉదయం 8-30 వరకు కూచున్నారు.

తొలిఫలితాలు

కన్సర్వేటివ్‌ల నియోజకవర్గమైన చెల్టెన్‌హామ్ ఫలితం ముందు ప్రకటించారు. దాంట్లో కన్సర్వేటివ్ అభ్యర్థే గెలుపొందినప్పటికి చాలా తక్కువ మెజారిటీతో గెల్చాడు. దీనినిబట్టి 57 సీట్ల మెజారిటీతో లేబరుపార్టీ గెల్చుందుతుందని ఒక టెలివిజన్ వ్యాఖ్యాత ప్రకటిం

(మిగతా 6వ పేజీలో)

ఐక్యపోరాటానికి వామపక్ష కార్మిక సంస్థల సన్నాహం

ప్రజల నెదుర్కొంటూన్న సమస్యలపై ప్రభుత్వ విధానాలుమారాలనిడిమాండ్

శ్రీ డాంగే, యాగ్నిక్, ఫెర్నాండెజ్ ప్రభృతులు హాజరైన మహాసభలో నిర్ణయం

అహ్మదాబాద్, అక్టోబరు 14

ప్రజలను పీడిస్తున్న సమస్యల విషయంలో కేంద్ర ప్రభుత్వం తన విధానాలను ఊ నవత్సరాంతం లోగా మార్చుకొనక పోతే, "భారత్ బంద్" ఉద్యమం తలపెట్టాలని వామపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు నేడిక్కడ నిర్ణయించారు.

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు, హింద్‌మజ్దూర్ పంచాయత్, యునైటెడ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు, బ్యాంకుల జీవితబీమా ఉద్యోగుల సంఘాల సమాఖ్యలు, అఖిలభారత వార్తా పత్రికోద్యోగుల సంఘం మున్నగు తొమ్మిది సంస్థల ప్రతినిధులు నేటి సమావేశంలోపాల్గొన్నారు ఈసంఘాలన్నింటికి చెందిన ప్రతినిధులతో "రాష్ట్రీయ సంగ్రామ సమితి"ని ఏర్పాటు చేశారు.

ధరల పెరుగుదలకు నూటికి నూరుపాళ్ళు తగిన విధంగా అధిక ధరల అలవెన్సును కట్టజేయుటకు యివ్వాలని, బోనస్ సూత్రాన్ని శాస్త్రీయ పద్ధతిలో మార్చాలని, ఆహారధాన్యాలలోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, బ్యాంకులను జాతీయం చేయాలని, దేశరక్షణ బడ్జెట్‌ను ఉపసంహరించాలని, రాజకీయ, కార్మిక నాయకులందరినీ విడుదల చేయాలని కోరుతూ అఖ అంశాల ప్రణాళిక నొకదానిని నేటి సమావేశంలో రూపొందించారు.

ఈ కనీస కోర్కెలను ప్రభుత్వం ఈ సంవత్సరాంతంలోగా ఆమోదించి తదనుగుణంగా ప్రభుత్వ విధానాలలో మార్పు తీసుకురాకపోతే, కష్టజీవులు కార్యాచరణకు ఉద్యమి వలసవస్తుని హెచ్చరిస్తూ తీర్మానించారు.

దేశంలో కార్మికోద్యమాన్ని బలపర్తరం చేసి, 'భారత్ బంద్'కు సన్నాహాలు సాగించడానికి "సంగ్రామ సమితి"ని స్థాపించారు. నేటి సమావేశానికి హాజరుకాని ఇతర కార్మిక సంస్థలు తమప్రతినిధులను 'రాష్ట్రీయసంగ్రామ సమితి"కి సంపదవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

నేటి సమావేశంలో పాల్గొన్న వారిలో భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్.ఎ. డాంగే, శ్రీ జార్జి ఫెర్నాండెజ్, శ్రీ ఇందూలాల్ యాగ్నిక్‌లు కలరు.

కన్వీనరుగా జార్జి ఫెర్నాండెజ్

ఈ "రాష్ట్రీయ సంగ్రామ సమితి" (ఐక్య కార్యాచరణ కమిటీ) కన్వీనరుగా జార్జి ఫెర్నాండెజ్ ఉంటారని శ్రీ యాగ్నిక్ తెలిపారు.

దేశంలో కార్మికోద్యమాన్ని సమన్వయపరచి పటిష్టం చేయవలసిందిగా కమిటీని ఆదేశించడం జరిగిందని శ్రీ యాగ్నిక్ తెలిపారు.

ప్రజల నెదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడంలో గుజరాత్ ప్రభుత్వపైపల్యానికి విరసనగా వచ్చే మాసం అహ్మదాబాద్‌లో సత్యాగ్రహం జరిపేందుకు సంజాతుమాత్వం అంతిసుండి వేయి మందికి పైగా వలంటీర్లను సమీకరిస్తామన్నారు

దీపావళిరోజున బోనస్ చెల్లించకపోతే బొంబాయిలో వేలాది పరిశ్రమ కార్మికులు సమ్మె జరుపుతారని శ్రీ కొల్హాట్కర్ తెలిపారు.

బ్రిటన్‌కు రష్యా నిరసన

లండన్, అక్టోబరు 14

బ్రిటన్‌కు చెందిన లెఫ్టినెంట్ కమాండర్ నైగిల్ లావిల్లి మాస్కోలో గూఢచారి చర్యలు జరిపాడని బ్రిటన్‌కు మరోమారు సోవియట్ తీవ్రనిరసన తెల్పినట్లు నేడిక్కడ బ్రిటిష్ అధికారులు వెల్లడించారు.

బ్రిటన్ అధికారులు సోవియట్ ఆరోపణను తిరస్కరిస్తూ, సోవియట్ అధికారులు దౌత్య మర్యాదలను అతిక్రమించారని తిరిగి ఆరోపించారు.

జీప్ ప్రమాదంలో భిలాయ్ సోవియట్ నిపుణుని దుర్మరణం

రాయ్‌పూర్, అక్టోబరు 15

భిలాయ్‌సమీపంలో నేటిరాత్రి జీపుప్రమాదం వలన భిలాయ్ ఉక్కు కర్మాగారంలో పనిచేస్తున్న సోవియట్‌పతకనిపుణులు దొకాయన మరణించారు. మరో ఇద్దరు నిపుణులు తీవ్రంగా గాయపడ్డారు.

తీవ్రంగా గాయపడిన జీపు డ్రైవరు కూడా అసుపత్రిలో మరణించాడు. సోవియట్ నిపుణులు ప్రమాదం జరిగిన స్థలంలోనే మరణించారు.

ఎదురుగా వస్తున్న జీపును ఢీకొనకుండా తప్పించుకోబోవటంలో ఈ ప్రమాదం జరిగింది.

సోవియట్ నిపుణులు ఆఫీసులో డ్యూటీ ముగించుకొని తమ నివాసాలకు వెళ్తున్న సమయంలో ఈ దుర్ఘటన జరిగింది.

భిలాయ్ ఉక్కుకర్మాగార జనరల్ మేనేజర్. మరికొందరు ఉన్నతోద్యోగులు, జిల్లా మేజిస్ట్రీటు ప్రమాదస్థలాన్ని, తీవ్రంగా గాయపడి అస్పత్రిలో చికిత్స పొందుతున్న సోవియట్ నిపుణుల నిద్దరినీ, చూచివచ్చారు.

కడప జిల్లా నుండి ఎగుమతులు నిలిపివేత

ఆహార పరిస్థితిపై ఆందోళనను ప్రకటిస్తూ జిల్లా పరిషత్ తీర్మానం

కడప, అక్టోబర్ 16

"కడప జిల్లాలో తిండి గింజలు లభ్యంకావని, లభ్యమైనా విపరీతమైన ధరలతో ఏర్పడిన, పరిస్థితికి కడపజిల్లా పరిషత్ తన ఆందోళనను ప్రకటిస్తున్నది. కడప జిల్లాకు ప్రభుత్వం నిర్ణయించిన చౌక డిపోలన్నిటినీ జిల్లాలో అవసరమైన స్థలాలలో వెంటనే తెరవాలనీ, ఇంకా మరిన్ని చౌక డిపోలను తెరచుటకు అనుమతించాలని ప్రభుత్వానికి జిల్లాపరిషత్తు విజ్ఞప్తి చేస్తున్నది. చౌక డిపోలకుచాలినంతబియ్యం, గోధుమలను వెంటవెంటనే సరఫరా చేయాలనీ, ఇతర జిల్లాలనుండి దిగుమతి చేసి, ఈ జిల్లానుండి ఇతర జిల్లాలకు ధాన్యం రవాణా కాకుండా నిషేధించి, అక్రమ నిల్వలను స్వాధీనపరచుకొని, జిల్లాలో తిండిగింజల కొరత ఏర్పడకుండా చూడాలని ప్రభుత్వానికి పరిషత్తు విజ్ఞప్తిచేస్తున్నది" అని కడపజిల్లా పరిషత్తు ప్రభుత్వానికి విన్నవించింది

ఈ నెల 9 వ సమావేశమైన కడప జిల్లా పరిషత్ ఏకగ్రీవంగా పైతీర్మానాన్ని ఆమోదించింది, చైర్మన్ డా॥ డి. యన్. రెడ్డిగారు అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టరు జిల్లా ఆహార పరిస్థితిపై వివేదించారు.

ప్రొద్దుటూరు సమితి ప్రెసిడెంటు శ్రీ కుంద్ర ఓబుళరెడ్డిగారు ఆహార పరిస్థితిపై తీర్మానాన్ని ప్రతిపాదించగా, శ్రీ కుందా రామయ్యగారు బలపరచారు. శ్రీ చంద్రఓబుళరెడ్డిగారు తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ సకాలంలో జిల్లాకలెక్టరు తన అధికారాలను వుపయోగించి అక్రమ నిల్వలను స్వాధీన పరచుకొనియుండినచో జిల్లాలో ఇంతసంక్షోభం వచ్చేయుండెదికాదన్నారు. శ్రీయుతులు పి.జి యరామకృష్ణారెడ్డి, బి. రామారెడ్డి, నాగిరెడ్డి సుబ్బారెడ్డిగార్లు మరికొన్ని సూచనలు చేశారు.

కావన మండలి సభ్యులు శ్రీ విజయరామరాజాగారు ఉపన్యసిస్తు, ఢిల్లీలో, కలకత్తాలో బడా ధాన్యవ్యాపారులను అరెస్టుచేసిన వెంటనే అక్కడి ధాన్యం ధరలు తగ్గినవనీ, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ధాన్యం వ్యాపారాన్ని జాతీయంచేస్తూ ఉత్తర్వులను జారీచేసిందనీ ఆహార పంపకాలకు ఇదే చక్కని పరిష్కార మార్గమనీ అన్నారు. జిల్లాకు నిలయమైన కడప జిల్లానుండి తండలాది లారీలలో బియ్యం సాగిపోతే, నిల్వలున్నవారు దాచిపెట్టి ప్రభుత్వం అట్టి వారిపై చర్య కుపక్రమించకపోతే పంక్షోభ మేర్పడక మరేమవుతుందని ప్రశ్నించారు. ప్రజలు కడలిన తర్వాతనే వ్యాపారస్తులు తయవడి సరకును బజారులో పెడుతున్నారనీ, ఈ విషయాలు నన్నిటిని కలెక్టరు, కలెక్టర్ల సమావేశంలో చెప్పి, ప్రజల పక్షాన ఈ సభలో వ్యక్తమైన అభిప్రాయాలకు అనుగుణ్యంగా నిర్ణయం చేయుటకు కృషిచేయాలని కోరారు.

ఎదురుపు పంపిణీపైకూడా సభ్యులు విశదమైన విమర్శచేశారు. గోదాము వద్దనరప్రాంతాల్లోనే ఎరువులు మాయమవుతున్నాయని, రైతులకు అందడంలేదనీ చెప్పారు. ఎదురుపు పంపిణీ కమిటీలో జిల్లా కలెక్టరు, పరిషత్తు చైర్మన్‌లనుకూడా చేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ మరో తీర్మానంకూడా ఆమోదించబడింది.

ఇదే సమావేశంలో స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో సభ్యత్వం గురించి కొంత తర్జన జరిగింది. ఒక సభ్యుడు శ్రీ పి. అర్జునరామకృష్ణారెడ్డి (ముద్దనూరు సమితి ప్రెసిడెంటు) గారి పేరును సంపసంశీమ కమిటీకి ప్రతిపాదించారు. ప్రతిపాదించిన సభ్యుడు తన సమ్మతిని తీసుకోలేదనీ, తాను కమిటీలో వుండడానికి యిష్టపడడం లేదు కావున ఉపసంహరించుకొంటున్నాననీ శ్రీ జయరామకృష్ణారెడ్డిగారు చెప్పారు. అలా వుపసంహరించుకోడానికి అవకాశం లేదనీ, జిల్లా పరిషత్ సభ్యులైనవారు, విధిగా ఏదో ఒక స్టాండింగ్ కమిటీలో సభ్యుడుగా వుండాలని చైర్మన్ వివరించారు.

చట్టం ప్రకారం అలా వుండక తప్పదనే మాట నిజమైనా ఇంకనూ మూడు స్టాండింగ్ కమిటీలున్నందున వానిలో దేనిలో నైనా సభ్యుడుగా వుండడానికి అవకాశంవుందిగనుక, ప్రస్తుతం ప్రతిపాదించిన సంపసంశీమ కమిటీకి పేరును ఉపసంహరించుకుంటున్నాననీ, పలానా కమిటీలోనే విధిగా వుండాలని నిర్బంధించడంతగదనీ అయన వాదించారు.

ఉపసంహరణకు అంగీకరించటం లేదని చైర్మన్ రూలింగు యిచ్చారు.

చైర్మన్ రూలింగుపైన శ్రీ జయరామకృష్ణారెడ్డిగారు కోర్టుకు వెళ్ళే ఆలోచనలో వున్నట్లు తెలుస్తున్నది. (వి. వి)

విశాలాంధ్ర

విద్యారంగంలో ప్రభుత్వ బాధ్యత

ఆనదికారస్థాయిలో పనిచేస్తున్న విద్యా సంస్థలను నిషేధించాలని బెంగుళూరులో సమావేశమైన కేంద్ర విద్యా సలహాసంఘం తీర్మానించింది. విశాల దృష్టంలో ధనం ఇచ్చిన విద్యార్థులకు సీట్లు ఇచ్చే ప్రాతిపదికపై పనిచేస్తున్న ప్రైవేటువిద్యాసంస్థలను, ముఖ్యంగా సాంకేతిక విద్యాలయాలను కేంద్ర మంత్రి శ్రీ దాగ్లా నిశితంగా విమర్శించారు.

విద్యాప్రమాణాలు పడిపోవటానికి ఈ విద్యాలయాలే కారణమని కూడా అన్నారు.

విద్యార్థులశక్తి సామర్థ్యాలను బట్టి కాక, విద్యార్థి చెల్లించగల ధనంప్రాతిపదికపై కళాశాలల్లో సీట్లుఇవ్వటమనే సూత్రం లోపభూయిష్టమనే విషయంలో సందేహంలేదు. కాని ప్రభుత్వం విద్యాలయాలను, సాంకేతిక సంస్థలను విరివిగా స్థాపించి హెచ్చుమంది విద్యార్థులకు విద్యావకాశాలు కలిగిస్తేనేతప్ప లేకపోతే, ఈ సమస్య పరిష్కారంకాదు. అనదికార విద్యా సంస్థలను నిషేధించి నందువలన కలిగే ఫలితం శూన్యం.

ధనికుల విద్యార్థులకు మాత్రమే విద్యావకాశం కల్పించటం సోషలిస్టు సూత్రాలకేవిరుద్ధమని దాగ్లా అంటున్నారు.

పేద విద్యార్థులందరికీ విద్యావకాశాలను ప్రభుత్వం కల్పిస్తున్నట్లయితే పై విమర్శ అర్థవంతమయ్యేది. కాని ప్రస్తుతం అది జరగటంలేదు.

విద్యాలయాల్లో ప్రవేశాన్ని కోరే అత్యధిక విద్యార్థులు, ధనికులు, పేదలు అనే వ్యత్యాసం లేకుండా విద్యావకాశాలను పొందలేక పోవటం నేడు కనిపిస్తున్న వాస్తవ పరిస్థితి. ఈ పరిస్థితిని తొలగించటానికి ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోక, కేవలం అనదికార విద్యా సంస్థలపై విరుచుకు పడటం దేనికి?

విద్యాప్రమాణాలను పెంచడానికి బెంగుళూరు మహానగర షస్సూత్ర పథకాన్ని ఆమోదించింది.ఉపాధ్యాయుల వేతనాలనూ పెంచవలసిన అవసరమున్నదని కూడా అభిప్రాయపడ్డది.

తీర్మానాలకు, పథకాలకు కొరత ఎప్పుడూ లేదు కావలసిందిఆచరణ. ఆ విషయంలోనే ప్రభుత్వం విఫలమౌతున్నది. ఉపాధ్యాయుల ప్రస్తుత వేతనాలు వారి వృత్తి బాధ్యతలకు ఏమాత్రం తగినట్లు లేవు. పెట్టుబడిదారులలో, పట్టణాలలో, ఆ వేతనాలు సైతం సక్రమంగా లభించవి. ఉద్యమాలున్నాయి. నెలల తరబడి జీతాలు రాక, ఉపాధ్యాయులు నిరసన దీక్షలను పూనవలసి వచ్చిన సందర్భాలు ఏర్పడుతున్నాయి.

కనుక ఉపాధ్యాయుల వేతనాలను పెంచాలనే తీర్మానాన్ని ప్రభుత్వం అమలు జరపదలచుకుంటే, ప్రజాశాలలో విద్యా పద్ధు శేటాయింపులను పెంచాలి. కేంద్ర విద్యా మంత్రి అందుకు సమర్థవంతంగా కృషిచేయగలిగితేనే, ఈ తీర్మానాలు అమలు జరుగుతాయి.

ఉపాధ్యాయ నియోజక వర్గాలను రద్దు చేయాలని కేంద్ర విద్యా సలహా సంఘం చేసిన సిఫార్సు పూర్తిగా తప్పు.

ఉపాధ్యాయులు రాజకీయాలలో ప్రవేశించకుండా ఉండేందుకై రాష్ట్ర సూచన చేసినట్లు వారంటున్నారు కాని అదే సమయంలో జనరల్ నియోజకవర్గాల నుండి ఎన్నికలలో ఉపాధ్యాయులు పోటీ చేసే అవకాశం ఎలాగూ ఉన్నదికదా అని తీర్మానాన్ని వివరిస్తూ కేంద్ర విద్యా మంత్రి దాగ్లా అన్నారు.

జనరల్ నియోజక వర్గం నుండి పోటీ చేస్తే ఉపాధ్యాయులకు రాజకీయ జ్ఞానం అందదని దాగ్లా భావమా?

ఈ వైఖరిని పూర్తిగా ఖండించవలసి ఉంది. ప్రత్యేకనియోజకవర్గాల పరిణామగా, కొందరైనా ఉపాధ్యాయులు శాసన మండలులకు ఎన్నికలగలుగు తున్నారు. వారి వృత్తికి సంబంధించిన సమస్యలను సమర్థవంతగా ప్రభుత్వ దృష్టికి తేగలుగుతున్నారు.

ఈ సౌకర్యాన్ని రద్దుచేయాలని కేంద్ర విద్యాసలహా సంఘం సిఫార్సు చేయటం, ఉపాధ్యాయుల ప్రయోజనాలకు తీవ్రమైన హానికలిగించటమే గాని మరొకటికాదు.

విద్యా మంత్రిత్వశాఖను స్వీకరించిన పిమ్మట శ్రీ దాగ్లా అంతకు పూర్వం విద్యా శాఖలో ఉన్న తలబరువు పరిపాలనా యంత్రాంగాన్ని ఒక వైపున తగ్గిస్తూనే, మరొక వైపున విద్యావ్యవస్థ పునః పరిశీలనకింటూ పెక్కు కమిషన్లను ఏర్పరచారు ఈ కమిషన్లు ఎలా పని చేస్తున్నాయో, ఎప్పటికి తమ పని పూర్తి చేస్తాయో కూడా తెలియదు.

ఉపాధ్యాయ నియోజక వర్గాలను రద్దు చేయాలని, అనదికార విద్యాసంస్థలను నిషేధించాలనీ, శ్రీ దాగ్లా అర్థవ్యాన కేంద్ర విద్యా సలహా సమితి చేసిన సిఫార్సులు, ప్రభుత్వం విద్యారంగంలో తన బాధ్యతలను గుర్తించి దనటానికి కార్యాచరణాలు మాత్రం కావు.

ప్రస్తుతం విద్యార్థులు, పొందుతున్న విద్యావకాశాలను, ఉపాధ్యాయులు పొందుతున్న సౌకర్యాలను రద్దుచేయటానికి మాత్రమే ఇవి తోడ్పడతాయి.

రోదసీ యాత్రికుల ధైర్యసాహసాలు

శ్రీ తారాచంద్ ప్రశంస

న్యూఢిల్లీ, అక్టోబరు 18

మూగుడు యాత్రికులతో రోదసి నౌక ఓస్కాడ్‌ను విజయవంతంగా అంతరిక్షంలోకి పంపించి గగన విహారానంతరం సురక్షితంగా భూమిమీదకు తిరిగి వచ్చేటట్లు సోవియట్ యూనియన్ సాధించిన మహోజ్జ్వల కార్యాన్ని ఈ రోజున యిక్కడ ఇండియా యునైటెడ్ స్కూల్స్ అసోసియేషన్ 14 వ వార్షికోత్సవ సందర్భంలో జరుగుచున్న విద్యార్థుల సమావేశంలో పార్లమెంటు సభ్యుడు డాక్టర్ తారాచంద్ ఉదహరించి, శక్తిగ్రద్దలతో ఉన్నతి దేశంకొరకు పనిచేసినందువల్ల ఇటువంటి మన కార్యాలు సాధించ వచ్చునని తెలియ జేశారు.

సోవియట్ దేశప్రజలు అత్యంత శ్రద్ధాభక్తులతోను, పట్టుదలతోను తమ దేశంకొరకు పనిచేస్తున్నందువల్లనే, అదేశం ఇటీవలి సంవత్సరాలలో అన్నిరంగాలలోను మహోద్యుతంగా పురోగమించిందని వీరు చెప్పారు.

భారతదేశ యువజనులు సోవియట్ దేశ యువజనులయొక్క అనుభవాలనుండి గుణపాఠాలు నేర్చుకొని, తమ దేశాన్ని సౌభాగ్యవంతంగా నిర్మాణం చేసుకోవాలని విద్యార్థులకు వీరు ఉద్బోధించారు.

ఈ 14 వ వార్షికోత్సవం అదివారంనాడు ప్రారంభించబడింది. ఇక్కడ నాలుగురోజులు సమావేశాలు జరుగుతాయి.

అన్ని ప్రాంతాలనుండి 500 మందికి పైగా ప్రతినిధులు, పరిశీలకులు సమావేశానికివచ్చారు.

భారత - సింహళ చర్చలకు సన్నాహాలు

కొలంబో, అక్టోబరు 18

సింహళ దేశంలో నివసిస్తున్న భారతీయుల సమస్య విషయమై, శ్రీమతి సిరిమావోకు, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి, భారతదేశంలో జరిగే దర్శనం సందర్భంలో పార్లమెంటుకు అక్టోబర్ 19 వ తేదీన, సింహళ రక్షణ, విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ శాశ్వత కార్యదర్శి శ్రీ ఎస్. క్యు. డియాస్, షరిద్దరు అధికారులు ఢిల్లీ బయల్దేరి వస్తున్నారు.

శ్రీమతి బండారనాయకే, ఆమె పార్లమెంటరీ కార్యదర్శి ఫెలిక్స్ బండార్‌నాయకే లండన్‌నుండి అక్టోబరు 22 వ తేదీనాడు ఢిల్లీ రావచున్నని భావించబడుతూ వుంది.

భారత-సింహళ దేశాల ప్రధాన మంత్రుల సమావేశానికి ఒకటి, రెండు రోజులు ముందుగా శ్రీ ఎస్. కు. డియాస్‌ను భారత దేశం రావలసిందిగా కామన్వెల్త్ సెక్రటరీ శ్రీ పి. యస్. ఝా కోరినందువలన వారు అక్టోబరు 19 వ బయల్దేరి వస్తున్నారు.

రెండు దేశాల ప్రధాన మంత్రులు సమావేశమైనప్పుడు దర్బారులో వారికి అవసరమయ్యే సమాచారాన్ని ముందుగా వీరు సమావేశమై సిద్ధపరుస్తారు.

సింహళ ప్రతినిధి అయిన యునైటెడ్ నేషనల్ పార్టీ నాయకుడు శ్రీ డడ్లీ సేనానాయకే కూడా ఈ దర్బారులో పాల్గొంటారని తెలుస్తున్నది.

సింహళంలో భారతదేశ రాయబారి శ్రీ వి. కె. కపూర్ ప్రధానమంత్రుల దర్బారులో పాల్గొనుటకు కొలంబోనుండి ఢిల్లీకి ఈవారం బయల్దేరారు. మార్గమధ్యంలో మద్రాసు విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ, ఈ దర్బారువల్ల మంచి పరిణామాలు కలుగుతాయని ఆశిస్తున్నట్లు తెలియజేశారు.

కేంద్ర ఆరోగ్య సమితి 12 వ సమావేశం అక్టోబరు 21, 25 తేదీలలో శ్రీనగర్‌లో జరుగుతుంది.

విచ్ఛిన్నానికిపారితోషికంకూడాచెల్లించాలా?

'విశాలాంధ్ర' ఆస్తిపాస్తుల విషయంలో శ్రీ సుందరయ్య విచిత్ర వాదనలపై శ్రీ రాజశేఖర్ ఖండన

'హిందూ అవిభక్త కుటుంబపు' ఆస్తిపాస్తులకు వర్తించే చట్టాలు ప్రజా సంస్థలకు వర్తించబోవని ఉద్ఘాటన

హైదరాబాద్, అక్టోబరు 15

'విశాలాంధ్ర' ఆస్తిపాస్తులు తమవి చెందాలంటూ పోటీపార్టీ నాయకుడు శ్రీ సుందరయ్య చేస్తున్న విచిత్రవాదనలు చూస్తుంటే హిందూ అవిభక్త కుటుంబాల వ్యక్తిగత ఆస్తిపాస్తులకు వర్తించే సూత్రాలు ప్రజాసంస్థలకుకూడా వర్తించేయాలన్న మన స్తత్వం ద్యోతకమవుతున్నదని వివరిస్తూ ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి ఈ దిగువ పత్రికా ప్రకటన జారీచేశారు.

"విజయవాడలో శ్రీ సుందరయ్య, శ్రీ నాగిరెడ్డిగారలుచేసిన ప్రసంగాలను నేను చదివాను. వారిద్దరు ఆలాంటి అబద్ధాలకు పాల్పడడంచూసి నేను ఆశ్చర్య చకితుడనయాను, వాడు ఏకదువుపెట్టిన అబద్ధాలంటే కొన్ని బాధించదవలసిన అవసరం లేకుండానే వచ్చి అబద్ధాలలోకానికి రేటెత్తి నవుతున్నాయి.

తాము నిజమైన విప్లవకారులమని, కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసు లోకి అవి నిరూపించదానికి వారిద్దరూ నానా తంటాలు పడ్డారు. తాము తినిన గోతిలో తామే పడగలమని వారు వాచు తెలుసుకోలేక పోయినట్లున్నారు. బాగాదుంబరంతో అసలు సమస్యను గందరగోళ పర్చవచ్చు నని వారు కలలు గంటున్నారు.

కాంగ్రెసును ఎదిరించాలా? లేదా అన్నది అసలు సమస్య కానేకాదు కాంగ్రెసును ఎలా ఎదిరించాలి అన్నదే అసలు సమస్య.

జాతీయ ప్రజాస్వామిక విప్లవ కర్తవ్యాలను కాంగ్రెసు ప్రభుత్వం పూర్తిగనెయజాలదని, కనుక దాని స్థానే జాతీయ ప్రజాస్వామిక సంఘటన ప్రభుత్వం ఏర్పడాలని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమం స్పష్టం చేస్తున్నది. జాతీయ ప్రజాస్వామిక సంఘటనలో కాంగ్రెసుకు స్థానంలేదనికూడా మా పార్టీ కార్యక్రమం స్పష్టంచేస్తున్నది.

అయినప్పటికీ, కాంగ్రెసును ఎదిరించాలా కూడదా అన్న సమస్య ఎలా ఉత్పన్నమవుతుంది? కాంగ్రెసును ఎలా ఎదిరించాలన్నదే అసలు సమస్య అని వీరే చెప్పారా?

కాంగ్రెసుకు వ్యతిరేకంగా పోరాడుతున్నంత మాత్రాన, మన అంతిమ లక్ష్యాలను ఆదే సమిగా ఒకటికి పది సార్లు, మంత్రాలు జపించినట్లు పునరుచ్చరణచేస్తూ కూర్చున్నంత మాత్రాన కాంగ్రెసును ఎదిరించ గలమా? ఈ రీతిలో కాంగ్రెసును ఓడించగలిగితే, కాంగ్రెస్ ఏనాడో నామరూపాలు లేకుండా అంతరించి పోవలసింది.

బూర్జువావర్గ నాయకత్వంగల కాంగ్రెసు సంస్థ, పెట్టుబడిదారీ పద్ధతిలో, భారతీయ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధిచేసే విధానాలను అమలుజరుపుతున్నదని మేము వాదిస్తున్నాము.

అలాంటి విధానాన్ని ఎదిరించి, ఓడించాలంటే, అందుకు కేవలం ప్రతికూల విమర్శ (నెగిటివ్ క్రిటిసిజం) మాత్రమే పనికోదేది. దేశం ముందు నిజమైన ప్రత్యామ్నాయమైన అభివృద్ధి విధానాన్ని, పెట్టుబడిదారీ యేతర అభివృద్ధి పంథాను, ప్రతిపాదించాలని మేము వాదిస్తున్నాము.

కాంగ్రెసుకు వ్యతిరేకంగా శక్తివంతమైన పోరాటాన్ని సాగించాలంటే, ఏ విప్లవకరపార్టీ అయినా, కాంగ్రెసులోని విస్తృత సంఘర్షణలను పరిగణనలోకి తీసుకొనక తప్పదు. విస్తృత పొరబడుట. సంపూర్ణతను కలిగిఉన్న కరణాపులుగల రాజకీయసంస్థ కాంగ్రెసు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.

కాంగ్రెసును వ్యతిరేకంగా సాగించే పోరాటంలో ఏది ప్రధాన లక్ష్యంగా వుంటుంది? కాంగ్రెస్ వెనుకగల అశేష జనసామాన్యాన్ని మనం సాగించే పోరాటాలలోకి తీసుకురావటమన ప్రధాన లక్ష్యం కావాలి. మనం చేపట్టే పోరాట రూపాలు, మనం చేసే నినాదాలు ఆ లక్ష్యానికి అనుగుణమైనవిగా వుండాలి కాంగ్రెస్ వెనుకగల ప్రజలు కాంగ్రెసు నాయకత్వాన్ని తిరస్కరించి, మనం సాగించే పోరాటాలలో అధికాధికంగా వచ్చి చేరేటందుకు అనువైన పోరాటరూపాలను, విధానాలను మనం చేపట్టవలసి వుంటుంది. ఇదే అసలు సమస్య.

ఈ సమస్యను సూటిగా ఎదుర్కొనడానికి బదులు శ్రీ సుందరయ్య, శ్రీ నాగిరెడ్డి గారలు చేయదాన్ని పెడమార్గం పట్టించడానికి ప్రయత్నించారు.

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు ప్రాతిపదికపై ప్రత్యామ్నాయాన్ని నిర్మించడానికి ఎవరు విధానాలు దారితీస్తామో జీవితాంతంవరకూ తేలిపోతుంది.

ద్వంద్వ వైఖరి

జాతీయ స్వాతంత్ర్యాన్ని, స్వతంత్ర వైదేశిక విధాని పటిష్టంచేసే చర్యలను ప్రభుత్వం చేపట్టిన సందర్భంలో మేము ప్రభుత్వాన్ని అభినందిస్తున్నకూడా వాస్తవమే.

ఉదాహరణకు బొకారో ఉక్కు కర్మాగారం విషయంలోనూ, కాంగో వైఖరి విషయంలోనూ, కాంగోరిపబ్లిక్ విషయంలోను, సమితి పాత్ర విషయంలోను, కాంగోరియా-పిషినియుర్నాలంమధ్య వివాదం విషయంలోను భారత ప్రభుత్వ వైఖరిని మేము అభినందిస్తున్నాము.

అయితే, ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను మాత్రం మేము ఎట్టి పరిస్థితులలోను అంగీకరించలేము. ఎస్. టి. ఓ కోర్కెలను ప్రభుత్వం నిరాకరించడానికి మేము ఎన్నడూ సమర్థించలేము. ఎల్లప్పుడూ రంగంలోని పరిణామాలను ప్రజాపక్షం పెట్టుకునేదానికి అనుగుణంగా అమ్మివేయాలని ప్రభుత్వం నిర్ణయించినప్పుడు మేము ఎన్నడూ దూరంగా వుండలేము. ఇలాంటి విషయాలలో తాను అనుసరించిన వైఖరిని మేము సమర్థించినంత మాత్రమే ప్రభుత్వ దుర్మార్గాలకు వంత పాడగలరు.

'విశాలాంధ్ర' ఆస్తిపాస్తులు తమవనుకొంటే నవే నంటూ శ్రీ సుందరయ్య అతి విచిత్రమైన తర్కం చేస్తున్నారు. హిందూ అవిభక్త కుటుంబపు ఆస్తిపాస్తులకు వర్తించే సూత్రాలే ప్రజా సంస్థల ఆస్తిపాస్తులకు కూడా వర్తించగల దన్న మన స్తత్వాన్ని ఆయన అలవర్చుకున్నట్టున్నారు.

ప్రజాసంస్థనుంచి ఒక ముక్క విచ్ఛిన్నమయి పోటీపార్టీని స్థాపించుకొన్నవారు తమ పార్టీలో చేరితే ప్రజాసంస్థ ఆస్తిపాస్తులలో కొంతభాగం తమకు చెందాలని, అలాంటి హక్కు తమకు కలదని ఆయన భ్రమిస్తున్నాడు.

గతంలో అనేక ప్రజాసంస్థలలో చీలికలు వచ్చాయి. అల్పసంఖ్యాకులు విడిపోయారు. కాని, గతంలో ఎవరికీ ఇలాంటి అమోఘమైన భావం తట్టలేదు. ఇది విచ్ఛిన్నానికి పారితోషికం ఇవ్వమని కోరినట్టు వున్నది. విచ్ఛిన్న సమితిలోని పాతసభ్యులలో అత్యధికులు సుందరయ్య పార్టీలో వున్నారనడం విశేషం. 'విశాలాంధ్ర' ఎక్కడ సమితి పాలకవర్గంలోని ఏకూసరు సభ్యులలో ఒక్క శ్రీ మోటూరి హనుమంతరావు మాత్రమే ఆయనలో వున్నారు. మరొకరు మొత్తం రాజీయాలనుంచి విరమించుకొన్నారు. పోటీ మిగతాసభ్యులందరు హడావిడిగా వున్నారు. తాము లేనివనయం చూపుతూ విచ్ఛిన్న సమితిలోని మెజారిటీని తాడుమూడు చేసినట్లు శ్రీసుందరయ్య చెప్పటం ఎంత అబద్ధమో దీనినిబట్టి స్పష్టపడుతున్నది.

విశాలాంధ్రను తాను, తన గ్రూపు మాత్రమే నిర్మించినట్లు శ్రీ సుందరయ్య అంటున్నారు. దీనిని గురించి ఎంత ఎక్కువగా చెబితే అంత మంచిది. అయిన చేస్తే దాని ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లోని కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణపు పాత్ర తాను, తన గ్రూపు ఉద్యమ నిర్మాణపు పాత్ర ఎంత అరిగిపోయి నట్టు ప్రసంగం నమ్మాలి.

కాని, 'విశాలాంధ్ర' పాలక సంస్థలోని మెజారిటీ సభ్యులు గాని, కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితిలోని అత్యధిక సభ్యులు గాని, కమ్యూనిస్టుపార్టీ జాతీయ పరిషత్‌లోని అత్యధిక సభ్యులు గాని, జిల్లా కార్యదర్శులు గాని, అత్యధికులు గాని, అయినకో వేతనం లేదు పైగా, ఆయనను విరాకరించారు. ఎంతటి విషాదం?

కాని ఆయన ఇప్పుడు పార్టీ సభ్యులలో అత్యధికులు తన వెనకాల వున్నట్లు వాదిస్తున్నారు 23 వేల మంది పార్టీ సభ్యులు తన వెనకే వున్నట్లు వెల్లడిస్తున్నారు ఈ ప్రగల్భాలలో ఏ మాత్రం సత్యం వున్నప్పటికీ, కేవలం మూడువేలమంది మాత్రమే పార్టీలో చేరివుండాలి.

ఎందుకంటే, మొత్తం పార్టీ సభ్యత్వం 31 వేలు మాత్రమే. శ్రీ సుందరయ్య చెబుతున్నట్టు 25 వేలు కాదు.

విచ్ఛిన్నకుల నాయకులైన శ్రీ సుందరయ్య తన పార్టీలో 28 వేల మంది సభ్యులు చేరినట్టు చెబుతున్నారు. "నమ్మి చేసిన ప్రతివారిని పార్టీలో సభ్యులుగా చేర్చుకోలేదు." అని తెనిన్ ఒక సందర్భంలో అన్నాడు. కాని, శ్రీ సుందరయ్యగారు మాత్రం చివరకు నమ్మి విచ్ఛిన్నకులను పైకం, తమ వివరైన వతోత్సవాను, విప్లవకర పార్టీలో చేర్చుకొనడానికి సిద్ధపడు తున్నారు. హైదరాబాద్ నగరంలో తన పార్టీలో చేరిన సభ్యుల పట్టికను ఒకసారి ఆయన నే తరగవేసుకోవుమంటే ఒక స్థానిక ఫ్యాక్టరీలో అయిన భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కాదుకాక ఆయన అనుదరులైన కొందరు 'ఏనవ కాబుడు' జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసులో చేరారు.

హాస్యాస్పదానికి కూడా అవధి అంటూ వుంటుంది. పోటీపార్టీసభ్యత్వాన్ని గోరంతలను కొండంతలుగాచేసి చూపటానికి, హద్దువద్దూ లేకుండా సభ్యత్వాన్ని చేరారు.

కనకు సుందరయ్య నగ్నసత్యాన్ని బయట పెట్టారు. భారత కమ్యూనిస్టుపార్టీయే తన ప్రధాన శత్రువని, కాంగ్రెసు మాత్రం కాదని లోకానికి చాటాలు ఇలా విచ్ఛిన్నకర నినాదం ఇచ్చినందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులు తమ అంతరంగాలలో శ్రీ సుందరయ్యను మనోళ్ళ కొనియాడుతుంటారు.

ప్రభుత్వం అమలుజరుపుతున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రతికూలంగా జరిగే పోరాటాలలో ప్రగతిశీల శక్తులన్నీ ఒక్కటై కూడ వలసివున్న ఈ తరుణంలో, ఇలాంటి విచ్ఛిన్నకర నినాదం ఇవ్వడంద్వారా శ్రీ సుందరయ్య ప్రభుత్వానికి ఎనలేనిసేవ చేసి పెడుతున్నారు. విప్లవ పదజాలం నుడుగులలో సాగుతున్న ఈ విచ్ఛిన్నదర్శన ప్రత్యేకత్వమాన్ని పెడమార్గం పట్టించి, అధ్యయనంలోని ఒక భాగం మరొక భాగంతో కీచులాడే పరిస్థితిని సృష్టిస్తుంది.

నాయకుని విప్లవ పదజాలం యూనీ, మోజు పడి, మోసపోయిన వారితో సహా, ప్రజలందరూ ఈ విచ్ఛిన్నకర వినాదంలో గర్భితమైవున్న ప్రమాదాన్ని గ్రహించగలరని ఆశిస్తున్నాము.

శ్రీ సుందరయ్య పార్టీవారు విజయవాడలో ఈ మధ్య కమ్యూనిస్టుపార్టీని దెబ్బ తీయడమే ప్రధానంగా పెట్టుకొని, వ్యవహరించిన పరిణామం పరిస్థితిని ప్రతిశత్రువులు ఏ విధంగా తమ స్వార్థానికి దక్కించి వినియోగించుకున్నారో, విజయవాడ పౌరులు స్వయంగా చూశారు.

సింహళ ప్రభుత్వ ఆధ్వర్యాన వార్తా పత్రికల కార్పొరేషన్

పార్లమెంటులో బిల్లు ప్రతిపాదన

కొలంబో, అక్టోబరు 15

సింహళ ప్రభుత్వ ఆధ్వర్యాన నడిచే వార్తా పత్రికల కార్పొరేషన్ (ది ఆసోసియేటెడ్ న్యూస్ పేపర్స్ ఆఫ్ సిలన్ సంస్థ) ఐదు దినపత్రికల్ని, మరికొన్ని వార, పక్ష పత్రికల్ని నడుపుతుంది. ఇందుకు వీలుగా ప్రతిపాదన సభలో ప్రభుత్వం నేడు బిల్లును ప్రవేశపెట్టింది.

ఈ సంస్థలో మెజారిటీ షేర్లు ప్రెస్ ట్రస్టు ఆఫ్ సిలన్ వార్తా సంస్థకుంటాయి. ఈ సంస్థ సింహళంలో ప్రధానమైన వార్తాసంస్థ.

శ్రీమతి బండార నాయకే స్వదేశం వచ్చిన తర్వాత అంటే నవంబరులో ఈ బిల్లు రెండవ పఠనానికి సభముందుకు వస్తుంది.

ప్రభుత్వ పక్షపత్రికల హర్షధ్వానాలమధ్య న్యాయాల పార్లమెంటరీ కార్యదర్శి ఈబిల్లును సభలో ప్రవేశపెట్టారు.

కోటి రూపాయల పెట్టుబడితో నడిచే ఈ కార్పొరేషన్‌ను 5 గురు డైరెక్టర్లు నిర్వర్తించుతారు. వీరిలో న్యాయాలామంత్రి, పాత్రికేయుల సంఘం ప్రతినిధి వుంటారు.

ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న పత్రికలు యజమానులకు ట్రిబ్యునల్ నిర్ణయించినమేరకు నష్టపరిహారం ఇవ్వబడుతుంది. ఈ నష్టపరిహారాన్ని న్యాయశాఖ మంత్రిత్వశాఖ, ఆర్థిక శాఖ సలహా మేరకు చెల్లించుతుంది.

సభలో ప్రవేశపెట్టిన 76 క్లాజుల బిల్లులో ఈ అంశాలు పేర్కొనబడినాయి. ఇవి వరకటి నుంచి స్వాధీనం చేసుకోబడిన వార్తాపత్రికలలో పనిచేసే ఉద్యోగులకు తిరిగి కార్పొరేషన్‌లో ఉద్యోగాలను ఇస్తారు. 1958 ఏప్రిల్ తర్వాత ట్రేడ్‌యూనియన్ కార్యకలాపాలలో పాల్గొన్నారనే సాకుతో ఉద్యోగాలనుండి ఈ పత్రికలలో ఎవరైనా బర్తరఫ్ చేసివుంటే అట్టివారికి డైరెక్టర్లద్వారా తిరిగి ఉద్యోగ మివ్వవచ్చు.

డైరెక్టర్లద్వారా ఈ సంస్థ పనివిధానాలు వగైరా అంగాంపై సలహాలు ఇవ్వడానికి ఒకటిగాని అంతకంటే ఎక్కువగాని సలహా సంఘాలను నియమించవచ్చు.

కార్పొరేషన్ స్వాధీనంచేసుకున్న పత్రికల పేర్లు ఇవి: సిలన్ డైలీన్యూస్, సిలన్ ఆబ్జర్వర్, సిలన్‌న్యూస్, దినమిణి, సెర్చ్‌లైట్, సిలన్ డైరక్టరీ, జనత, లంక జనహిత, సుహిరా, నవయుగయ, నవరసవియ, సీతమిన, దినకరన్.

ఈ బిల్లు ప్రకారం ఒక దానిని మైలోలోని సింహళ ప్రధాని సిరిమావోకు ప్రత్యేక దూత ద్వారా సంక్షేమదారు. ఈ బిల్లును మంగళవారం మంత్రివర్గం ఆమోదించింది.

సిలన్ డైలీ న్యూస్ ఆగ్రహం

లేకహౌస్ గ్రూపు వార్తా పత్రికలను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న పిదపనే "ది సిలన్ డైలీ న్యూస్" వ్యాఖ్యానించుతూ నియంతృత్వంవైపు సాగే లంక సమ సమాజ పార్టీ నడకలో ఇది మొదటిది అని వ్రాసింది.

దేశంలోని ప్రధానమైన పత్రికల గ్రూపును పూర్తిగా స్వాధీనం చేసుకోవడానికీ, పూర్తిగా కబ్జాలో చేయడానికీ ఉద్దేశించబడిన చర్య యిది.

తనకున్న ఎనలేని వనరులను ఉపయోగించుకొని లంక సమ సమాజపార్టీ, కర్మాగారపు వ్రజల స్వాతంత్ర్యాన్ని పూర్తిగా హరించి వారిని అణచివేసే దశకు వెళ్ళగలదు.

సోవియట్ రష్యాకు సింహళం టీ

కొలంబో, అక్టోబరు 15

సోవియట్ యూనియనుకు ఇంతవరకు నడుస్తున్నకొద్దీ రెట్టింపుకు పైగా ఎగుమతి చేసేందుకు సింహళ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నది.

వాణిజ్య, వ్యాపారశాఖామంత్రి శ్రీ టి. బి. ఇల్లంగరత్నేనాయకుడాన సోవియట్ యూనియనుకు వెళ్లిన వ్యాపార రాయబార వర్గం సోవియట్‌లో ఒక కొత్త ఒప్పందాన్ని చేసుకొంది.

ఈ ఒప్పందంప్రకారం టీ మాత్రమేగాక, రోజుజోళ్ళు, చొక్కాలు, తువ్వాళ్ళు తదితర ముఖ్యమైన ఎగుమతి చేస్తుంది.

సోవియట్ సింహళానికి వివిధ రకాల యంత్రాలను, యంత్రపరికరాలను, సిమెంటు, పెట్రోలియం పదార్థాలు తగ్గిస్తాలను తీసుకుంటుంది.

శ్రీమతి విజయలక్ష్మికి ఆక్స్‌ఫర్డ్ విద్యాలయం గౌరవ బిరుదు

అస్సోసర్, అక్టోబరు 15

మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కు ఆక్స్‌ఫర్డు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేటు డిగ్రీని ఇచ్చింది.

డిగ్రీ ప్రదానోత్సవానికి విశ్వవిద్యాలయ ఛాన్సలర్ హెరాల్డ్ మాక్మిలన్ అధ్యక్షత వహించారు.

శ్రీమతి విజయలక్ష్మి ప్రముఖ పత్రికా రచయితలు పరిచయంచేస్తూ ఆమెకు దాలా గొప్ప విజయాలు సాధించిన మహిళ అన్నారు.

అంతకుముందు శ్రీమతి విజయలక్ష్మిపండిట్ 120,000 పౌండ్ల ఖర్చుతో నిర్మించిన విశ్వవిద్యాలయ భవనాలకొలదానికి ప్రారంభోత్సవం జరిపారు.

ఐరాసలో చైనాను సభ్యరాజ్యంగా చేర్చుకోవాలి

రుమేనియా, పాకిస్తాన్‌ల సంయుక్త ప్రకటన

రావల్పిండి, అక్టోబరు 15

ఐరాసలో పర్యుత్పాదాయిగా చైనాను చేర్చుకోవటం అవసరమని అన్నిరాజ్యాలకు ప్రాతినిధ్యం వహించేదేనాను, శక్తివంతగాను ఉండకూడదని రుమేనియా ప్రధాని జార్జి మారెర్, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నే దిక్కుడ విడుదలచేసిన సంయుక్త ప్రకటనలో స్పష్టీకరించారు.

జార్జిమారెర్ రెండు రోజుల పాకిస్తాన్ పర్యటన ముగిసిన సందర్భంలో ఈ ప్రకటన వెలువడింది. ఆసియా, ఆఫ్రికాలోని నూతనంగా విముక్తి పొందిన అనేక దేశాలను సభ్యరాజ్యాలుగా చేర్చుకోవటంలో ఐరాస సంస్థ మరింత విశ్వవ్యాపిత రూపాన్ని తీసుకుంటుందని మారెర్ అన్నారు.

ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన వివాదాలు, శాంతికి ప్రమాదకరంగా ఎదగనిచోట్ల అవకాశం వల్ల అందోళన వ్యక్తం చేస్తూ, ఆటువంటి వివాదాలను ఐరాసప్రణాళిక ననుసరించి, అంతర్జాతీయ శాంతియత వర్తకుల ద్వారా పరిష్కరించుకోవాలని ఉభయ నాయకులు విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంలోనే, కాశ్మీర సమస్యను పరిష్కరించి, శాంతియతంగా పరిష్కరించుకోవలసిన ప్రాముఖ్యతను రుమేనియా ప్రధానికి అధ్యక్షులు వివరించారని ఆ సంయుక్త ప్రకటన తెలిపింది.

మంగళగిరిలో మంచినీటి పథకానికి శంకుస్థాపన

మంగళగిరి, అక్టోబరు 18

పంచాయతీరాజ్ శాఖామంత్రి శ్రీ ఎమ్ ఎస్. లక్ష్మీనర్సయ్య, రు. 5 లక్షల వ్యయంతో మంగళగిరి పంచాయతీ మంచినీటి పథకానికి మంగళగిరిలో అక్టోబర్ 30 వ తేదీన శంకుస్థాపన చేస్తారు.

శాఖామంత్రి నుండి నీటికి ఇబ్బంది పడుచున్న ముఖ్య యాత్రాస్థలమైన మంగళగిరిలోని 26 వేల ప్రజలయొక్క అవసరాలను ఈ మంచినీటిపథకం తాలావరకు తీర్చగలదు.

ఈ మంగళగిరి చుట్టుపక్కల చేనేత పరిశ్రమలోను, పొగాకు నిమింటు కంపెనీలోను పని చేసేవారు 3 వేల వరకు వుంటారు.

ఈ పూర్తిగల మాటుడు రోడుక

ప్రతిచోట, ప్రతిపేట బియ్యానికి కటకట

మిల్లర్లు బియ్యం సప్లయిచేయనందున ధరలు పెరిగి పేదల దురవస్థ

నిడదవోలు, అక్టోబరు 13

మూడురోజులుగానిడదవోలులోబియ్యంలేవు ప్రజలలో అలజడిగావుంది. ఈ విషయమంతా తెలుపుతూ జిల్లా కలక్టరుకు టెలిగ్రాం ఇచ్చారు దానిమీద కోవ్వూరు తాలూకా సప్లయి ఆఫీసరును, ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ వి. వి. యిల్. యన్. రాజు, కమ్యూనిస్టుపార్టీ అరసైజరు శ్రీ టి.వి. రత్నం, పైలట్సు యూనియన్ నాయకులు శ్రీ నడికోట సూర్యారావు, వర్తక సంఘం తరుపున శ్రీ వుద్దగిరి సత్యనారాయణగార్లు కలుసుకొని ఆహార పరిస్థితిపైన మాట్లాడారు. దానిపైన తాత్కాలికముగా 8 రోజులకు కు180 బస్తాలు బియ్యంప్రభుత్వం విధ్యించినదరలకు అమ్ముటకు 1051 బస్తాలు కేటాయించారు

తర్వాత ఈ రోజునుంచి బియ్యం అమ్మడం జరుగుచున్నది. కమ్యూనిస్టు పార్టీ వారంటీర్లు బియ్యం కొట్ల వద్దవుండి సక్రమ పంపిణీ జరిగేలాగును పనిచేయుచున్నారు. నిన్నటి రోజున కమ్యూనిస్టు పార్టీ కార్య కర్తలు 8 లారీలు బియ్యాన్ని తాలూకాసప్లయి ఆఫీసరుకు అప్పచెప్పారు. అందులో 3 లారీలు అక్కుపర్చ వచ్చిబియ్యం, ఆ బియ్యం నిడదవోలులోనే వర్తకులద్వారా అమ్ముటకు ఏర్పాట్లు చేయబడి నవి. ఇంకా అనేక లారీలు బియ్యం లారీలలో వచ్చు రైల్వే వాగనుద్వారా ప్రభుత్వ పుత్తడులకు వ్యతిరేకంగా పాలకొల్లు, మారుపేరు మొదలగు పట్టణముల నుండి వచ్చుచున్నవి.

అధికారులుమాపీ చూడనట్లుగా ప్రవర్తించుచున్నారు. కమ్యూనిస్టుపార్టీ వాలంటీర్లు దొంగ రవాణా పట్టుకొనుటకు రాత్రి పగలూ పనిచేయుచున్నారు. ఆ సందర్భంలోనే 12 వ తేదీన 8 లారీలు పట్టుకొని తాలూకా సప్లయి ఆఫీసరుకు అప్పజెప్పడం జరిగింది. పట్టణ కమ్యూనిస్టుపార్టీ అరసైజరు శ్రీ టి.వి.రత్నం, తాలూకా సప్లయి ఆఫీసరు, వర్తకప్రముఖులు శ్రీ ఉద్దగిరి సత్యనారాయణగార్లు బియ్యం సక్రమంగా ప్రజలకు అందేటట్లు కావలసిన ఏర్పాట్లు చేసినారు. దానిమీద పట్టణప్రజలలో నున్న ఆందోళన కొంతవరకుతగ్గినది. (వి.వి)

నిడదవోలులో ఎగుమతయ్యే బియ్యం లారీల పట్టివేత

నిడదవోలు, అక్టోబరు 12

పశ్చిమగోదావరిజిల్లా నిడదవోలులో నాలుగు రోజులుగా వర్తకులు బియ్యం అమ్మడంలేదు దానికి వారు చెప్పేకారణం తాలూకా సప్లయి ఆఫీసరు మొత్తం స్టాకువున్న బియ్యం అమ్మవద్దని చెప్పి వీడువేసినారనేది. దానిమీద పట్టణ కమ్యూనిస్టుపార్టీ, ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్‌చే జిల్లాకలెక్టరు, జిల్లా సప్లయి ఆఫీసరు లకు-తాత్కాలిక ఏర్పాట్లుచేసి బియ్యం ప్రజలకు అమ్మించాలని కోరుతూ-టెలిగ్రాములు ఇవ్వబడినాయి. తాలూకా సప్లయి ఆఫీసరును కమ్యూనిస్టుపార్టీఅర్గనైజరు శ్రీ టి.వి. రత్నం, పైలట్సు యూనియన్ నాయకులు శ్రీ నడికోట సూర్యారావు ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ నహాయ కార్యదర్శి శ్రీ యం. డి. యిస్మాయిల్‌గార్లు కల్సుకొని పట్టణములో నున్న ఆహార ఎక్సిడికి చెప్పి బియ్యం అమ్మడుకు కొన్ని సూచనలు చేసినారు. దానిమీద ఆయన వర్తకులతో మాట్లాడి స్థానికంగా కమిటీద్వారా అమ్ముటకు ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి వెంటనే 11 వ దల బస్తాలు బియ్యం అమ్మించుటకు ఏర్పాటు చేసినారు. ఈ సవ్రదింపులు జరుగుచుండగా కాకినాడ నుండి మూడు లారీలు బియ్యం పశ్చిమ నిడదవోలు నుండి ఇతర ప్రాంతమునకు ఎగుమతి చేయుటకు సంకల్పించిన బియ్యం మొత్తం 880 బస్తాలు లారీలతోసహా తాలూకా సప్లయి ఆఫీసరుకు స్థానిక కమ్యూనిస్టు అర్గనైజరు శ్రీ టి. వి. రత్నం, శ్రీ నడికోట సూర్యారావుగార్లు పట్టుకొందరు కలిసి పట్టుకొని అప్పచెప్పినారు. లారీవారి పక్షాన ఆ బియ్యం పాలకొల్లు గాని విశ్వనాథం అండ్ కంపెనీ నుండి నిడదవోలులోనున్న డ్రోకర్సు కృష్ణా అండ్ కంపెనికి పంపుచున్నట్లు వుత్తరములు వున్నవి. ఈ బియ్యం ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నిడదవోలులో ప్రజలకు అమ్మాలని కార్యకర్తలు ఆఫీసరు కోరినమీద ఆ లా చేయుటకు అంగీకరించారు. పట్టుకున్న బియ్యం స్థానిక గోదాములో ప్రభుత్వంవారు భద్రపరిచారు. (వి. వి.)

ఒంగోలులో తిండిగింజలకుకటకట

ఒంగోలు, అక్టోబరు 13

ఒంగోలులో ఆహారధాన్యాల పరిస్థితి చాలా విషమించి బియ్యంగాని, ఇతర ధాన్యములు కానీ ఎక్కడా దొరకడంలేదు. పట్టణంలో బియ్యం మాత్రమే అమ్మే వ్యాపారస్తులు తమ కొట్లను మూసివేసినారు. కొంతమంది చిల్లర వ్యాపారస్తులు అక్కడక్కడ బియ్యం చాలా హెచ్చు ధరలకు అమ్ముచున్నారు. కొంతమంది, కాయవరపు సూర్యనారాయణ మూకల కృష్ణమూర్తి కంపెనీవారుతక్కువ రకం బియ్యం-మానవులు తినడానికి పనికిరానిని-తెచ్చి కిలో 1 కి 0-88 పైసలు చొప్పున అమ్ముచున్నారు. గత్యంతరం లేక ప్రజలు వాటినేకొనుక్కుంటున్నారు. సబ్‌కలెక్టరు 7గురు వ్యాపారస్తులకు వర్తిల్లు ఇచ్చి మిల్లర్లవద్ద స్థాకు అప్పిస్తానని చెప్పినట్లుసమాచారం అందినది. (వి.వి)

ఓడరేవులో ఎగుమతి బియ్యం పట్టివేత

కాకినాడ, అక్టోబరు 12

పశ్చిమగోదావరిజిల్లా నిడదవోలులో నాలుగు రోజులుగా వర్తకులు బియ్యం అమ్మడంలేదు దానికి వారు చెప్పేకారణం తాలూకా సప్లయి ఆఫీసరు మొత్తం స్టాకువున్న బియ్యం అమ్మవద్దని చెప్పి వీడువేసినారనేది. దానిమీద పట్టణ కమ్యూనిస్టుపార్టీ, ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్‌చే జిల్లాకలెక్టరు, జిల్లా సప్లయి ఆఫీసరు లకు-తాత్కాలిక ఏర్పాట్లుచేసి బియ్యం ప్రజలకు అమ్మించాలని కోరుతూ-టెలిగ్రాములు ఇవ్వబడినాయి. తాలూకా సప్లయి ఆఫీసరును కమ్యూనిస్టుపార్టీఅర్గనైజరు శ్రీ టి.వి. రత్నం, పైలట్సు యూనియన్ నాయకులు శ్రీ నడికోట సూర్యారావు ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ నహాయ కార్యదర్శి శ్రీ యం. డి. యిస్మాయిల్‌గార్లు కల్సుకొని పట్టణములో నున్న ఆహార ఎక్సిడికి చెప్పి బియ్యం అమ్మడుకు కొన్ని సూచనలు చేసినారు. దానిమీద ఆయన వర్తకులతో మాట్లాడి స్థానికంగా కమిటీద్వారా అమ్ముటకు ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి వెంటనే 11 వ దల బస్తాలు బియ్యం అమ్మించుటకు ఏర్పాటు చేసినారు. ఈ సవ్రదింపులు జరుగుచుండగా కాకినాడ నుండి మూడు లారీలు బియ్యం పశ్చిమ నిడదవోలు నుండి ఇతర ప్రాంతమునకు ఎగుమతి చేయుటకు సంకల్పించిన బియ్యం మొత్తం 880 బస్తాలు లారీలతోసహా తాలూకా సప్లయి ఆఫీసరుకు స్థానిక కమ్యూనిస్టు అర్గనైజరు శ్రీ టి. వి. రత్నం, శ్రీ నడికోట సూర్యారావుగార్లు పట్టుకొందరు కలిసి పట్టుకొని అప్పచెప్పినారు. లారీవారి పక్షాన ఆ బియ్యం పాలకొల్లు గాని విశ్వనాథం అండ్ కంపెనీ నుండి నిడదవోలులోనున్న డ్రోకర్సు కృష్ణా అండ్ కంపెనికి పంపుచున్నట్లు వుత్తరములు వున్నవి. ఈ బియ్యం ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నిడదవోలులో ప్రజలకు అమ్మాలని కార్యకర్తలు ఆఫీసరు కోరినమీద ఆ లా చేయుటకు అంగీకరించారు. పట్టుకున్న బియ్యం స్థానిక గోదాములో ప్రభుత్వంవారు భద్రపరిచారు. (వి. వి.)

శ్రీహరి ప్రసాదరావు వర్ధంత్యుత్సవం

గుంటూరు, అక్టోబరు 12

ఆంధ్ర విద్యాన లలితకళా పరిషత్ ఆధ్వర్యాన అక్టోబరు 7 వ తేదీన "ఆంధ్ర నట పితామహ' హరిప్రసాదరావు 23 వ వర్ధంత్యుత్సవం శ్రీ ఏకా దండయ్యవంతుడు హాలులో జరిగింది. అనేకమంది పురప్రముఖులు, కవులు, రాజకీయులు సభకు విచ్చేశారు. పరిషత్ శ్రీ నడింపల్లి వేంకట లక్ష్మీనరసింహారావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ మందపాటి రామలింగేశ్వరరావు గారు సదస్యులకు స్వాగతం చెబుతూ, పరిషత్ లక్ష్యములను వివరించి, సభాధ్యక్షులు తమ ఉపన్యాసంలో నట పితామహుని నటనా వైదగ్ధ్యంగురించి బహుధా ప్రశంసించారు.

అనంతరం హరిప్రసాదరావు సమకాలికులు ప్రముఖ నటులు శ్రీ బండారు రామస్వామి నాయుడుగారిని పరిషత్ అధ్యక్షులు శ్రీ జూపూడి యజ్ఞనారాయణగారు పుష్పమాలాలంకృతుల గావించి సూటిపదహార్ల నొసంగి సత్కరించిరి. శ్రీ పశ్చిపూర్ణ ప్రజ్ఞాధ్యులవారు శ్రీ నాయుడుగారిని అభినందిస్తూ వ్రాసిన కవితాస్సులను తదిని సమర్పించారు. "తెలుగుసీసము" పత్రికా సంపాదకులు శ్రీ కె. వి. పున్నారావుగారు రూపొందించిన ఆంధ్రనట పితామహుని ప్రత్యేక సంచికను పరిషత్ అధ్యక్షులు శ్రీ కె వై. నారాయణగారు ఆవిష్కరించారు. తరువాత రాజమండ్రి "హరికుసుమ థియేటర్స్' విద్యార్థులు శ్రీ చింతా సుబ్బారావుగారికి పండిత కాలువా నొసంగిపరిషత్ చిహ్నముగల సరస్వతీ రజత పీఠమును బహూకరించారు.

హరికుసుమ థియేటర్స్ రాజమండ్రివారు "అవకుళ' నాటకం ప్రదర్శించారు.

అంతరిక్ష యాత్రికులకు అభినందనలు

నిడదవోలు, అక్టోబరు 14

సోవియట్ అంతరిక్ష యాత్రికులను అభినందించుతూ భారత-సోవియట్ మిత్రమండలి ఆంధ్రాబ్రాంచి ఉపాధ్యక్షులు, ప్రదేశ్ కాంగ్రెస్ నమితి కార్యదర్శి డాక్టరు వి.వి యల్.యన్. రాజుగారు ఈ క్రింది ప్రకటన చేసినారు

"అంతరిక్షయాన చరిత్రలో సోవియట్ యూనియన్ సాధించిన ఘనవిజయం, ప్రపంచ శ్రామిక వర్గానికి, శాస్త్రవేత్తలకుగర్వకారణం. ఈ నౌకను రూపొందించినవారికి ముఖ్యంగా సోవియట్ దేశ ప్రజలకు మా శుభాకాంక్షలు"

బియ్యంలో మట్టి నూకలు కలుపుతున్న బియ్యం వ్యాపారులు

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 9

ఎ. టి, ఎస్ ఓ, శ్రీ పి. నరసింహారావు, సివిల్‌సప్లయి రివెన్యూ ఇన్‌స్పెక్టరు, గ్రామాధికారి తాడేపల్లిగూడెం బియ్యం వర్తకుల నిర్ణయ ధరలకంటే ఎక్కువ ధరలకు బియ్యం అమ్ముతున్నారని దగ్గిర ఉండి అమ్మించారు. భాట్లిన సత్యనారాయణ, బండారు అప్పారావు అను బియ్యంవర్తకులు అదనపుధరలుకునియ్యం అమ్మినందునవారిపై కేసు పెట్టేటట్లు తెలుస్తూంది. 8 వ తేదీన జరిగిన సంఘటనవల్ల 9వ తేదీన బజారులో బియ్యం చిల్లర దుకాణాలు కొన్ని తెరవలేదు. తెరచి అమ్ముచున్న కొన్నిచోటివద్ద ఎడతెరిపి లేకుండా బియ్యంకొరకు పరిగాపులు పడి ఉండవలసి వస్తూంది. మూసిన దుకాణాలను తెరిపించుటకు అధికారులు పూనుకొనాలని బియ్యం 'డొరకసమే' అనే పేరిని ప్రజలలో కలగకుండా అధికారులు శ్రద్ధ తీసుకోవాలని, నిర్ణీత ధరలకు అమ్మే బియ్యంలో వ్యాపారస్తులు కలుపుతున్న మట్టి నూకవగైరా అక్రమాలను అరికట్టాలని ప్రభుత్వానికి ప్రజాసీకం విజ్ఞప్తిచేస్తున్నది. (వి. వి.)

శ్రీకాకుళంలో జిల్లా. రాష్ట్ర పండిత పరిషత్సభలు

శ్రీకాకుళం, అక్టోబరు 12

శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యాయ పండిత పరిషత్తు, కార్యవర్గ సమావేశం శ్రీ ఎం. సత్యంగారి అధ్యక్షతను శ్రీకాకుళం మర్చెంట్స్ హైస్కూలులో జరిగింది. శ్రీకాకుళం జిల్లా పండిత మహాసభకు జరుపుటకు, రాష్ట్ర పరిషత్తును ఆహ్వానించుటకు నిర్ణయించారు. ముఖ్యమంత్రిని సభా ప్రారంభకులుగా ఆహ్వానించుటకు కూడ నిశ్చయించారు. కార్యదర్శి, కానన మండలి సభ్యులు శ్రీ కూర్మాధాధ్యుడు పండితుల పరిస్థితిని పరిశీలించారు.

ఇటీవల పండితుల వేతనాలుసవరించిన వ్రతుత్వాన్ని అభినందిస్తూ సవరణలోగల లోపాలను వర్ణనాటికి ప్రభుత్వస్పర్థించారు.

హయ్యర్ ఫారములు అలవెన్సు వెంటనే అమ్మాలని జిల్లాలోగల ఉపాధ్యాయులకు ప్రొబేషన్ డిక్లరేషన్, సీనియరులతో నిమిత్తము లేకనే హెం డీ. సంస్కృతాలకు గ్రేడు 1 స్కేలు అమలు పరచాలని తీర్మానించారు.

పండదార పొనైటీలద్వారా గ్రామ ప్రజలకు సప్లయి చేయాలి. రైతులకు ఎరువులు, మంచి విత్తనములు బ్లాకులద్వారా సప్లయి చేయాలి అగ్రికల్చరల్, తక్కావిలోన్ ఇచ్చినవారలే ఇచ్చిన కొద్దిపాటిలోన్ కాకుండా మరలా రైతుకు యకరం ఒకటికి కనీసం రు 30-00 అయినా సప్లయి చేయకపోతే ముదుకు సరిపైర కొంత వంది కొంత పోయింది. ఇప్పుడు పైద పైరు అసలే రైతువద్ద శక్తిలేక విత్తనంసేని తోటలనాటి నందించ లేదు. కనుక పై సంగతులు అన్నిటిని దృష్టిలో ప్రభుత్వం వుంచుకో వలసివుంది.

విజయవాడ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు

విజయవాడ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు హాలులో అధ్యక్షులు డాక్టర్ వి. వి. సంకేశ్వరావుగారి అధ్యక్షతను మొన్న జరిగిన సభకు పుమారు 50 మంది హాజరైనారు. సభలో ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ కొత్త చట్టంలో వున్న నిబంధనలకు అనుగుణంగా కొన్ని మార్పులు సూచిస్తూ శ్రీ మొగల అప్పారావు (కమ్యూనిస్టు) ప్రవేశ పెట్టిన తీర్మానమును శ్రీ మొగిలి సత్యం (కాంగ్రెసు) బలపర్చినారు. తీర్మానం ఆమోదించినారు.

డన్‌లప్ టైర్లు హెచ్చు ధరలను అక్రమ సంపాదిని నివారించాలని సబ్‌కలక్టరువద్దకు రాజమండ్రి సిటీ సైకిల్ రిపేరర్స్ యూనియన్ వారు రేగింపుగా రాయబారం వెళ్ళినప్పటి దృశ్యం.

సైకిలు విడిభాగాల బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి

రాజమండ్రి సబ్ కలెక్టర్‌కు రిపేరర్స్ యూనియన్ విజ్ఞప్తి

రాజమండ్రి, అక్టోబర్ 14

రాజమండ్రి పట్టణ సైకిల్ రిపేరర్స్ యూనియన్‌వారు 9 వ సైకిళ్ళపై ఊరేగింపు వెళ్ళి, స్థానిక టైర్ వర్తకులవల్ల తమకు కలుగుతున్న కష్టనష్టాలు గురించి తూర్పు గోదావరిజిల్లా సబ్‌కలెక్టరుకు ఒక విజ్ఞప్తి సమర్పించారు.

వారు సమర్పించిన విజ్ఞప్తి పత్రంలో ఈ విధంగా పేర్కొన్నారు.

'రాజమండ్రి పట్టణంలో పుమారు 6000 సైకిళ్లు వున్నాయి. ఇవిగాక ప్రతిరోజూ పట్టణంవల్ల గ్రామాలనుండి 2000 సైకిళ్ళపై ప్రజలు రాజమండ్రి వస్తూవుంటారు.

ఈ సైకిళ్ళుగాక పట్టణంలో ఒక వెయ్యి రిక్షాబండ్ల వరకు వున్నాయి.

ఈ సైకిళ్ళకు రిక్షాబళ్ళకు పరిపడగ పైర్లు సప్లయి కావటంలేదు. ఈ పట్టణానికి నిర్ణయించిన పైర్ల కోటా ప్రకారం, వచ్చే పైర్లను స్థానిక వర్తకులు సక్రమంగా సప్లయి చేయకుండా వాటిలో కొద్దివాటిని మాత్రం, బ్యూరో నిలబెట్టి ఇస్తూ కోటాల్లో అధికభాగం దాచిపెట్టి కంట్రోలుధరలకంటె చాలా హెచ్చు ధరలకు అమ్ముకొంటూవున్నారు

డన్‌లప్ సైకిల్ టైర్ కంపెనీ ధర రు 5-56 లు వుంటే, వీరు 9 రూపాయలు దాచ్చుకు అమ్ముతున్నారు. రిక్షా పైరు రు 8-09 లు వుంటే 12 రూపాయలు వంటున అమ్ముతున్నారు.

ఈ విధంగా చేయటమేగాక పాత పైర్లను తీసుకొంటూ కొత్త పైర్ని సైకిలుకు చేయటానికి అర్థరూపాయి వసూలు చేస్తున్నారు.

ఈ స్థానిక వర్తకులు ఈ పద్ధతిగా చేస్తూ వున్నందువల్ల పట్టణంలోవున్న సైకిల్‌రిపేరర్స్ జీవితాన్నే పాడిని కలిగించే వృత్తిదెబ్బతిన్నదని సైకిళ్ళకు పైర్ల సప్లయిలేక అష్టకష్టాలు తిన్నవారే మూలపడివున్నారు.

అధికారులు వెంటనే కలగజేసుకొని, తమకు న్యాయంకలగజేయవలసిందిగాను తమకు జీవనోపాధిని కలిగిస్తున్న వృత్తిని నిలబెట్టవలసిందిగాను వారు తమ విజ్ఞప్తి పత్రంలో విన్నవించుకొని ఈ దిగువనవూపనలు వెంటనే అమలు జరపవలసిందిగా కోరారు

1. సైకిళ్ళ పైర్లను అధిక ధరలకు అమ్ముతున్న వర్తకులపై భారత రక్షణ నిబంధనల క్రింద దర్యాప్తు తీసుకోవాలి.

2 కంపెనీ ధరలకు సైకిలు పైర్లను సప్లయి చేయాలంది.

3. స్థానిక డీలర్సుకి పైర్లు వచ్చిన వెంటనే ప్రభుత్వం కబురుపెట్టి సక్రమంగా సప్లయి చేయాలంది.

4. పాత పైర్లను తీసుకొనవద్దని, కొత్త పైర్లు సైకిలుకు వేసినప్పుడు అర్థరూపాయి వసూలు చేయరాదని డీలర్సుని ఆదేశించాలి.

సబ్‌కలెక్టరుగారికి సమర్పించిన విజ్ఞప్తి పత్రంలో పై కోర్కెలను వెంటనే తీర్చవలసిందిగా రాజమండ్రి పట్టణ సైకిల్ రిపేరర్స్ యూనియన్ అధికారులను కోరారు.

మొలకలపూడిలో బంజరు సాగుదార్లకమిటీ

నెల్లూరు, అక్టోబరు 7

నెల్లూరు తాలూకా మొలకలపూడిలో అక్టోబరు 3 వ శ్రీ బొమ్మవరం వెంకటరామయ్యగారి అధ్యక్షతను బంజరు సాగుదార్ల సమావేశం జరిగింది. 800 లోపూగా, వ్యవసాయ కార్మికులు, పేద రైతులు కొద్ది మంది ధనిక రైతులు కూడా పాల్గొన్నారు. కామినేని వెంకటరావు బంజరు సాగుదార్లే కాక, ఇతర పోరంబోకు బంజరు సాగుదార్లుకూడా పూదివర్తి, ఎగువమిట్ట, కాకర్లపాలెం, పుంజులూరుపాడు, తిరుమలమ్మ పాలెం, వెంకటరెడ్డి పాలెం, నల్లూరువారిపాలెం, నడిగుంటపాలెం నుండి కూడా వచ్చారు ఈమధ్య వసూళ్ళలో ప్రభుత్వాధికారులు తీసుకొన్న నిరంకుశవైఖరినిగూర్చివారు వివరించారు.నిర్దాక్షిణ్యంగా చెంబులు, తపేలాలు, బైటకు విసరివేశారని చెప్పారు. కస్తులుమాత్రం కట్టుకామని.పెన్షాలు వసూళ్ళు వాయిదా వెయ్యాలని. ఎంత చెప్పినా వినరులేదని. కాని తాము చివరకు కస్తులు మాత్రమే చెల్లించామని చెప్పారు.

తదనంతరం దక్షిణ నెల్లూరు జిల్లా రైతు సంఘ ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎ. పద్మనాభయ్యగారు మాట్లాడారు.

రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో అధికాహారోత్పత్తిని సాధించుటకై అనాటి ప్రభుత్వం చెరువు బంజర్లనుండి సాగుకు వీలైన అన్ని రకాల పోరంబోకులు సాగు చేయుటకు అనుమతిని ఇచ్చిందనీ, కాని వ్యవస్థంత్రం సాధించాక, ఇన్ని సంవత్సరాల నుండి చేస్తున్న సాగుకు పట్టా నివ్వకపోగా, ఎన్నో అటంకాలు కల్గిస్తున్న విషయాన్ని ఆయన వివరించారు

తర్వాత 419 జి. ఓ. ను రద్దుచెయ్యాలనీ, బంజరు సాగుదార్లపై విధించిన కరిందలను అక్రమ పెనాల్టీలు రద్దుచెయ్యాలనీ, పెనాల్టీ వసూళ్ళను ఆపుచేయవలసిందనీ, సాగుకు లాయకైన బంజర్లకు పట్టాలివ్వాలనీ తీర్మానించారు

తదుపరి 80 మందితో బంజరు సాగుదార్ల కమిటీని ఏర్పరచుకొన్నారు.

చెర్వుసాగుపై పెనాల్టీ రద్దుకు డిమాండ్

లేగుంటపాడు, అక్టోబరు 8

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా లేగుంటపాడులో ఈ నెల 6 వ తేదీన చెరువు బంజరు సాగుదార్ల సమావేశం శ్రీ మాంపాటి అదినాయుడు అధ్యక్షతను జరిగినది, ఇన మరుగు, లేగుంటపాడు, చెర్లోపాళెం, రెడ్డిపాళెం, పేడూరు గ్రామాల సాగుదార్లు హాజరైనారు

తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ గునుపాటి రామచంద్రయ్య, కె. చంద్రమోహన్ గారలు హాజరైనారు,

418 జి. ఓ.ను, దానిమీదింగా సాగుదార్లపై విధించబడిన పెనాల్టీలనూ రద్దుచేయాలనీ. పనులేక తిండిగింజలు కొనలేక బాధపడుతున్న తరుణంలో కస్తులనూళ్ల పేరుతో నిర్బంధాలు చేయడం అన్యాయమనీ, కస్తు వసూళ్ళను జనవరి వరకూ వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. నెల్లూరుజిల్లాకు ధాన్యాగారమైన కోవూరు తాలూకాలోనే ప్రభుత్వం నిర్లక్ష్యంచేసిన రేటుకు గ్రామాల్లో బియ్యం దొరకటంలేదు. కేవలం 90 పైసలు అమ్ముతున్నారనీ. తాలూకాలోని అన్ని గ్రామాల్లోనూ చౌక డిపోలు స్థాపించాలని కోరారు.

కాగజ్‌నగర్‌లో ఎగుమతి అయ్యే బియ్యం పట్టివేత

కాగజ్‌నగర్, అక్టోబరు 10

ఆదిలాబాద్‌జిలా సిర్పూర్‌తాలూకా కాగజ్‌నగర్‌లో 7 వ తేదీ సాయంత్రం 5 గంటల సమయంలో, దొంగ వర్తకుడగు జాదోడే పట్టుబడినాడు. లారీలో 2 బస్తాల కిందిబియ్యం దొంగుతిండ పెట్టి తీసుకవచ్చి బరద్వాజగారి ఇంటిలోనుండి తీసుకొనిపోవుచుండు సమయమున కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన కాగజ్‌నగర్ ప్రజలు కనిపెట్టారు. తర్వాత జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పి. నర్సయ్య శ్రీ ఎం. తిమ్మరాయి, శ్రీ జి. మొండి, శ్రీ ఎ వీరయ్యగారలు, దాదాపు 500 మంది ప్రజలు అదే లారీని డ్రైవర్‌దార్ వద్దకు తీసుకొని వెళ్లారు.

తగిన దర్యాప్తు తీసుకొంటామని ఆయన వాగ్దానం చేశారు.

పన్నులు చెల్లించే గడువు పెంచాలని కృష్ణాజిల్లా లారీ యజమానుల సంఘ విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 10

కృష్ణాజిల్లా లారీ యజమానుల సంఘం తరపున అధ్యక్షులు శ్రీ జి. యస్. నాయుడు కార్యదర్శి శ్రీ శేషవరపుగార్ల నాయకత్వాన ఇటీవల ఒక రాయబారబృందం రవాణాకమిషనరు వారి సమక్షమునకు వెళ్ళి లారీ యజమానుల పడిన కష్టములను వివరించి ఈ దిసెంబరు 31 కో ఆర్థిక సంవత్సరాన్ని పొడిగించవలసిన టాక్సుల గడువును ఈ నెలాఖరువరకు పొడిగించవలసినదిగా ఒక వినతి పత్రమును సమర్పించారు.

మంత్రి పానుగంటిగారి చేతి, వెంటనే ఉత్తర్వులు పంపెదమని వాగ్దానము చేశారు.

సభలు - సమావేశాలు

ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం ఈనెల 20, 21 తేదీలలో, ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యాలయం, సేషనురోడ్డులో జరుగుతుంది. సమావేశంలో శ్రీ సల్లమల్లిరి ప్రసాదరావుగారు పాల్గొనెదరు. సమావేశం 20 వ తేదీ 1-0 గంటలకు ప్రారంభమవుతుంది.

* * *

గుంటూరుజిల్లా బాపట్ల తాలూకా కమ్యూనిస్టుపార్టీ 7 వ మహాసభ, ఈ నెల 24, 25 తేదీలలో, బాపట్లలో జరుగుతుంది ఈ సభకు జిల్లాసమితి కార్యదర్శి శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ హాజరౌతారు.

* * *

రేపల్లె పట్టణ కమ్యూనిస్టు మహాసభ యిసుకపల్లిలో అక్టోబరు 18 వ తేదీయం 10 గంటలకు జరుగుతుందని కార్యదర్శి శ్రీ బలరామయ్యగారు ప్రకటించు చున్నారు.

అక్రమ పెనాల్టీలు రద్దుచెయ్యాలనీ, వెంటనే పెనాల్టీల వసూళ్ళను ఆపుచేయవలసిందనీ, సాగుకు లాయకైన బంజర్లకు పట్టాలివ్వాలనీ తీర్మానించారు

తదుపరి 80 మందితో బంజరు సాగుదార్ల కమిటీని ఏర్పరచుకొన్నారు.

చెర్వుసాగుపై పెనాల్టీ రద్దుకు డిమాండ్

లేగుంటపాడు, అక్టోబరు 8

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా లేగుంటపాడులో ఈ నెల 6 వ తేదీన చెరువు బంజరు సాగుదార్ల సమావేశం శ్రీ మాంపాటి అదినాయుడు అధ్యక్షతను జరిగినది, ఇన మరుగు, లేగుంటపాడు, చెర్లోపాళెం, రెడ్డిపాళెం, పేడూరు గ్రామాల సాగుదార్లు హాజరైనారు

తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ గునుపాటి రామచంద్రయ్య, కె. చంద్రమోహన్ గారలు హాజరైనారు,

418 జి. ఓ.ను, దానిమీదింగా సాగుదార్లపై విధించబడిన పెనాల్టీలనూ రద్దుచేయాలనీ. పనులేక తిండిగింజలు కొనలేక బాధపడుతున్న తరుణంలో కస్తులనూళ్ల పేరుతో నిర్బంధాలు చేయడం అన్యాయమనీ, కస్తు వసూళ్ళను జనవరి వరకూ వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. నెల్లూరుజిల్లాకు ధాన్యాగారమైన కోవూరు తాలూకాలోనే ప్రభుత్వం నిర్లక్ష్యంచేసిన రేటుకు గ్రామాల్లో బియ్యం దొరకటంలేదు. కేవలం 90 పైసలు అమ్ముతున్నారనీ. తాలూకాలోని అన్ని గ్రామాల్లోనూ చౌక డిపోలు స్థాపించాలని కోరారు.

దక్షిణాఫ్రికాలో హెచ్చుగావున్న పారిశ్రామిక లాభాల రేటు

జాత్యహంకార ప్రభుత్వంపై బ్రిటన్, అమెరికాలమోజులోని అంతర్యం

హేతనికమైన జాతి వివక్ష విధానాన్ని అనుసరిస్తూ, నాగరిక ప్రపంచానికే తలవంపు తెచ్చి పెడ్తున్న దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని బహిష్కరించాలని, ఆ దేశంపై ఆర్థిక దిగ్బంధనం విధించాలని, యావత్తు ప్రపంచ ప్రజలు ముక్త కంఠంతో ఘోషిస్తున్నారు. ఐ. రా. స. అత్యధిక మెజారిటీతో ఆమోదించిన తీర్మానంలో తన సభ్య రాజ్యాలన్నింటికీ యిదే ఆదేశం యిచ్చింది. అయినా బ్రిటన్, అమెరికాలు వెర్వోయర్డ్‌నే పట్టుకొని వ్రేలాడుతున్నవి ఎందుకని? విదేశ పెట్టుబడులపై దక్షిణాఫ్రికాలో లాభం శాతం చాలా జాస్తి. ఆర్థికంగా యిదే ప్రధానమైన అంశం అంటూ, ఆల్జీరియాకు చెందిన 'లా పీపుల్' అనే పత్రిక యీ మధ్య రాసింది.

దక్షిణాఫ్రికాలో బ్రిటన్ పెట్టుబడులకు మొదటినుండీ ప్రధానమైన స్థానం వుంది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత నుండి ఆ దేశంలో అమెరికా పెట్టుబడుల్లు కూడా విపరీతంగా పెరిగాయి. ఈనాడు ఆ దేశంలో అమెరికా పెట్టుబడి 71 కోట్ల డాలర్ల కుపైగా వుంది. అంటే యావత్తూ ఆఫ్రికా ఖండంలోని అమెరికన్ ప్రయివేటు పెట్టుబడులలో 61 శాతం అన్నమాట.

ఎందుకింత పక్షపాతం?

స్వేచ్ఛా స్వాతంత్ర్యాలగురించి చి. దీన జనోద్ధరణ గురించి బాకా బూదే అమెరికన్ పాలకులు, వర్ణవివక్షను పాటిస్తూ యావత్తు ప్రపంచం రోసిన యీ దక్షిణాఫ్రికాపై వారికింత మోజు వుండటానికి కారణం లేకపోలేదు.

"ప్రపంచంలోని ఇతర దేశాలలో మనప్రయోజనాలు పెట్టుబడులపై సగటులాభం శాతం 11.5 శాతానికి మించదు. అదే దక్షిణాఫ్రికాలో 27 శాతం లాభం వస్తున్నది." అంటూ అమెరికాకువెందిన 'న్యూమాంట్ కంపెనీ' ఉపాధ్యక్షుడు బాంగ్‌హార్స్ట్ అనే ఆయన ఈమధ్యనే అసదు రహస్యం బైట పెట్టారు. ఈ అపారమైన లాభాల రేటుకు దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న జాతివివక్ష విధానమే కారణం.

అందుకనే ఈ వ్యవస్థను అతి ఉత్తమమైన పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థగా (పైకి ఆ మాట చెప్పలేకపోయినా) అమెరికాను పొగిస్తున్న పెట్టుబడి దారీవర్గం, హర్

రేడియో

ఆదివారం, అక్టోబరు 18
శక 1886 ★ ఆశ్వయుజ 26

విజయవాడ

357.1 మీ (840 కి.హెర్ట్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు; 6-40 అం. వా: 6-45 భద్రాద్రి రామ సుప్రభాతమ్; 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె. వా: 7-15 సంకీర్తనం; 7-30 దేవీ భాగవత ప్రశస్తి - ప్రవచనం - తెలుగు; 7-45 సుమధుర సంగీత్; 8-00 అం. వా: 8-15 లలితసంగీతం; 8-30 మురాటీ శ్రోతలకు, 9-00 బచ్చాం కేలియే; 9-30 కన్నడ శ్రోతలకు; 10-00 హిందీలో కడ.బ కార్యక్రమం; 11-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 చిత్రజగత్; 1-00 స్త్రీల కార్యక్రమం; 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 ప్రాదేశిక సుగం సంగీత్; 2-10 ఉ. వా: 2-20 బాలవినోదం; 3-00 మి. రిలే: 4-0 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం; 6-20 హై. మి. వలె: 7-00 తె. వా: 7-15 హై మి. వలె: 7-30 నగర శ్రోతలకు - సాహిత్య వికాసము: దూరకం; 8-00 ఆంగ్ల ప్రసంగం; 8-10 విరామ సంగీతం; 8-15 చిత్ర సీమ; 8-45 ఉర్దూ ప్రసంగం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 ఉ. వా: 9-30 సారంగి, 9-45 ఉర్దూలో కార్యక్రమం; 10-30 అం. వా: 10-35 సమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - బి

కడప

265.1 మీ (1130 కి.హెర్ట్జ్)

విశాఖపట్నం

322.6 మీ (930 కి.హెర్ట్జ్)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

89.42 మీ (3355 కి.హెర్ట్జ్)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై.ఎ.వలె: 7-45 సమాప్తి.

49.02 మీ (6120 కి.హెర్ట్జ్.)

8-00 హై. ఎ. వలె: 8-30 మందాల జగన్నాథరావు - వీణ; 9-30 సమాప్తి.

42.02 మీ (7140 కి.హెర్ట్జ్)

మధ్యాహ్నము: 12-30 హై. ఎ వలె: 2-10 కరంబ ; 2-20 హై. ఎ వలె: 4-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 హై. ఎ వలె: 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు; 7-30 వాద్యగోష్ఠి - విలయ విద్వాంసులు: 8-00 హై. ఎ. వలె: 8-45 వేణువు: 8-55 హై. ఎ.వలె: 9-15 ఆంగ్లమున; 9-30 సంగీతాత్మకం, 10-30 హై. ఎ. వలె: 10-35 వాతావరణసూచన, సమాప్తి- జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కి.హెర్ట్జ్)
60.98 మీ (4920 కి.హెర్ట్జ్)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళ గానం; 7-00 తె. వా: 7-15 సంగీతమంజరి; 7-30 ఎస్. నరసింహులు; 8-00 అం. వా: 8-15 నాదస్వరం - తి. రిలే: 9-15 సమాప్తి.

మధ్యాహ్నం: 10-45 అటవిరువు, 11-30 శతారంగం, 12-00 హనుమా, 12 30 సూర్య కాంతి - తి. రిలే: 1-00 వాద్యగోష్ఠి: 1-30 అం. వా: 1-40 గీతమంజరి: 1-50 తె. వా: 2-00 మధురగీతం; 2-10 'పాసామలర్' పిల్లలకు, 3-00 కైకడుత దైవం - సంక్షిప్త శబ్ద చిత్రం - తమిళం: 4-00 సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం: 6-00 అం. వా: 6-05 మ. ఎ వలె: 6-20 వాతావరణ మూదన, స్థానిక ప్రకటనలు వాణిజ్యవార్తలు (ఆంగ్లం): 6-30 కార్యక్రమ వివరణ - తమిళం: 6-35 మానావదుర్ ఎస్. నాగలక్ష్మి. 7-00 తె. వా: 7-15 క్లారినెట్ - విలయ విద్వాంసుడు; 7-30 ప్రవచనం తమిళం: 8-55 ప్రస్తుతాంశం: 9-0 అం. వా: 9-15 అంగ్లమున, 9-30 పాశ్చాత్య సంగీతం: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

పూలవరం

పూలవరం, అక్టోబరు 15

పశ్చిమ గోదావరి తాలూకా పోలవరంలోని కరివర్ హైయరు సెకండరీస్కూలు స్థితి చాల అధ్వాన్నముగా వుంది. 1963-64 లో హెడ్ మాష్టర్లు వణగారు మారారు. ప్రస్తుతం స్కూలు అసిస్టెంటు ఇంచార్జిగా వున్నారు.

ఇప్పటివరకు హైస్కూలులో అప్‌గ్రేడేడ్ కూళమెటిక్స్ అసిస్టెంటు, హిందీ పండితులు లేనేలేరు. ఆ పోస్టులు కాళీగానే యున్నవి. విద్యాశాఖవారు మా పోలవరం పాఠశాల పరిస్థితులను ఇకనైనా దాగుసరదాస్తుంది.

చేనేత పరిశ్రమపట్ల వివిధ ఎంక్వయిరీ కమిటీల కన్నీటితుడుపు సిఫార్సులు

చేనేత పరిశ్రమకు సంబంధించిన రెండు ముఖ్యమయిన సంగతులు యీ మధ్య తెలుగు దినపత్రికలలో పతాక శీర్షికన పలంకరించాయి. (1) పార్లమెంటుకు కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ మహావీరుడు సమర్పించిన ఆశోకమెహతా సంఘం సిఫార్సులు. (2) కేంద్ర వాణిజ్య ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి అఖిల భారత చేనేతమండలి సమావేశములో తెలియజేసిన వివరాలు.

వాల్లవ వందవర్ష ప్రణాళికలో అదనపు వస్త్రోపనరాలు చేనేతద్వారానే తీర్చాలని, 1963 నాటి స్థాయికే మిల్లులో చీరెలు దోవతులు వుత్పత్తిని పరిమితం చేయాలని, రంగు చీరెలు కేవలం చేనేతకే కేటాయించాలని, అఖిలభారత చేనేత బోర్డును చట్టబద్ధసంస్థగా మార్పుచేయాలని. అదనపు వస్త్రోత్పత్తిని తీర్చటానికి మొత్తం లక్ష మరమగ్గాలు చేనేత రంగంలో ప్రవేశపెట్టాలని శ్రీ అశోకమెహతా సంఘం సిఫారస్సుల్లోని కొన్ని ముఖ్యాంశాలు.

మన అవసర మెంత? మన ఉత్పత్తి ఎంత?

మనదేశ జనాభా 40 కోట్లు (అందరూ తలా ఒక్కింటికి 16 గజాలు (యింతకు మించి మనం యేనాడూ వుపయోగించలేదు) ప్రకారం 640 కోట్ల గజాలు, ఎగుమతులు 100 కోట్ల గజాలు కలుపుకుంటే 740 కోట్ల గజాల బట్ట అవసరముంటుంది.

తలవరి వాడకం 18 గజాలవరకు పెరగవచ్చని, ఎగుమతి యింకా వుండవచ్చని ఒక వాదన వుంది. మిల్లు యజమానులు తమకు ఉత్పత్తిలో ఎక్కువ భాగం కాజెయ్యడానికి చేసే వాదన తప్ప వాస్తవంగా తలవరి వాడకం ఏనాడు 18 గజాలకు అందుకోలేదు. ఎగుమతులందామా గత సంవత్సరం ఏప్రిల్ నెలలో పార్లమెంటులో మాట్లాడుతూ శ్రీమన్ భాయిషా విదేశ మార్కెట్లలో మన వస్త్రాలకు ఏర్పడుతున్న పోటీ దృష్ట్యా మన ఇవుళ్ళ దిగుమతి చేసుకొనే సాంప్రదాయ మార్కెట్లలో తగ్గుదల కన్పించిందని చెప్పారు. అఖిల జపాన్ కాటన్ స్పిన్నర్సు అసోసియేషన్ వారి లెక్కలప్రకారం ఆసియా ఆఫ్రికా దేశాలలో వారి ఎగుమతులు పెద్ద సహాయం అవసరం లేకుండా యీ (చేనేత) పరిశ్రమ నిలద్రొక్కుకొని స్వయం పోషకం కాగలదని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను" అని నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నాడు కేంద్ర కార్మికమంత్రి అయిన శ్రీ సంజీవయ్య గారు తెలిపియున్నారు. అయినా కేటాయింపు జరగలేదు.

1948 లో ఏర్పడిన అఖిలభారత కుటీరపరిశ్రమలబోర్డు చేనేతకు తగినంత వుత్పత్తి రంగాన్ని కేటాయించి దానిలోకి మిల్లులు చొరబడకుండా చేయమని సిఫార్సు చేశారు. గ్రామీణ పరిశ్రమల విచారణ కమిటీ (కార్వే కమిటీ) కూడా మిల్లు వస్త్రాల వుత్పత్తి పరిమితం చేయాలని సూచించింది. ప్రభుత్వం మాత్రం మిల్లుయజమానుల అనుకూలతపై ఖరీదనాడలేకున్నది.

ఆర్థిక యిబ్బందులు

చేనేత మరమగ్గాల రంగం పురోభివృద్ధికై చేనేత పరిశ్రమ పరిశీలక బృందము దు. 120 కోట్ల వస్త్రాన్ని సిఫార్సుచేసింది. ఇందుకు (ఆర్థిక) సంస్థల నుండి 98 కోట్లు, ప్రభుత్వం నుండి 97 కోట్లు, శేటాయించాలని, ప్రభుత్వం కేటాయించిన మొత్తము నుండి రు 58-74 కోట్లు చేనేత రంగానికి యివ్వాలని సూచించారు.

మొత్తాలు కేటాయించడంలో ప్రభుత్వం ఎప్పుడూ వెనకబడడంలేదు. కాని అమలు పరచేటప్పటికల్లా అడుమారవు తుంటాయి.

గత పది సంవత్సరాలలో యిందుకు కేటాయించిన నిధుల మొత్తం 97.75 కోట్లు కాగా ఖర్చుపెట్టినది 36 కోట్లు మాత్రమే.

అసలు నిధుల కేటాయింపులే అంతంత మాత్రం. అదరణలో అంతా మాయం.

ఉత్పత్తి కేటాయింపులు, నిధుల కేటాయింపులు - శ్రీ అశోక మెహతా సంఘము సిఫార్సులు ప్రభుత్వం ఆమోదించి అమలు జరిపితే కలిగే వనరులు మాత్రమే - మిల్లు యజమానులను కాదని ప్రభుత్వం మెహతా సంఘం సిఫార్సులు అమలు జరిపినా చేనేత పరిశ్రమకు వనకూరేది ఏమీలేదనేందుకే పై వివరణలన్నీ ఆర్థికసిఫార్సులోవున్న అన్యాయమైన అంశమేమిటంటే - చేనేత వస్త్రాలపై టోకు, చిల్లర అమ్మకాలపై రూపాయకు నాలుగు పైసలు రిబేటు యివ్వాలనడం యింతవరకు టోకు అమ్మకముపై రూపాయకు మూడు పైసలు, చిల్లర అమ్మకములపై రూపాయకు అయిదు పైసలు రిబేటు యిచ్చేవారు.

1954 సంవత్సరములో చేనేతరంగంలో యీ రిబేటు స్కీము అమలు జరిపినపుడు రూపాయకు ఒకటిన్నరణా (9 నయాపైసలు) వుండేది. క్రమేణ తగ్గిస్తూ వచ్చారు.

టోకు అమ్మకాలపై యివ్వబడే రిబేటు వ్యాపారస్తులకి చెందుతుంది. చిల్లర అమ్మకాలపై యివ్వబడే రిబేటు సామాన్య ప్రజలు (నేయగా వినియోగదారు)కే చెందుతుంది. వ్యాపారస్తులకు అందే రిబేటు ఎక్కువ జేయడము సామాన్య ప్రజలకు అందే రిబేటు తక్కువ చేయడం ఏ మాత్రం సమర్థనీయం కాదు.

నూలు మిల్లుల జాతీయం

మనదేశంలో దాదాపు 200 నూలు మిల్లులు వున్నాయి. సహకార రంగములో వున్న నూలు మిల్లులు వ్రేళ్ళపై లెక్కపెట్టవచ్చు మిల్లులన్నీ ప్రయివేటు యజమాన్యము క్రింద వున్నవే. వీటి ఉత్పత్తిపై ప్రభుత్వానికి ఎట్టి అజమాయిషీ లేదు. అందువల్ల మిల్లులకు (బట్టల) సరఫరా చేసినట్లు చేనేతకు నూలు సక్రమంగా సరఫరా చేయరు. అందువల్లనే చేనేత పరిశ్రమ తన ఉత్పత్తిని పూర్తి చేయలేక పోతున్నది. అంతేకాదు. నూలుమిల్లు యజమానులు కోట్ల లాభాలు గడించారు. ఏమాత్రం నష్టపరిహారం లేకుండా నూలు మిల్లులు జాతీయం చేయవచ్చు. చేనేత పరిశ్రమకు ప్రధానమైన నూలు సమస్య తీర్చటానికి ప్రభుత్వానికి వీలు వుంటుంది. నూలియొక్క ధరలు స్థిరీకరించి బడతాయి చేనేతబట్ట సరసంగా ప్రజలకు అందుతుంది. చేనేతకు నూలు సరఫరా సమస్య తొలిగి చేనేత పరిశ్రమ పరిశీలకసంఘం పోకపోవడం ఆశ్చర్యంగా వుంది.

బట్టల విడుదల సమస్య "స్టేట్ ట్రేడ్"

భారతదేశంలో బడాపెట్టుబడి దార్లు చేనేత రంగంలో లేరు. కేవలం చిన్న షావుకార్లు మాత్రమే వున్నారు. వ్యాపారం మందగించిన సమయాలలో బట్ట గుట్టలు గుట్టలుగా నిలబడి తన క్రిందనున్న చేనేతవారికి పని కల్పించలేని పరిస్థితి చేనేత షావుకార్ల (మాష్టరు పేర్లు)కు కలుగుచున్నది. వీరికి సహాయపడే చేనేతబ్యాంకు ఏర్పడుతామని ఎన్నటినుండో చెప్పడమేగాని యింత వరకు అమలు జరగలేదు

ప్రభుత్వమే "స్టేట్ ట్రేడ్" స్థాపించి చేనేత బట్టను టోకు వ్యాపారదశలో కొని విడుదల చేయటకు పూనుకొన్నప్పుడు చేనేత మార్కెటు ఒడుదుడుకులు లేకుండా వుంటుంది.

చేనేతపరిశ్రమ పరిశీలకుల ఎన్నో కమిటీలు ఏర్పడ్డాయి ఎన్నో సిఫార్సులు వచ్చాయి. కొన్ని అమలు జరిగాయి అయినా చేనేత పరిశ్రమ అభివృద్ధి చెందలేకనే వుంది. అంతే కాదు, దినగండం నూరేళ్లాయుష్కుగా వుంది.

1. చేనేత పారిశ్రామికులకు సాలు పోతం పొడుగునా నవుసుండుటకు తగినంత వుత్పత్తి రంగం వుండాలి.

2. బట్టనిల్వలు ఏర్పడి నవిదొరకని పరిస్థితి ఏర్పడకుండుటకు బట్ట విడుదల బాధ్యత ప్రభుత్వమే స్వీకరించాలి.

3. నూలుమిల్లులు జాతీయం చేసి చేనేతకు నూలు సక్రమంగా సరఫరా చేయటం ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి. కాని అలా జరగడంలేదు. కేటాయింపులను గూర్చి గొప్పగా చెప్పుకునే ప్రభుత్వం మొత్తం వుత్పత్తిలో 200 కోట్ల గజాలకు మించని చీరెలు, దోవతులు పూర్తి వుత్పత్తి చేనేత పరిశ్రమ ఎందుకు కేటాయించకూడదు?

ప్రకటనల్లో పాండిత్య ప్రకర్ష

మొట్టమొదట మిల్లులు కేవలం లాంఛాలు వర్ణించుట మాత్రమే వుత్పత్తి చేస్తుండేవి. క్రమేణ చేనేతను అణగద్రొక్కి చీరెలు, దోవతులు వుత్పత్తిని ఆక్రమించుకున్నాయి. యీ దురాక్రమణవల్ల చేనేత పరిశ్రమకు కోలుకోలేని దెబ్బతగిలింది. అందువల్ల చీరెలు, ధోవతులు ఉత్పత్తి మిల్లులకు 1963 నాటికి పరిమితి చేసినా చేనేతకు ఒరిగేదేమీ లేదు. మిల్లులు నష్టపోయేవేలేదు. గత మూడు దశాబ్దాలుగా చేనేతవారు పరిశ్రమ రక్షణకు మిల్లులకు తమకు పోటీలేని విధంగా చీరెలు దోవతుల యావత్తు ఉత్పత్తి చేనేతకే కేటాయించాలని పోరాడుతున్నారేగాని 'రంగు' చీరెలు 'అంచు' ధోవతులనికాదు. ఒక రకంగా యూనైటెడ్ రంగు చీరెలు మిల్లులలో ఉత్పత్తి కావడం కష్టమని చెప్తారు. అందువల్ల రంగు చీరెలు చేనేతకే కేటాయించాలన్న సిఫార్సు సిఫార్సు మాత్రమే.

1960 లో జరిగిన చేనేతసదస్సులో మాట్లాడుతూ ప్లానింగుమంత్రి నందాగారు అఖిలభారత చేనేత బోర్డుకు కమిషన్ మార్పుకు తన వ్యతిరేకతను తెలియజేశారు.

రకం కేటాయింపా? రాశి కేటాయింపా?

1942 లో ఏర్పడిన ఫ్యాక్టస్ పైండింగ్ కమిటీ చేనేతకు కొన్నిరకాల రిజర్వేషన్‌లు ఆశించిరించింది. చేనేత పరిశ్రమకు చీరెలు, ధోవతులు వుత్పత్తియావత్తు రిజర్వేషన్ చేయాలనిభారతదేశ రాష్ట్రాలు అన్నింటిలోనూ ఏకగ్రీవంగా ఆమోదించాయి. కేవలం ఒక్క చీరెలు, దోవతులను మాత్రం చేనేతకు కేటాయించే విషయంలో వేరే ప్రభుత్వ సహాయం అవసరం లేకుండా యీ (చేనేత) పరిశ్రమ నిలద్రొక్కుకొని స్వయం పోషకం కాగలదని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను" అని నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నాడు కేంద్ర కార్మికమంత్రి అయిన శ్రీ సంజీవయ్య గారు తెలిపియున్నారు. అయినా కేటాయింపు జరగలేదు.

1948 లో ఏర్పడిన అఖిలభారత కుటీరపరిశ్రమలబోర్డు చేనేతకు తగినంత వుత్పత్తి రంగాన్ని కేటాయించి దానిలోకి మిల్లులు చొరబడకుండా చేయమని సిఫార్సు చేశారు. గ్రామీణ పరిశ్రమల విచారణ కమిటీ (కార్వే కమిటీ) కూడా మిల్లు వస్త్రాల వుత్పత్తి పరిమితం చేయాలని సూచించింది. ప్రభుత్వం మాత్రం మిల్లుయజమానుల అనుకూలతపై ఖరీదనాడలేకున్నది.

అర్థిక యిబ్బందులు

చేనేత మరమగ్గాల రంగం పురోభివృద్ధికై చేనేత పరిశ్రమ పరిశీలక బృందము దు. 120 కోట్ల వస్త్రాన్ని సిఫార్సుచేసింది. ఇందుకు (ఆర్థిక) సంస్థల నుండి 98 కోట్లు, ప్రభుత్వం నుండి 97 కోట్లు, శేటాయించాలని, ప్రభుత్వం కేటాయించిన మొత్తము నుండి రు 58-74 కోట్లు చేనేత రంగానికి యివ్వాలని సూచించారు.

మొత్తాలు కేటాయించడంలో ప్రభుత్వం ఎప్పుడూ వెనకబడడంలేదు. కాని అమలు పరచేటప్పటికల్లా అడుమారవు తుంటాయి.

గత పది సంవత్సరాలలో యిందుకు కేటాయించిన నిధుల మొత్తం 97.75 కోట్లు కాగా ఖర్చుపెట్టినది 36 కోట్లు మాత్రమే.

అసలు నిధుల కేటాయింపులే అంతంత మాత్రం. అదరణలో అంతా మాయం.

ఉత్పత్తి కేటాయింపులు, నిధుల కేటాయింపులు - శ్రీ అశోక మెహతా సంఘము సిఫార్సులు ప్రభుత్వం ఆమోదించి అమలు జరిపితే కలిగే వనరులు మాత్రమే - మిల్లు యజమానులను కాదని ప్రభుత్వం మెహతా సంఘం సిఫార్సులు అమలు జరిపినా చేనేత పరిశ్రమకు వనకూరేది ఏమీలేదనేందుకే పై వివరణలన్నీ ఆర్థికసిఫార్సులోవున్న అన్యాయమైన అంశమేమిటంటే - చేనేత వస్త్రాలపై టోకు, చిల్లర అమ్మకాలపై రూపాయకు నాలుగు పైసలు రిబేటు యివ్వాలనడం యింతవరకు టోకు అమ్మకముపై రూపాయకు మూడు పైసలు, చిల్లర అమ్మకములపై రూపాయకు అయిదు పైసలు రిబేటు యిచ్చేవారు.

1954 సంవత్సరములో చేనేతరంగంలో యీ రిబేటు స్కీము అమలు జరిపినపుడు రూపాయకు ఒకటిన్నరణా (9 నయాపైసలు) వుండేది. క్రమేణ తగ్గిస్తూ వచ్చారు.

టోకు అమ్మకాలపై యివ్వబడే రిబేటు వ్యాపారస్తులకి చెందుతుంది. చిల్లర అమ్మకాలపై యివ్వబడే రిబేటు సామాన్య ప్రజలు (నేయగా వినియోగదారు)కే చెందుతుంది. వ్యాపారస్తులకు అందే రిబేటు ఎక్కువ జేయడము సామాన్య ప్రజలకు అందే రిబేటు తక్కువ చేయడం ఏ మాత్రం సమర్థనీయం కాదు.

నూలు మిల్లుల జాతీయం

మనదేశంలో దాదాపు 200 నూలు మిల్లులు వున్నాయి. సహకార రంగములో వున్న నూలు మిల్లులు వ్రేళ్ళపై లెక్కపెట్టవచ్చు మిల్లులన్నీ ప్రయివేటు యజమాన్యము క్రింద వున్నవే. వీటి ఉత్పత్తిపై ప్రభుత్వానికి ఎట్టి అజమాయిషీ లేదు. అందువల్ల మిల్లులకు (బట్టల) సరఫరా చేసినట్లు చేనేతకు నూలు సక్రమంగా సరఫరా చేయరు. అందువల్లనే చేనేత పరిశ్రమ తన ఉత్పత్తిని పూర్తి చేయలేక పోతున్నది. అంతేకాదు. నూలుమిల్లు యజమానులు కోట్ల లాభాలు గడించారు. ఏమాత్రం నష్టపరిహారం లేకుండా నూలు మిల్లులు జాతీయం చేయవచ్చు. చేనేత పరిశ్రమకు ప్రధానమైన నూలు సమస్య తీర్చటానికి ప్రభుత్వానికి వీలు వుంటుంది. నూలియొక్క ధరలు స్థిరీకరించి బడతాయి చేనేతబట్ట సరసంగా ప్రజలకు అందుతుంది. చేనేతకు నూలు సరఫరా సమస్య తొలిగి చేనేత పరిశ్రమ పరిశీలకసంఘం పోకపోవడం ఆశ్చర్యంగా వుంది.

బట్ట విడుదల సమస్య "స్టేట్ ట్రేడ్"

భారతదేశంలో బడాపెట్టుబడి దార్లు చేనేత రంగంలో లేరు. కేవలం చిన్న షావుకార్లు మాత్రమే వున్నారు. వ్యాపారం మందగించిన సమయాలలో బట్ట గుట్టలు గుట్టలుగా నిలబడి తన క్రిందనున్న చేనేతవారికి పని కల్పించలేని పరిస్థితి చేనేత షావుకార్ల (మాష్టరు పేర్లు)కు కలుగుచున్నది. వీరికి సహాయపడే చేనేతబ్యాంకు ఏర్పడుతామని ఎన్నటినుండో చెప్పడమేగాని యింత వరకు అమలు జరగలేదు

ప్రభుత్వమే "స్టేట్ ట్రేడ్" స్థాపించి చేనేత బట్టను టోకు వ్యాపారదశలో కొని విడుదల చేయటకు పూనుకొన్నప్పుడు చేనేత మార్కెటు ఒడుదుడుకులు లేకుండా వుంటుంది.

చేనేతపరిశ్రమ పరిశీలకుల ఎన్నో కమిటీలు ఏర్పడ్డాయి ఎన్నో సిఫార్సులు వచ్చాయి. కొన్ని అమలు జరిగాయి అయినా చేనేత పరిశ్రమ అభివృద్ధి చెందలేకనే వుంది. అంతే కాదు, దినగండం నూరేళ్లాయుష్కుగా వుంది.

1. చేనేత పారిశ్రామికులకు సాలు పోతం పొడుగునా నవుసుండుటకు తగినంత వుత్పత్తి రంగం వుండాలి.

2. బట్టనిల్వలు ఏర్పడి నవిదొరకని పరిస్థితి ఏర్పడకుండుటకు బట్ట విడుదల బాధ్యత ప్రభుత్వమే స్వీకరించాలి.

3. నూలుమిల్లులు జాతీయం చేసి చేనేతకు నూలు సక్రమంగా సరఫరా చేయటం ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి. కాని అలా జరగడంలేదు. కేటాయింపులను గూర్చి గొప్పగా చెప్పుకునే ప్రభుత్వం మొత్తం వుత్పత్తిలో 200 కోట్ల గజాలకు మించని చీరెలు, దోవతుల పూర్తి వుత్పత్తి చేనేత పరిశ్రమ ఎందుకు కేటాయించకూడదు?

ప్రకటనల్లో పాండిత్య ప్రకర్ష

మొట్టమొదట మిల్లులు కేవలం లాంఛాలు వర్ణించుట మాత్రమే వుత్పత్తి చేస్తుండేవి. క్రమేణ చేనేతను అణగద్రొక్కి చీరెలు, దోవతుల వుత్పత్తిని ఆక్రమించుకున్నాయి. యీ దురాక్రమణవల్ల చేనేత పరిశ్రమకు కోలుకోలేని దెబ్బతగిలింది. అందువల్ల చీరెలు, ధోవతులు ఉత్పత్తి మిల్లులకు 1963 నాటికి పరిమితి చేసినా చేనేతకు ఒరిగేదేమీ లేదు. మిల్లులు నష్టపోయేవేలేదు. గత మూడు దశాబ్దాలుగా చేనేతవారు పరిశ్రమ రక్షణకు మిల్లులకు తమకు పోటీలేని విధంగా చీరెలు దోవతుల యావత్తు ఉత్పత్తి చేనేతకే కేటాయించాలని పోరాడుతున్నారేగాని 'రంగు' చీరెలు 'అంచు' ధోవతులనికాదు. ఒక రకంగా యూనైటెడ్ రంగు చీరెలు మిల్లులలో ఉత్పత్తి కావడం కష్టమని చెప్తారు. అందువల్ల రంగు చీరెలు చేనేతకే కేటాయించాలన్న సిఫార్సు సిఫార్సు మాత్రమే.

1960 లో జరిగిన చేనేతసదస్సులో మాట్లాడుతూ ప్లానింగుమంత్రి నందాగారు అఖిలభారత చేనేత బోర్డుకు కమిషన్ మార్పుకు తన వ్యతిరేకతను తెలియజేశారు.

రకం కేటాయింపా? రాశి కేటాయింపా?

1942 లో ఏర్పడిన ఫ్యాక్టస్ పైండింగ్ కమిటీ చేనేతకు కొన్నిరకాల రిజర్వేషన్‌లు ఆశించిరించింది. చేనేత పరిశ్రమకు చీరెలు, ధోవతులు వుత్పత్తియావత్తు రిజర్వేషన్ చేయాలనిభారతదేశ రాష్ట్రాలు అన్నింటిలోనూ ఏకగ్రీవంగా ఆమోదించాయి. కేవలం ఒక్క చీరెలు, దోవతులను మాత్రం చేనేతకు కేటాయించే విషయంలో వేరే ప్రభుత్వ

చక్కెర సప్లయి లేక విజయనగరంలో టీ వ్యాపారుల యిబ్బంది

విజయనగరం, అక్టోబరు 9

విజయనగరంలో చిన్నచిన్న టీ దుకాణదారులకు ప్రతి 15 రోజులకు యివ్వవలసిన వందదార సక్రమంగా సకాలంలో సరఫరా జరుగుటలేదు. ఇందువలన దొడ్డవారిపర్రంలో టీ దుకాణదారుల సభ మొన్న జరిగింది. సభకు సుమారు 2 వందలమంది హాజరైనారు.

సభలో విజయనగరం టీ దుకాణదారుల సంఘం అనే పేరుతో ఒక సంఘాన్ని స్థాపించుటకు నిర్ణయించారు, యీ దిగువ వారిని పీఠగ్రీవంగా ఎన్నుకొన్నారు.

శ్రీ డి. సి. శాస్త్రి (అధ్యక్షులు), శ్రీ భీమిశెట్టి అప్పారావు (ఉపాధ్యక్షులు), శ్రీ మొకర అప్పారావు (కార్యదర్శి) శ్రీ కాళ్ళ సన్యాసి నాయుడు (సంయుక్త కార్యదర్శి) శ్రీ కంటుబుక్తి అప్పలస్వామి (కోశాధికారి).

ప్రతిసారి యిచ్చే వందదార వగైరా సరుకులను యీ సంఘమువారికి మొత్తంగా యివ్వాలని. తాలూకా సప్లయి ఆఫీసరునూ కోరుతూ తీర్మానించారు.

టి. యస్. ఓ వద్దకు రాయబారం

విజయనగరం తాలూకా సప్లయి ఆఫీసరు వద్దకు, టీ దుకాణదారుల సంఘం తరపున, అధ్యక్షులు శ్రీ డి. సి. శాస్త్రి, ఉపాధ్యక్షులు శ్రీ భీమిశెట్టి అప్పారావు కార్యదర్శి శ్రీ మొకర అప్పారావు, సంయుక్త కార్యదర్శి శ్రీ కాళ్ళ సన్యాసినాయుడుగార్లు 9 వ తేదీన రాయబారం వెళ్ళి ప్రస్తుతం టీ దుకాణదారులకు (కార్డులు వున్నవారికి డీలర్లు వందదారను సకాలంలో సక్రమంగా యివ్వడం లేదని, అధిక ధరలు వసూలు చేస్తున్నారని, అందువల్ల ఆ మొత్తం వందదారను తమ సంఘమునకు ఇప్పినయెడల తాము దానిని సక్రమంగా పంపిణీ చేసుకోగలదని తెలిపారు. టీఫిన్ దుకాణదారులకు, బియ్యం, గోధుమలు, పిండి, నూక వగైరా సరుకులు కూడా కార్డులుమీద ఇప్పించవలసినదిగా కోరారు.

కార్డులు చేసి అన్ని టీ దుకాణదారులకు వెంటనే కార్డులు యిచ్చి వారికికూడా వందదారను యిప్పించవలసిన కోరారు.

ప్రతి 15 రోజులకు యివ్వవలసినకోటాను, నెల దాటితేనేగాని ఓర్పు యివ్వబడలేదనీ, దానిని సకాలంలో యిప్పించాలనీ కోరారు.

ప్రస్తుతం యిచ్చే వందదార పూర్తిగా చాల నందువలన బ్లాక్ మార్కెట్టులో (సుమారు 275) కాని వ్యాపారం చేయడం జరుగుతున్నందువలన అధికంగా యిప్పించాలని వున్న కోర్కెలుగల మెమోరాండాన్ని కార్యదర్శి శ్రీ అప్పారావు అందచేసినారు. సకాలంలో వందదార యిచ్చే ఏర్పాట్లు చేయించగలనని అఫీసరు మాట యిచ్చారు. (వి. వి)

నర్సాపురంలో చక్కెర, రవ్వ, మైదాలకు కటకట

నర్సాపురం, అక్టోబరు 11

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురంలో వందదార ప్రతినెల 10 వ తేదీలోగా యిచ్చేవారు. ఈ నెల 25 వ తేదీకి గాని వందదార రాదు అంటూ వున్నారు. ఇల్లాలో మూడు వందదార ప్యాక్టరీ అన్నప్పటికీ విశాఖజిల్లా సీతానగరం నుండీ, హైదరాబాద్ నుండీ యిక్కడ సప్లయి కు కోటాలు వేస్తూ వున్నారు. దీనివల్ల సరుకు తీసుకురావటానికి ఆలస్యం. రేటు హెచ్చుటం కూడా జరుగుతోంది.

గోధుమ రవ్వ - మైదా వచ్చినప్పటికీ మార్కెట్టుకు విడుదలచేయలేదు. రూ 100 లు కట్టి రైస్ పెన్సు పొందిన వారికే సరుకు యిస్తాం అని టి. యస్. ఓ. అన్నట్లు. దానికి వర్తకులు వ్యతిరేకించినట్లు, ప్రతిష్టంభన వచ్చినట్లు తెలిసింది. దీనివల్ల ప్రజలకు యిబ్బంది ఏర్పడింది.

బియ్యంకూడా అవసరమునకు సరిపడినంత దొరుకుటలేదు. క్యూలో వుండి తెచ్చుకుంటే కొందరికి రెండు, మూడు కిలోల చొప్పున ఇస్తూ వున్నారు. (వి. వి.)

పేదలకు ఉదారులసాయం

వలసపూడి, అక్టోబరు 18

రామచంద్రపురం తాలూకా వనలపూడి గ్రామం కర్రి వెంకన్నకు మాదుకు చంద్రారెడ్డి వర్షాకాలములో పనులులేని సమయంలో నిరుపేదలకు పెట్టెందుకు 15 లగాయితూ 30 వ తేదీ వరకూ రోజుకు కు. 150 మంది చొప్పున ఒక పూట అంబలి సంతర్పణ పెట్టించినారు. వీరు 4 ఎకరముల భూమిగల సామాన్యరైతు కొంతమందికి బట్ట యిచ్చారు.

కొప్పూరి రామిరెడ్డి, కోనల బుచిరెడ్డి, కర్రి వెంకటరెడ్డిగార్లు 1-10-64 తేదీ లగాయితు 24-10-64 తేదీవరకు రోజుఒక్కింటికి 150 మందికి అంబలి సంతర్పణ పెట్టుచున్నారు. కొంతమందికి చీరలు, వంచెలు వంచి పెట్టుచున్నారు.

విశాఖపట్టణం

శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారి వర్ధంతి సభలు విశాఖ సారస్వత వేదికపై 8 వ తేదీన జరిగినవి. సభకు చాలామంది పెద్దలు వచ్చారు. శ్రీ దువ్వూరి వెంకటరమణశాస్త్రిగారు, డా॥ కె. వి. ఆర్. నరసింహంగారు, డా॥ యస్. వి. జోగారావుగారు, శ్రీ దివాకర్ల రామమూర్తిగారు, రాంభట్ల లక్ష్మీనారాయణగారు మొదలగు పెద్దలు ప్రసంగించారు.

ప్రధానమైన నూలు సక్రమమైన ధరలకు అందించాలి.

4. శ్రమకు తగిన మజూరి గిట్టుబాటు అగుటకు బట్ట ధరలో మార్పుతర్వాత స్థానం అక్రమిస్తున్న రంగులు రసాయనములు ధరలు స్థిరీకరించి తగినంత సప్లయి అగునట్లుచూడాలి.

పై కోర్కెలు ప్రభుత్వంచే నెరవేర్చు కొనుటకు రాజకీయ దేవాభిప్రాయం లేకుండా చేనేత ప్రజల ఒక్కటిగా సమీకృతులు కావాలి.

విజయనగరంలో ఉత్తర విశాఖజిల్లా పోలీస్ ఆటలపోటీలు

విజయనగరం, అక్టోబరు 12

విజయనగరంలో నార్త్ విశాఖజిల్లా పోలీసు ఆటల పోటీలు నిన్న పోలీసు పేరేడ్‌గ్రౌండ్స్ ఆవరణలో జరిగినవి. పోలీసుస్పోర్ట్సు ఇండాసు ఎయిర్ సేనిన తరువాతవరుసు, పైకిరేస్, టగ్ ఆఫ్ వార్ మ్యూజికల్ చైర్. తదితర ఆటలు జరిగినవి, టగ్ ఆఫ్ వార్ పోటీలో (అహ

సమ్మె చేస్తున్న కార్మికులపై పాక్ పోలీసుల కాల్పులు

తూర్పు పాకిస్తాన్‌లో ఆరుగురి మృతి: పోరాటం నిరవధికంగా కొనసాగింపు

ఢాకా, అక్టోబరు 14

గత రెండు దినాలుగా తూర్పు పాకిస్తాన్‌లో జూట్ కార్మికులు సమ్మె చేస్తున్న సందర్భంలో నిన్న ఖుల్నా సమీపంలోని ఖాలిష్‌పూర్ మిల్లు ప్రాంతంలోని కార్మికులపై పోలీసుల కాల్పులు ఫలితంగా ఆరుగురు మరణించారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.

ప్రజా సమూహంపై మొట్ట మొదట పోలీసులు లాఠీఛార్జి చేసి తర్వాత కాల్పులు ప్రారంభించారు. ఫలితంగా పల్లుసగాయపడ్డారు. గాయపడినవారిలో ఒకరు ఆసుపత్రిలో మరణించారు. రెండు పోటీ యూనియన్ల కార్మికుల మధ్య ఘర్షణలు గత రెండు దినాలుగా సాగుతున్నాయనీ, తత్ఫలితంగా 300 మంది గాయపడ్డారనీ, అధికారులు చెప్తున్నారు.

సమ్మె నేడు మూడవరోజు కూడా కొనసాగుతుంది తూర్పు పాకిస్తాన్‌లోని జూట్ పరిశ్రమ పూర్తిగా స్తంభించి పోయిందని అధికారులు చెప్తున్నారు

శ్రీ శ్రీనివాస చక్రవర్తి గారికి స్వస్థత

గుంటూరు, అక్టోబరు 14

విజయవాడ నాటకవిద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీ శ్రీనివాస చక్రవర్తి గారి ఆరోగ్యం క్రమేణా కుదుటపడుతున్నది.

ఇప్పుడు జనరల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. శారీరకంగా కొంత నీరసంగా వున్నారు.

గతపోషవారం ఉదయం రక్తంపోటువల్ల రక్తస్రావం జరుగుతున్న స్థితిలో వారి పేరు ఇప్పటికి తీసుకు వచ్చారు.

శ్రీ సూర్యకాంతవగల్ మృతికి సంతాప సభ

విజయవాడ, అక్టోబరు 14

అఖిల భారత స్వర్ణకారసంఘ కార్యదర్శి, మహారాష్ట్ర స్వర్ణకారసంఘ అధ్యక్షులు శ్రీ సూర్యకాంతవగల్‌గారు సెప్టెంబరు 30 న బొంబాయిలో వారి స్వంతపాసనందు ఎలెక్ట్రిక్ షాకువలన ఆకాల మరణం చెందారు.

వారి మరణానికి సంతాపం తెలిపేనిమిత్తం అక్టోబరు 11 వ తేదీన సాయంత్రం 4 గంటలకు విజయవాడ శ్రీ కామాక్షీస్వర్ణకారసంఘం వారు సంఘాధ్యక్షులు శ్రీ దేవుల విశ్వనాథ వారిగారి అధ్యక్షతను సమావేశమై సంతాపం ప్రకటిస్తూ తీర్మానించారు.

గుంటూరు ఎ.ఐ.సి.సి ముందు ఆడంబర వ్యతిరేక ప్రదర్శన

సూర్యాపేట, అక్టోబరు 12

గుంటూరులో ఎ. ఐ. సి. సి. జరిగే సమయంలో అక్కడ 3 రోజులూ ఆడంబర వ్యతిరేక ప్రదర్శన జరపాలని 10, 11 తేదీలలో జిల్లాకేంద్రం నాస్తిక కేంద్రంలో సమావేశమైన సత్యాగ్రహ కార్యకర్తలు నిశ్చయించారు.

నేడు ప్రజాప్రతినిధులు చాలామంది వివిధ రాజకీయపార్టీలలో ఉండటవేత ప్రజా ప్రతినిధుల ఆడంబరదృష్టికి పార్టీల రక్షణ కల్పిస్తున్నాయనీ, కనుక వివిధ రాజకీయ పార్టీల అఖిలభారత సమావేశాలు ఆంధ్రప్రదేశ్‌లో జరిగినప్పుడు వాటికిచెందిన ప్రజా ప్రతినిధుల అధిక జీతభత్యాలకు, ఆడంబరాలకు విరసగా ఆడంబర వ్యతిరేక ప్రదర్శనలు జరపాలని కూడ ఈ కార్యకర్తలు తీర్మానించారు. "నేడు దేశమంతటా మంత్రులు కాంగ్రెసుకు చెందుతున్నారు కనుక ప్రజలలో వ్యాపిస్తున్న ఆడంబర ప్రీతికి కాంగ్రెసుపార్టీ దాని మంత్రులు ప్రధాన బాధ్యులు' అని తీర్మానంలో పేర్కొన్నారు.

రెండు రోజుల సమావేశాలకు శ్రీ గోరా అధ్యక్షతవహించారు. సమావేశకర్త శ్రీ కానాప్రాగతం చెప్పారు. వచ్చిన ప్రముఖులలో శ్రీయుతులు లవణం, వ్రత్తి శేషయ్య, శ్రీమతి గోపరాజు సరస్వతి, శ్రీ గామోజీ మాణిక్యారావు మొదలైన వారున్నారు. వల్లగొండజిల్లాలోని అభిమానులు చాలామంది హాజరైనారు.

వరద బాధితులకు ప్రభుత్వం విరివిగా సహాయంచేయాలనీ, తరచు వరదలకు, అతివృష్టికి గురిఅయ్యే ప్రాంతాల రైతులపై అదనపుభూమి శిస్తు విధించరాదనీ, మురుగు పొడుదల స్కీములు అమలు జరుపుటలో జాప్యం చేయరాదనీ ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు. మరొక తీర్మానంలో ఇటీవల గుంటూరు పబ్లైబరో ప్రముఖ రాజకీయ కార్యకర్త శ్రీ తోన్నలగడ్డ రామలింగయ్యగారిపై జైలు అధికారులు దౌర్జన్యంచేసి కొట్టుడును విరసించారు దీనిపై న్యాయ విచారణను కోరారు.

ఆదివారం సాయంత్రం సూర్యాపేట గాంధీ పార్కులో జరిగిన బహిరంగ సభలో శ్రీ గోరా గారు ప్రసంగించారు.

శ్రీయుతులు లవణం, వ్రత్తి శేషయ్య, శ్రీమతి సరస్వతిగార్లు కూడా ప్రసంగించిన తర్వాత శ్రీ కా. నా. వందనసమర్పణ చేశారు.

హైద్రాబాద్‌కు రాష్ట్రపతి ఆగమనం

హైద్రాబాద్, అక్టోబరు 13

రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడు హైద్రాబాద్ వస్తారు. విమానాశ్రయంలో ఆయనకు మంత్రులు, పురప్రముఖులు, అధికారులు మహత్వాగత మిచ్చారు.

డాక్టరు రాధాకృష్ణన్ రాష్ట్రపతి విద్యామంత్రి శ్రీ ఏ.ఎం. రాజా యింటికివెళ్ళి వరామర్శించి, ఆయన ఆరోగ్యంగురించి అడిగితెలుసుకొన్నారు.

తాత్కాలిక సహాయం విషయంలో ప్రభుత్వం ప్రదర్శించిన వివక్ష

విద్యుచ్ఛక్తి ఎంప్లాయీస్ యూనియన్ ఉపాధ్యక్షుని విమర్శ

విజయవాడ, అక్టోబరు 14

రాష్ట్రప్రభుత్వం తన ఉద్యోగులకు ప్రకటించిన తాత్కాలిక సహాయం విషయంలో కూడుకొన్నదని, ఇది చాలా అన్యాయమని విమర్శిస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి ఎంప్లాయీస్ యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ ఎన్. బలవంతరావు ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు:

"ఆంధ్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు యిచ్చిన తాత్కాలిక సహాయం చాల వివక్షతా పూరితమైంది. ఆశించిన దానికంటే చాల తక్కువగా వుంది. ప్రభుత్వం యిచ్చిన తాత్కాలిక సహాయం వివిధ వర్గాల ఉద్యోగుల మధ్య విభక్షణ చూపే విధంగా వుంది. ఉదాహరణకు యస్. జి. వో. లకు వర్కుఛార్జ్ కార్మికులకు పెంపుదలమధ్య వ్యత్యాసం చూపుటయే. యస్. జి. వో. లకు తదితర ఉద్యోగులకు 5 నుండి 6 రూపాయల వరకు పెంపుదలనిచ్చి ఎలక్ట్రిసిటీ కార్మికులకు మూడు రూపాయలు మాత్రమే పెందారు ఇది అన్యాయమైన విచారకరమైన విషయం.

'ఆహార ధాన్యాపరపరా పథకం పూర్వం రైల్వేలో వుండేది. ఈ పద్ధతి కుటుంబసభ్యుల సంఖ్యను బట్టి కార్డు సిస్టం ప్రవేశపెట్టి తక్కువ జీతాల ఉద్యోగులందరికి సరసమైన ధరలకు ఆహార ధాన్యాన్ని త్వరితగతిని సరఫరా చెయ్యాలి.

'కనుక రాష్ట్రంలోనున్న విద్యుత్ కార్మికులందరు ప్రభుత్వ వివక్షతా పూరిత వైఖరిని అందించుటకు సమైక్య కృషికి సహకరించ వలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను."

అంతరిక్షానికి మరొక స్పుత్నిక్

సోవియట్‌చే ప్రయోగం

మాస్కో, అక్టోబరు 14

"కాస్మోస్-43' స్పుత్నిక్‌ను సోవియట్ యూనియన్ నేడు అంతరిక్షంలోకి పంపించింది.

గోల్డ్ వాటర్‌కు చుక్కెదురు

న్యూయార్క్, అక్టోబరు 13

అమెరికా అధ్యక్ష పదవికి ఇక మూడు వారాలు మాత్రమే ఉంది. తటస్థగా ప్రజాభిప్రాయాన్ని వ్యక్తంచేసే సమానా పోలింగ్‌లను బట్టిచూస్తే జాన్సన్ పెద్ద మెజారిటీతో గోల్డువాటర్‌ను ఓడించడం తథ్యమని తెలుస్తుంది. ఉదాహరణకు లూయీ హారిస్ పోలింగ్‌లో జాన్సన్‌కు నూటికి 58 ఓట్లు, గోల్డువాటర్‌కు నూటికి 38 ఓట్లు వస్తాయి. నూటికి 3 మంది ఓటర్లు ఎటూ తేల్చుకోలేకపోయారు.

అధ్యక్షులు జాన్‌సన్, ఆయన పరిపాలనపట్ల అసమానత కంటే గోల్డ్‌వాటర్ ప్రకటించిన విధానాలపట్ల తీవ్ర ప్రాతికూల్యమే అమెరికా ప్రజాభిప్రాయాన్ని నేడీ విధంగా రూపొందించిందని తెలుస్తుంది.

మద్రాసు సినిమా తారల ఇళ్ళపై దాడులు

మద్రాసు, అక్టోబరు 12

గత రెండు వారాలలోను మద్రాసు, మదురై, కోయంబత్తూరు నగరాలలో కస్టమ్స్ అధికారులు, ఇన్‌కమ్‌టాక్సు అధికారులు పెద్ద యెత్తున దాడులు జరిపారు. ఈ దాడులపై ప్రచారం జరగకపోవటం ఉద్దేశపూర్వకంగానే జరిగింది.

బొంబాయిలో జరిగిన దాడులకు బహుళ ప్రచారం రావటంతో తదుపరి జరిగే పరిశోధనలకు ఆటంకం కలిగిన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఈసారి అధికారులు కాస్త గుప్తంగా ఈదాడులు సాగించారు.

బొంబాయిలవలెనే, మద్రాసులో కూడ సినిమా తారల ఇళ్ళపైన, ప్రొడ్యూసర్ల ఇళ్ళపైన ఈ దాడులు జరిగాయి. అంతేకాక, కొద్దిమంది పారిశ్రామిక వేత్తలకుకూడ వారు నోటీసులు జారీచేశారు.

ఈ దాడులు జరిగినప్పుడు దాదాపు 112 లక్షల దొంగడబ్బు కనుగొన్నారు. అయితే, సినిమా ప్రొడ్యూసర్లకు పై వ్యక్తులతో గల సంబంధాలవల్ల ఈ దొంగడబ్బు పట్టుకోవటం జరగలేదు. వీరి ఇళ్ళనుండి స్వాధీనం చేసుకున్న పత్రాలనుబట్టి, కనీసం దు 35 లక్షల ఆదాయాన్ని తమ లెక్కలలో చూపించినట్లు తెలుస్తున్నది.

బ్రిటిష్ ఎన్నికలు

(1 వ పేజీ తరువాయి)

దాడు.

బ్రాక్వే ఓటమి

పార్లమెంటులో లేబర్ పార్టీ ప్రముఖుడు ఫ్రెన్నర్ బ్రాక్వే ఓడిపోయాడు.

గెల్చాందేతే లేబర్‌పార్టీ ప్రభుత్వంలో విదేశాంగశాఖ కార్యదర్శి అవుతాడని అనుకున్న లేబర్‌పార్టీ ప్రముఖుడు పాట్రిక్ గార్డన్‌వాకర్ కూడ ఓడిపోయాడు.

ప్రస్తుతం ఆర్థికశాఖ మంత్రిగా ఉన్న నెగిన్‌లాండ్ హుడ్లింగ్ విద్యామంత్రి క్లీవ్‌టన్ హాగ్, వరిశ్రమలు, వాణిజ్యశాఖ మంత్రి చెక్యర్స్ తమతమ నియోజక వర్గాలలో గెల్చాందారు.

మాజీ విదేశశాఖ కార్యదర్శి మెక్లాయిడ్ కూడా గెల్చాందారు.

హెరాల్డ్ విల్సన్ గెల్పు

లేబర్ పార్టీ నాయకుడు హెరాల్డ్ విల్సన్ 20 వేల ఓట్ల మెజారిటీతో గెల్చాందారు.

లేబర్ పార్టీ ఉప నాయకుడు జార్జిబ్రౌన్ గెల్చాందారు.

లేబర్ పార్టీ మాజీ మంత్రి శ్రీ కాంతి బహుమతి గ్రహీత, పీపిల్ నోయల్ బేకర్ కన్సర్వేటివ్ అభ్యర్థితో ముఖాముఖీ పోటీలో పెద్ద మెజారిటీతో గెల్చాందారు

కామన్వెల్త్ వలసశాఖ కార్యదర్శి కన్సర్వేటివ్ అభ్యర్థి డంకన్ హాస్లమ్ కార్యదర్శి హెన్రీబ్రూక్ శాందిస్‌కూడా గెల్చాందారు.

మైనారిటీ లిబరల్‌పార్టీ 7 సీట్లకు రెండు సీట్లు పోగొట్టుకుంది. కాని 1959 లో కంటే 10 శాతం ఓట్లు అధికంగా సంపాదించింది.

విల్సన్ తెలిగ్రాము

ఎన్నికలలో ఓడిపోయిన తమ సభ్యుడు గార్డన్ వాకర్‌కు లేబర్‌పార్టీ నాయకుడు హెరాల్డ్ విల్సన్ ఒక టెలిగ్రాము పంపుతూ "మీరు ఎందుకు ఓడిపోయారో అందరికీ తెలుసు మీకు గౌరవాభివందనము" అని తెలియచేశారు

పాక్ సైనికులచే ముష్టుడి

అగర్తలా, అక్టోబరు 14

భారత భూభాగంలోని ఆనందపూర్ గ్రామంలో పాకిస్తాన్ జాతీయుల సహాయంతో చొచ్చు పాకిస్తాన్ సైనికులు భారత సైనికదళాన్ని అక్టోబరు 12 వ తుద్దరించినట్లు అధికారయుతంగా నేడొక వార్త వెలువడింది.

పాకిస్తాన్ సైనికులు భారతీయ దళాన్ని ముష్టడించి కాల్పులు జరిపారు. ఒక భారతీయ సైనికుడు గాయపడ్డాడు. గాయపడిన సైనికుని బలవంతంగా పాక్ సైనికులు లాగుకొని పోయినట్లు తెలుస్తున్నది.

పిడుగుపాటుకు మద్రాసులో ముగ్గురి దుర్మరణం

మద్రాసు, అక్టోబరు 14

నేటి ఉదయం కుండపోతగా వర్షంపడుతున్న సమయంలో, మద్రాసు శివార్లలోని ఒక ఇంటి వరండాలో తలదాచుకోవడానికి వెళ్ళిన అయిదుగురిలో ముగ్గురు పిడుగుపాటువల్ల దుర్మరణంపాలయ్యారు.

సోవియట్ రేవుకు భారతక్రూయిజర్ రాక

మాస్కో, అక్టోబరు 13

భారత దేశ నౌకా బలానికి చెందిన క్రూయిజర్ "మైసూరు" తొలిసారిగా అక్టోబరు 16 న ఒడెస్సా రేవుకు విహార్థ సందర్శన నిమిత్తం చేరుతుంది. 20 వ తేదీ వరకు ఉంటుంది.

తమిళ వేదం "తిరుక్కురళ్"ను హిందీలోకి అనువదించి ప్రకటించారు.

గ్రామీణ ప్రజల నికృష్ట దారిద్ర్యం

విద్యార్థుల కర్తవ్యంపై డాక్టరు రావు వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 14

దేశంలోని 9 కోట్ల కుటుంబాలలో దాదాపు 20 లేక 25 లక్షల కుటుంబాలు మాత్రమే రు. 250/- నెలవారి ఆదాయం కల్గి వున్నాయని, మిగతా కోట్ల కొలది ప్రజానీకం రోజుకు రెండు పూటలా భోజనం చేసే అదృష్టానికి కూడా నోచుకోలేదని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు డా. వి. కె. ఆర్. వి. రావు నేడు ఐక్యరాజ్యసమితి విద్యా సంస్థల 14 వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. ఈ సమావేశానికి 500 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరైనారు.

గ్రామాలలో లక్షలకొలది ప్రజలు నిత్య దారిద్ర్యాన్ని అనుభవిస్తూ, మానవ మాత్రులు అనుభవించలేని దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని, గ్రామాలకు వెళ్ళి ఆ పేద ప్రజల జీవితాలను ఒక్కమారు పరిశీలించవలసిందిగా విద్యార్థులకు శ్రీ వి. కె. ఆర్. వి. రావు విజ్ఞప్తి చేశారు.

దేశ ప్రణాళికం ఎలాంటి సాధక బాధకాలకు లోనౌతున్నారోమాని, వారు ఏపరిస్థితుల్లోకఠిన దారిద్ర్యజీవితాన్ని గడుపుతున్నారో అర్థం చేసికొని యువతరం, ప్రధానంగా విద్యార్థులు ప్రవర్తించకపోతే ఎన్ని ప్రణాళికలు వేసి అమలుజరిపినా దేశంలోని దారిద్ర్యాన్ని నిర్మూలించటం సాధ్యంకాదని ఆయన అన్నారు. విజ్ఞాన సమర్థవతోబాటు, విద్యార్థులు సహృదయతతో పేద ప్రజానీకపు బాధకాలు ఎడ పానుభూతితో వ్యవహరించటం అలవరచుకోవాలని ఆయన అన్నారు. మహాత్మా గాంధీ, స్వామి వివేకానంద జీవితాలను తమకు ఆదర్శప్రాయంగా నేటి విద్యార్థులు తీసుకోవాలని ఆయన కోరారు.

ఎన్ని ఆర్థిక ప్రణాళికలు అమలు పరచినప్పటికీ వచ్చే కేవలం సంవత్సరాలలోనూ ప్రతిఒక్కరుకు రు100/- నగటు ఆదాయాన్ని పొందటం సాధ్యంకాదనే విషయం యువతరం గుర్తుంచుకోవాలని శ్రీ వి. కె. ఆర్. వి. రావు అన్నారు. కనుక యువతరం కష్టపడి పని చేయటం, పేదల కష్టసుఖాలలో పాలు పంచుకునేందుకు హృదయపూర్వకంగా ముందుకు రావటం అలవరచుకోవాలన్నారు.

సమావేశంలో తమతమ దేశాల విద్యార్థులు సాధించిన అభ్యున్నతి గురించి, దారిద్ర్య నిర్మూలనకు ఐక్యరాజ్యసమితి కావిస్తున్న కృషిని ప్రశంసిస్తూ వివిధ దేశాల రాయబారులు ప్రసంగించారు.

'విశాలాంధ్ర' చందాల అభివృద్ధి ఉద్యమం

పెదకూరపాడు, అక్టోబరు 16

గుంటూరుజిల్లా సత్తెనపల్లి తాలూకా పెదకూరపాడు కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యమున విశాలాంధ్ర చందాలు 10 చేర్చించారు. లోగడ యిచ్చటకు వచ్చే కాపీలు 15 మాత్రం. ఇంకా పెంపుదలకు కృషిచేస్తున్నారు.

సత్తెనపల్లి తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ

సత్తెనపల్లి, అక్టోబరు 16

గుంటూరు జిల్లా పెదకూరపాడులో సత్తెనపల్లి తాలూకా కమ్యూనిస్టు మహాసభ ఈ నెల 20 న జరుగుతుంది. ఉదయం 9 గంటలనుండి మహాసభ ప్రారంభమవుతుంది. జిల్లా సమితి కార్యదర్శి శ్రీ వేములపల్లి శ్రీకృష్ణగారు హాజరవుతారు. ఆ రాత్రికి జరిగే బహిరంగ సభలో శ్రీ శ్రీకృష్ణ, శ్రీ వంగలూరి కోటేశ్వరరావు, శ్రీ మందపాటి నాగిరెడ్డిగార్లు ప్రసంగిస్తారు.

ఉత్తర రొడీషియా రాజ్యాంగం

లండన్, అక్టోబరు 15

ఉత్తర రొడీషియాను స్వతంత్ర దేశంగా ప్రకటించే రాజ్యాంగాన్ని ఆమోదించుతూ బ్రిటిష్ రాజీనేడొక ఉత్తర్వును జారీ చేసింది.

రొడీషియాలోని గనులపై బ్రిటిష్ కంపెనీల యిన్న హక్కులను మరో 22 సంవత్సరాలకు ఈ రాజ్యాంగం కాపాడుతుంది.

గనులపై బ్రిటిష్ కంపెనీల హక్కులను గురించి బ్రిటన్, ఉత్తర రొడీషియాల మధ్య జరిగిన చర్చలు విఫలమయినాక కూడా మళ్ళీ తిరిగి చర్చలు జరుగుతునే వున్నాయి.

బాంకాక్ సమీపంలో అమెరికా విమానం

కూలి 11 గురు మృతి

బాంకాక్, అక్టోబర్ 15

అమెరికా వైమానికశాఖకు చెందినటాంకర్ విమానం ఒకటి బాంకాక్‌కు వాయవ్యంగా 150 మైళ్ళ దూరంలో ఒక చిన్న కుగ్రామంపై కూలినపరిణామంగా 11 మంది గ్రామీణులు మరణించారు.

విమానంలోవున్న 6 గురు వైమానికులు పారాచూట్ల ద్వారా సురక్షితంగా క్రిందకు దూకారు.

4వ ప్రణాళిక పెట్టుబడి 21,500 కోట్లు

కేంద్ర మంత్రివర్గం నిర్ణయం

న్యూఢిల్లీ అక్టోబరు 1

నాల్గవ ప్రణాళిక పెట్టుబడిని 21 500 కోట్లుగా సూచిస్తున్న ప్రాథమిక ప్రతిపాదనను కేంద్ర మంత్రివర్గం నేడు ఆమోదించింది.

వీలునుబట్టి ప్రణాళిక పెట్టుబడిని మరొక 1000 కోట్లకు పెంచడానికి ఈ ప్రాథమిక ప్రతిపాదనలో అవకాశం కల్పించారు.

అక్టోబరు 27, 28 వ తేదీలలో సమావేశం కానున్న జాతీయాభివృద్ధిసమితి ఈ ప్రతిపాదన ప్రాతిపదికపై నాలుగవ ప్రణాళిక ఎలా వుండాలన్న విషయం చర్చిస్తుంది.

రాష్ట్రాల ముఖ్యమంత్రులందరూ జాతీయాభివృద్ధి సమితి సభ్యులున్న విషయం 'విశాలాంధ్ర' వాచకులకు విదితమే.

గుంటూరు మున్సిపల్ కార్మికుల ప్రదర్శన

గుంటూరు, సెప్టెంబరు 14

'ఆంధ్ర మున్సిపల్ అండ్ లోకల్ బోర్డు ఎంప్లాయీస్'పిలుపునందుకొని నిన్న గుంటూరు మున్సిపల్ కార్మికులు నిరసన ప్రదర్శనలు జరిపారు.ఉదయంనుండిసాయంత్రంవరకు నల్ల బ్యాడ్జీలతో పనిచేశారు. మున్సిపల్ కార్మికుల కోర్కెల సాధనకు కోడ్పడ వలసిందిగా పుర జనులకు కరపత్రాల ద్వారా విజ్ఞప్తి చేశారు.

సాయంత్రం 3 గంటలకు 14 డివిజన్లనుండి మెడాలు, బ్యానర్లతో, ఊరేగింపు జరుపుతుంటూ గాంధీపార్కువద్దకు చేరారు.

యూనియన్ కార్యదర్శి శ్రీ మోహనరావు నాయకత్వాన అఫీసు బేరర్స్ మున్సిపల్ కమిషనర్‌ను కలుసుకొని కార్మికుల కోర్కెలను తెలియజేస్తూ ఒక మెమొరాండాన్ని అందజేశారు.తదనంతరం శ్రీసుబ్బరామయ్యఅధ్యక్షతను నిరసనసభ జరిగింది.

మాచెర్లలో, గుంటూరు కార్మికుల ఆదర్శ కృషిని హర్షిస్తూ సభ ఒక తీర్మానంచేసింది.

మున్సిపల్ కార్మికుల్ని 4, 5 తరగతి ఉద్యోగులుగా గుర్తించి 5 రూ॥ ల కరువు భత్యాన్ని పెంచాలనీ, నిన్న యస్.జి.వో లకు తిరిగి ఆదనంగా 5 రూ॥ ల కాంట్రాక్టు సహాయంగా ఇచ్చినట్లుగానే మున్సిపల్ పని వారికికూడా ఇవ్వాలనీ మరో తీర్మానంలో కోరారు.

మున్సిపల్ పనివారికి ప్రత్యేకంగా కొక డిపోల ద్వారా నిత్యం, నిత్యావసర వస్తువులు సమకూర్చేయాలని మరో తీర్మానంలో కోరారు.

మున్సిపల్ కార్మికుల కోర్కెల్ని వెంటనే ఆమోదించి రాష్ట్ర వ్యాపిత సమ్మెకు దోహదం చేయగలరని కూడా ఆ తీర్మానంలో కోరారు (వి. వి)

భారతదేశ లో తూర్పుజర్మనీల మధ్య 1963 లో రు 24 కోట్ల 70 లక్షల విలువ గల వర్తకం జరిగింది.

క్రుశ్చేవ్ రాజీనామా

(1 వ పేజీ తరువాయి)

పదవీ విరమణ" అనే శీర్షికతో వార్తను ప్రకటించింది.

పార్టీ ప్రథమ కార్యదర్శిగా బ్రెజ్నెవ్, సోవియట్ ప్రధానిగా కోసిగిన్ నియమింపబడ్డారని టాస్ విరుదల చేసిన ప్రకటనలను పీపుల్స్ డెయిలీ ఉల్లేఖించింది.

క్రుశ్చేవ్ రాజీనామావార్తను మొదటి పేజీలో రెండవ అంశంగా పీపుల్స్‌డైయిలీ ప్రకటించింది.

ఈ మార్పులపై పీపుల్స్‌డైయిలీ ఎట్టి వ్యాఖ్యానం చేయలేదు.

అమెరికా పత్రికల పతాక శీర్షికలు

క్రుశ్చేవ్ పదవీ విరమణను న్యూయార్క్ పత్రికలు పతాక శీర్షికలతో ప్రముఖంగా ప్రకటించాయి.

ఎనిమిది కాలాల పతాక శీర్షికను అరుదుగా మాత్రమే ఇచ్చే న్యూయార్క్ టైమ్స్ పత్రిక, ఆ పతాక శీర్షికతో పాటు పదవీ విరమణకు సంబంధించిన వార్తలను, 4 పేజీలను కేటాయించింది.

మాస్కోలో జరిగిన ఈ పరిణామాలు, వాషింగ్టన్, పెకింగ్, తదితర ప్రపంచ రాజధానులలో సంప్రదింపులకు తర్కించాయని రాయిటర్ విలేకరి తెలియచేస్తున్నాడు.

"అన్ని పదవులనుండి క్రుశ్చేవ్ తొలగింపబడ్డాడు" అని న్యూయార్క్ టైమ్స్ పత్రిక "క్రుశ్చేవ్ నిష్క్రమణ" అని డెయిలీ న్యూస్ పత్రిక పతాక శీర్షికలనిచ్చాయి.

క్రుశ్చేవ్ పదవీ విరమణపై ఇరానలో వివిధ రకాల వ్యాఖ్యానాలు వినవస్తున్నాయని పి. టి. ఐ విలేకరి రామన్ తెలియచేస్తున్నారు.

సోవియట్ అనుసరించే విధానాలలో పెద్ద మార్పులు ఉండక పోవచ్చునని అమెరికా ప్రభుత్వ వర్గాలవారు భావిస్తూండగా, కొద్ది కాలం తరువాత కొన్ని పెద్దమార్పులువున్నా ఆశ్చర్యపడనవసరంలేదని మరి కొంత మంది భావిస్తున్నట్లు ఆయన వ్రాస్తున్నాడు.

కొత్తగాఎన్నుకోబడ్డ కోసిగిన్, బ్రెజ్నెవ్‌లు క్రుశ్చేవ్‌ల సన్నిహితులేనని, వారి మధ్య ఎట్టి అభిప్రాయ భేదాలు లేవనుటన సోవియట్ విధానాలలో మార్పు ఉంటు దని, కొందరు లేదని మరి కొంతమంది వ్యాఖ్యానించారు.

సేలం, అక్టోబరు 13

నిన్నటి రాత్రి కురిసిన కుంభవృష్టి వలితంగా సేలం సమీపంలోని రెండు చెరువులు గట్లు తెగి, సేలం పట్టణాన్ని జలమయం చేశాయి.

టోకియో ఒలింపిక్ పోటీల ఫలితాలు

టోకియో, అక్టోబరు 16

టోకియోలో జరుగుతున్న ఒలింపిక్ పోటీలలో వివిధ దేశాలు గెలుచుకొన్న వివిధపతకాలు, ఇంతవరకు తీసిందివిధంగాఉన్నాయి:

దేశం	స్వర్ణ పతకం	రజత పతకం	కాంస్య పతకం
అమెరికా	15	9	10
రష్యా	7	6	9
జర్మనీ	2	3	3
జపాను	4	0	3
బల్గేరియా	2	2	1
పోలెండ్	2	1	2
టర్కీ	1	3	1
బ్రిటన్	2	2	0
ఆస్ట్రేలియా	2	2	3
జెకోస్లొవేకియా	1	1	2
ఫిన్లండ్	1	0	0
హాలెండ్	1	1	3
ఫ్రాన్స్	0	3	1
హంగరీ	2	2	1
ఇటలీ	0	2	1
ద. కొరియా	0	1	0
ఆస్ట్రేలియా	0	1	0
ఇరాన్	0	0	2
స్వీడన్	0	0	1
కెనడా	1	0	1
డెన్మార్క్	1	0	0
రుమేనియా	1	0	0
క్యూబా	0	1	0
స్విట్జర్లాండు	0	0	1

ఫైనల్స్‌కుచేరుతున్న అఖిలభారత చెడుగుడు పోటీలు

శ్రీ అక్కినేని నాగేశ్వరరావుచే 17వ తేదీన బహుమతిప్రదానం

మాజీపేడు, అక్టోబరు 14

18 వ అఖిలభారత చెడుగుడు పోటీలు అక్టోబరు 10 వ తేదీనుంచి మాజీపేడులో జరుగుతున్నాయి. ఈ పోటీలలో మొత్తం 60 టీములు పాల్గొంటున్నాయి.

ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలలోని ప్రముఖ ఆటగాండ్రు అంతా ఈ పోటీలలో పాల్గొంటున్నారు.

నేడు క్వార్టర్ ఫైనల్స్‌లో ఏలూరు టీమును గెలిచి, సదరన్ రైల్వే జట్టు సెమీ ఫైనల్స్ అవుట్‌కు చేరింది.

రేపు ఉదయం జరిగే క్వార్టర్ ఫైనల్స్‌లో ముదినేపల్లి - జగన్నాథపురం టీములు, పటమటలంక - చిత్తూరు టీములు సదరన్ రైల్వే (బ) టీములు మాజీపేడు టీము పాల్గొంటున్నాయి.

రేపు సాయంత్రం సెమీ ఫైనల్స్ నాన్ అవుట్ ప్రారంభంతో జరగాయి. 17 వ తేదీ ఉదయాన ఫైనల్స్ జరుగుతాయి.

17 వ తేదీ సాయంత్రం పోటీలలో గెలుపొందిన టీములకు ప్రముఖ సినీ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు బహుమతులు ప్రదానం చేస్తాడు. ఆ ప్రదానోత్సవానికి కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు.

సూర్యాపేట తాలూకా కమ్యూనిస్టు మహాసభ

సూర్యాపేట, అక్టోబరు 14

నల్లగొండ జిల్లా సూర్యాపేట తాలూకా కమ్యూనిస్టుపార్టీ అయిదవ మహాసభ పణిగిరి గ్రామములో యీనెల 8,9 లో జరిగింది. మహాసభకు అధ్యక్షవర్గంగా శ్రీయుతులు మూల అనంతరెడ్డి, కోట కృష్ణారెడ్డి, దామల లచ్చయ్య ఎన్నుకోబడినారు. మొత్తం తాలూకా నలుమూలల నుండి 175 మంది ప్రతినిధులు, సభ్యులు హాజరైనారు. పార్టీ సభ్యత్వం 650.

మహాసభ ఆరంభం కాగానే బొగ్గియాబీ, ఫోరేగ్రోటువాల్ నెహ్రూ మరణాలవల్ల గాడపంతాపాన్ని తెల్పి తోహోదు లర్పించారు.

అటు పిమ్మట కమ్యూనిస్టు పార్టీ సాగించిన పోరాటాలలో ప్రాణాలు కోల్పోయిన అమర వీరులందరికి జోహార్లర్పించింది.

తదనంతరం మాతర్ల వరద బాధితుల మరణాలవల్ల విదారాన్ని ప్రకటించుతూ వారి కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహాయాన్ని అందజేసి భవిష్యత్తులో వరదనివారణ పనులపరిశీలనకై కమిటీని వేయాలని కోరారు

శ్రీ జి. పిచ్చిరెడ్డిగారు గత మూడు సంవత్సరములలో తాలూకా పార్టీ ఉద్యమాల గురించి క్లుప్తమైన నివేదికను అందార్చారు.

శ్రీ భర్మభిక్షంగారు కార్యక్రమాన్ని సిద్ధాంత విశేషాలపై జాతీయసమితి, రూపొందించిన తీర్మానాలను, వివరించారు.

శ్రీ అరుట్ల రామచంద్రారెడ్డి, శ్రీ అరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, శ్రీ కట్కూరి రామచంద్రారెడ్డిగారు కూడా మాట్లాడారు.

జిల్లా కమ్యూనిస్టుపార్టీమహాసభకు 65మంది ప్రతినిధులను 10 మంది కౌన్సిల్ ప్రతినిధులను మహాసభ ఎన్నుకొన్నది.

తాలూకా కమ్యూనిస్టు సమితి 30 మందితో ఎన్నికయినది. 13 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. కార్యదర్శిగా శ్రీ జి. పిచ్చిరెడ్డి గారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. రాత్రి 7 గంటలకు వర్షము ఎడిసినప్పటికీ పెద్ద ఊరేగింపు జరిగింది.

బహిరంగసభకు శ్రీ జి. పిచ్చిరెడ్డిగారు అధ్యక్షత వహించారు. సభలో 4 వేలమంది ప్రజలు పాల్గొన్నారు. శ్

నీగ్రో నాయకునికి నోబెల్ బహుమతి

ఓస్లో, అక్టోబరు 14

1964 సంవత్సరానికి నోబెల్ శాంతి బహుమతి అమెరికా నీగ్రో నాయకుడు డా॥మార్టిన్ లూథర్‌కింగ్‌కు ఇవ్వటానికి నిర్ణయిస్తూ అధికారయుతంగా ప్రకటన వెలువడింది.

వరద బాధితులకు రు. 500 లు విరాళం

గుంటూరు, అక్టోబరు 15

నిన్న ఉదయం 10 గంటలకు గుంటూరు పట్టణ పౌరాణిక కార్మికసంఘ కార్యవర్గ సమావేశం యూనియన్ అధ్యక్షులు శ్రీ కనపర్తి నాగయ్య ఎం. ఎల్. ఏ. అధ్యక్షతన జరిగింది.

మాచెర్ల, దాచేపల్లి వరదబాధితుల సహాయార్థం రు 500 లు విరాళంగా ఇవ్వటకు కార్యవర్గం తీర్మానించింది. ఆ డబ్బుతో చీరలు, దోవతులు కొని సంపాదించి కార్యవర్గం నిర్ణయించింది.

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, అక్టోబరు 18

విజయవాడ రీజినల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు 13-10-64 నఅందజేసిన ఉత్పత్తి కారులనుండి కొనుగోలు చేయబడిన లోకల్ కరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు, కేజీ 220½ పౌనులు)

ధాన్యం

	75 కే.	100 కే.
కంబంధ్లు: విజయవాడ	రు. 35-25	47 00
„ కాకినాడ	36 00	48 00
„ చిత్తూరు	42 00	56 00
అక్కుల్లు: విజయవాడ	35 00	46 66
„ కాదేవల్లిగూడెం	30 79	41 05
„ కాకినాడ	35 00	46 66
„ అముదాలవలస	35 25	47 00
కన్నుకృష్ణ కాటుకలు:		
కాదేవల్లిగూడెం	32 07	43 56
పన్నులు: అముదాలవలస	36 75	49 00
మొలకొలుకులు: నెల్లూరు	39 71	52 90

మిల్లు బియ్యం

కంబంధ్లు: విజయవాడ	రు. 69 00	
„ కాకినాడ	69 00	
అక్కుల్లు: విజయవాడ	64 00	
„ కాదేవల్లిగూడెం	64 00	
„ కాకినాడ	64 00	
„ అముదాలవలస	64 00	
కన్నుకృష్ణ కాటుకలు:		
కాదేవల్లిగూడెం:	68 00	
కంబంధ్లు: చిత్తూరు	81 00	
„ కాకినాడ	—	
పన్నులు: అముదాలవలస	69 00	
మొలకొలుకులు: నెల్లూరు	77 00	

వేరుశనగ

కాయలు	విజయవాడ	క్రొత్తవి 65 21
„	నంద్యాల	97 50
„	ఆదోని	78 87
„	విజయనగరం	57 78
పప్పు	విజయవాడ	137 50
„	నంద్యాల	137 50
„	ఆదోని	129 00
„	విజయనగరం	118 20
కూనె	విజయవాడ	295 00
„	నంద్యాల	—
„	ఆదోని	285 00
„	విజయనగరం	276 12

ఆవరాలు

కందులు: విజయవాడ	రు. 108 00	
„ గుంటూరు	97 00	
„ అముదాలవలస	78 00	
మినుములు: విజయవాడ	72 00	
„ గుంటూరు	84 00	
„ అముదాలవలస	67 74	
పెసలు: విజయవాడ	95 00	
„ గుంటూరు	90 00	
„ అముదాలవలస	95 89	
శనగలు: విజయవాడ	105 43	

తొన్నలు

అనంతపురం:	శెల్లని	—
నంద్యాల:	పచ్చని	87 00

వెల్లుల్లి

అనకాపల్లి:	మొదటిరకం	100 00
„	మూడవరకం	70 70
చిత్తూరు	మొదటిరకం	83 33
„	మూడవరకం	62 32

తీపిపప్పు

మోరి: అమెరికన్‌రకం	రు. 691 00	
„ దేశవాళి	645 00	
„ బద్దలు	555 00	
„ మక్కలు	441 00	

మిర్చి

జికి ఒకటవ రకం గుంటూరు	200 00	
జి రెండు 3వ రకం „	190 00	

నెయ్యి

	వల్నాడు	దేశవాళి
గుంటూరులో	630 00	640 00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు) కొత్తవి: పాతవి

విజయవాడ:	170 00	265 00
రాజమండ్రి:	150 00	220 00
కొలకొల్లు:	160 00	225 00

పసుపు

ఉగ్గిరాలలో:	కొమ్ములు	రు. 142 50
„	కాస్పులు	167 00
„	దుంపలు	135 50
కడపలో	కొమ్ములు	144 00
„	దుంపలు	124 00

జనపనార

విజయనగరం	మొదటిరకం	88 41
	రెండవరకం	83 08
	మూడవరకం	77 70
అముదాలవలసలో	మొదటిరకం	84 66
	రెండవరకం	80 66

పాత గుంటూరు పార్టీ శాఖల సంయుక్త మహాసభ

నూతన కమిటీల ఎన్నిక

గుంటూరు, అక్టోబరు 15

నిన్నరాత్రి 9-30 గంటలకు పాతగుంటూరు 17, 18, 19 వార్డుశాఖల సంయుక్త మహాసభ 19 వ వార్డు పార్టీశాఖ కార్యదర్శి శ్రీ నూతలపాటి వెంకయ్యగారి అధ్యక్షతన జరిగింది.

మహాసభ కామ్రేడ్స్ మారిస్ థోరే, బోగి యాటీ, శ్రీమతి సాలే, పామీదత్, బెంజిమన్ డేవిస్, భారత ప్రధాని నెహ్రూ, డా॥ బాలిగా, జయసూర్య, డా॥ రాజారావు గార్ల మరణాల సంతాపం ప్రకటించింది.

అనంతరం మూడుశాఖల కార్యదర్శులు తమ వార్డు శాఖల కార్యకలాపాల రిపోర్టును ప్రవేశపెట్టారు. తర్వాత అనంతరం రిపోర్టును ఆమోదించారు.

ఈ క్రింది విధంగా నూతన కమిటీలు ఎన్నుకోబడ్డాయి.

17 వ వార్డు: కామాళ్ళ రామచంద్రరావు (కార్యదర్శి), కొరబండి వెంకటేశ్వర్లు, బూషి కృష్ణయ్య, కొలగాని నాగేంద్రం.

18 వ వార్డు: జంగాల నీలారామయ్య. (కార్యదర్శి), దాసుసాంబశివరావు, కట్టా సాంబశివరావు.

19 వ వార్డు: ఎస్. సుల్తాన్ (కార్యదర్శి), నూతలపాటి వెంకయ్య, పి. వి. కృష్ణయ్య, షేక్‌దాదా, వి. రాజా.

పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ కనపర్తి నాగయ్య ప్రస్తుత రాజకీయ భేదాలను గురించి వివరిస్తూ వార్డు శాఖలు స్థానిక సమస్యలపై ప్రజాసంగా శ్రేణీకరించి పనిచేస్తూ, ప్రజల ఆదరాభిమానాలను సంపాదించాలని ఆదరకంగా పార్టీని ప్రజలకునన్నిహితంగా తీసికొని పోవాలని చెప్పారు.

నేపాల్‌కు అమెరికా ఆయుధాలు

కాట్మాండూ, అక్టోబరు 14

నేపాల్ సైన్యాన్ని అధునాతన మైనట్టు కునేందుకు అవసరమయిన ఆయుధాలలో కొన్ని రేపు అమెరికా విమానాల ద్వారా శనివారం నాటికి కాట్మాండూ చేరుతాయి.

వీటిలో మూడు మిలటరీ అంబులెన్సులు, ఎక్సరే, అనరేషన్ వరికరాలు వుంటాయి.

వీటితోపాటు 7 గురు అమెరికా వైద్య సాంకేతిక నిపుణులుకూడా వస్తారు.

హైదరాబాద్ డ్రయినేజి ఎంప్లాయీస్ యూనియన్ వార్షిక సమావేశం

హైదరాబాద్, అక్టోబరు 16

డ్రయినేజి ఎంప్లాయీస్ యూనియన్, వార్షిక సమావేశం శ్రీ కె. ఎల్. మహేంద్ర అధ్యక్షతన లకిడీకా పూల్‌లో సెప్టెంబరు 30వ తేదీ సాయంకాలం 5-30 గంటలకు జరిగింది.

యూనియన్ యొక్క పాంతర్పరిక సమస్యల నివేదికను, ఇతరమైన మరి రెండు నివేదికలను శ్రీ వి. బుచ్చియ్యగారు సమావేశంలో ప్రవేశపెట్టారు. వానిని సభ్యులు ఏకగ్రీవంగా అంగీకరించారు.

కాబోయే 1964-65 వ సంవత్సరానికి, ఈ క్రింద ఉదహరించిన వారిని యూనియన్ కార్య నిర్వాహక వర్గంగా ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది.

యూనియన్ సలహాదారులుగా శ్రీ కె. ఎల్. మహేంద్రను ఎన్నుకొన్నారు. అధ్యక్షుడు శ్రీ పుల్లయ్య. శ్రీ నరసింహ, శ్రీ కావయ్య, జనరల్ కార్యదర్శి, శ్రీ ఎ. ఎస్. వెంకటస్వామి, కార్యదర్శులు: శ్రీ ఎ.ఎస్. నల్లయ్య. శ్రీ జి. నరసింహ, శ్రీ కె. ఎల్లయ్య. శ్రీ బదీర్. శ్రీ జి. నల్లయ్య. శ్రీ ఎస్. ఇద్దయ్య. కోశాధికారి శ్రీ దుద్దయ్యగార్లు.

యూనియన్ యొక్క మేనేజింగ్ కమిటీ జనరల్ కౌన్సిల్ సభ్యులను ఎన్నుకొనే అధికారాన్ని అధ్యక్షులకు ఒప్పగించుచూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

పోటీ పార్టీ తమిళనాడు రాష్ట్ర మహాసభ ప్రారంభం

మదురై, అక్టోబరు 15

పోటీ కమ్యూనిస్టుపార్టీ తమిళనాడు రాష్ట్ర మహాసభ నేటి ఉదయం ఇక్కడ ప్రారంభమయింది. పోటీపార్టీ ఆంధ్రశాఖ నాయకుడు శ్రీ సుందరయ్య పార్టీ జెండాను ఎగురవేశారు.

ఈ మహాసభకు 135 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

అత్యవసర పరిస్థితిని రద్దు చేయవలసిందిగాను, కమ్యూనిస్టు నాయకులను విడుదల చేయవలసిందిగాను కేంద్ర ప్రభుత్వానికి మహాసభ విజ్ఞప్తి చేసింది.

బ్రోగ్లియాటీ, మారిస్‌థోరే, గ్రోట్వాల్, బెంజిమిన్ డేవిస్, జీవానందంలు మరణానికి సంతాపం తెలుపుతూ మహాసభ తీర్మానాలను ఆమోదించింది.

పల్నాడు తాలూకాలో కలరా ఉధృతం

కరాలపాడు, అక్టోబరు 15

పల్నాడు తాలూకా కరాలపాడు గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ చేకూరి అయ్యపు రెడ్డి, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ బండ ఆదాముగారలు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"గుంటూరుజిల్లా పల్నాడుతాలూకాలోదాలా గ్రామాలలో కలరా వ్యాపిస్తున్నట్టు వార్తలు వస్తున్నవి. ప్రభుత్వంవారు తీసుకొనుచున్న దర్యాప్తు ఏమాత్రం సరిపోవడంలేదు. అధిక వర్షాలవలన గ్రామాలలో ముడుగుడు ఎక్కువైనందున ప్రజలకు ఆహార ధాన్యము చౌకగా అందనందున పురుగువట్టిన నూకలు, తొన్నులు వాడుచున్నందుననూ కలరా రోజురోజుకూ ఉధృతమౌతున్నట్లు వార్తలు వస్తున్నవి కాబట్టి ప్రభుత్వం వారు వెంటనే అదనపు సిబ్బందిని పల్నాడు తాలూకాకు పంపి కలరా నిరోధక దర్యాప్తు తీసుకోవలసినదిగా కోరుచున్నాము. అన్ని గ్రామాలలోనూ చౌకదిపోలు ప్రారంభించి ఆహార ధాన్యములు సప్లయి చేయవలసినదిగా కోరుచున్నాము."

మాచర్ల, దాచేపల్లి గ్రామాల దైన్యపరిస్థితి

అత్యంత ఉదారంగా ప్రభుత్వం సహాయం చేయాలని శ్రీ ఎల్లమందారెడ్డిగారి ప్రకటన

దాచేపల్లి, అక్టోబరు 15

పార్లమెంటు సభ్యులు శ్రీ జి. ఎల్లమందారెడ్డిగారు మాచర్ల, దాచేపల్లిపట్టణాలను చూచి వచ్చిన తర్వాత, అక్కడిపరిస్థితులు, ఆ ప్రజలకివ్వవలసిన ఆత్యధికస్థాయి సహాయం గురించి క్రింది ప్రకటన చేస్తున్నారు:

"నాగార్జునసాగర్ మాచర్ల, దాచేపల్లి, గ్రామాలలో యీనెల 11, 12, 13 తేదీలలో వర్షంపడింది. అనేకమంది ప్రజలను, ప్రజా సేవకులను, ప్రభుత్వ ఉద్యోగులను కలుసుకొని అక్కడి పరిస్థితులు, ప్రభుత్వ సహాయం గురించి తెలుసుకొనుటకు నాకు అవకాశము లభించినది.

కలిసిన యెడగని వరదలవలన గుంటూరు జిల్లా పల్నాడు తాలూకాలో మాచర్ల, దాచేపల్లి గ్రామాలు ఘోరనష్టానికి గురి అయినసంగతి అందరికి తెలిసినదే. గత పదిరోజుల నుంచి ప్రభుత్వం, యితరసంస్థలు కొంత సహాయ కార్యక్రమాన్ని సాగిస్తూ యున్నవి. కాని యీ సహాయ కార్యక్రమం సరిగా సాగుట లేదు. ఈ సహాయము మీదట అనుకున్నంత స్థాయిలోకూడ జరుగుటలేదు.

1. మాచర్ల పట్టణములో వరి పోయిన ఒక్కొక్క యింటికి ప్రస్తుతము రు. 30 లు యిస్తూ యున్నారు. ఒక్కొక్క యింటికి రు. 50-0-0 తరువాత 200-0-0 లు యిచ్చే విషయంలో ఇంతవరకుదర్యాప్తు తీసుకోబడలేదు. ఇందులో చాలా అన్యాయమైన విషయమేమంటే, పోరం బోకలలో కట్టుకున్న ఇండ్లు వరిపోయిన సందర్భంలో ఆ పేదలకు ప్రభుత్వం యేమీ యివ్వడము లేదు. పోరంబోకలలో ఇండ్లు కట్టుకున్నవారు మిక్కిలిపేదవారు. రుబ్బుపేదలో ఉటువంటి పేదవారికి ప్రభుత్వము అందరకు యిచ్చే రు 30 లు కూడా యివ్వకపోవుము దారుణమైన విషయము. అంతే గాక బాగున ఇండ్లలో ఉంటూ ఆ యిండ్లు కూలిపోవడమువలన సర్వము పోగొట్టుకున్నవారికి కూడా ప్రభుత్వము యేమీ సహాయము చేయకుండా, యిండ్లు పోయినవారికి మాత్రమే రు 30/- లు ఇస్తూయున్నారు. అది యేరకంగా సమంజసమైన విషయమో అర్థంగావటములేదు. కాన యిండ్లు పోయినవారికి ప్రభుత్వము యిచ్చే డబ్బు పోరంబోకలలోనున్న యిండ్లు పోగొట్టుకున్నవారికి గూడా యెట్టి మినహాయింపులేకుండా వెంటనే యివ్వాలి.

అదేవిధంగా దాదుగ యిండ్లలో ఉంటూ ఆ యిండ్లు కూలిపోవడము ద్వారా సర్వస్వము పోగొట్టుకున్నవారికి కూడా, యిండ్ల స్వంత దారులకి యిచ్చే విధంగానే యివ్వాలి. ఈ ఉచిత సహాయమేగాక యిల్లు నిర్మించుకొనే వారికి తగువిధంగా అప్పులు కూడా యివ్వాలి.

2. మాదర్లదిపోలో ఆర్. టి. సి. యస్లాయీస్ (బస్‌వర్కర్లు) నూట ముప్పైఎనిమిదిమంది ఉన్నారు. వీరి దళ్లు, డి. లో వర్కు, బార్జీదువర్కర్సు 500 మంచిఉన్నారు. వీరికి ప్రభుత్వోద్యోగులకు యిస్తామని చెప్పిన ఉచితంగాయిచ్చే రు 50-లు గాని, అప్పుగా యిచ్చే 1నెలజీతంగాని యింతవరకుఇవ్వలేదు. వీరందరూ వరదలలో తమకుఉన్న కొద్దిపాటి సామానులు కూడా పోగొట్టుకున్నారు కాన వెంటనే వీరందరికి రు 60.00లు ఉచితంగాను, ఒకనెల జీతం అడ్వాన్సుగాను యివ్వాలి.

3. టవున్‌లో వీధులు అన్నిటలోను చెడ్డ బానవస్తూయున్నది. ప్రధాన వీధులలో కొంత కృషి జరుగుతూవున్నది. కాని పట్నంలో ఉన్న యితర చిన్న వీధులలోను, గొందులలోనూ, చెప్పుకో తగిన కార్యక్రమము మేమీలేదు వెంటనే తగుదర్యాప్తు తీసుకొనవలసి యెడల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదమున్నది.

4. మొదట ఉచితముగా సుమారుగా మూడు వందల బస్తాల ధాన్యమును ప్రజలకు పంచారు. ప్రస్తుతం బియ్యము అమ్ముతూయున్నారు కాని చాలాకాలము వరకు ప్రజలకు సరసమైన దరలకు ప్రభుత్వమే ఆహార ధాన్యాలను సప్లయిచేయాలి.

5. దాచేపల్లి గ్రామంలో అనేక బజారులు మొత్తంగా కూలిపోయాయి. ప్రస్తుతం బాగు చేయటానికి గాని ఆద అత్యుత్తమైన యిండ్లు నిర్మించుటకు గాని సౌర్యం కాదు. వీరు అందరూ వరికూడి మరూ నారాయణపురం కాలనీలో యిండ్లకట్టుకొనుటకు యేర్పాటు చేసుకుంటూ యున్నారు. వీరందరికి రెండువందల రూపాయలు ఉచితంగాను, మూడువందల రూపాయలు మొదలు వెయ్యి రూపాయల వరకు అప్పుగాను వారి తాహతునుబట్టి యివ్వాలి. ఈ ప్రాంతాన్ని టవున్ ప్లానింగ్ డైరక్టర్స్ గ్రామీణ గృహ నిర్మాణ పథకములో చేర్చుట కూడా. బ్లాకు ద్వారా యీ గృహ నిర్మాణ పథకానికి ధన సహాయం చేయాలి.

6. దాచేపల్లిలో ఆహారధాన్యాలకోసము క్యూలో యెంతోసేపు నిలువబడి బాధలుపడుచూయున్నారు. దెగ్యులేర్ గంభీరందరికి అవసరమైన ఆహార ధాన్యాలు సప్లయికావడములేదు. సుమారు రోజు 15 బస్తాల 40 ధాన్యము కావలసి వుంటుంది. ఈ విధంగా పరిస్థితులు బాగు పడేవరకు ప్రభుత్వమే ఆహారధాన్యాలు సప్లయి చేయాలి.

7. పల్నాడు తాలూకాలో, మాచెర్ల దాచేపల్లి గ్రామాలే కాక యింకా కొన్ని గ్రామాలు వరదలవలన తీవ్ర నష్టానకు గురి అయ్యాయి. ముత్యాలంపాడు, కరాలపాడు, జూలకల్లు, బ్రాహ్మణపల్లి, తంగెడ, చేమవరం మొదలగు గ్రామాలకు శ్రీవసక్షయము కలిగినది. వందల కొలది యిండ్లునేలమట్టమయ్యాయి. పైర్లు నాశనం అయ్యాయి. భూములు ఎంతోపాడై పోయాయి. కాని యింతవరకూ తాలూకాలో వరదలవలన దెబ్బతిన్న యీ గ్రామాల విషయంలో యింత వరకు ప్రభుత్వఅధికారులుగాని, ఇతరులుగాని తగు చర్యతీసుకొనలేదు.

ఇప్పుడైనా ప్రభుత్వము వెంటనే కదిలి యీ గ్రామాల విషయంలో తగు చర్య తీసుకోవాలి.

వెంటనే తెగిపోయిన చెరువులు రిపేరు చేయించాలి. పూర్తిగా కొత్తరెమిటన్ యివ్వాలి. భూములు బాగుచేసుకొనుటకు అప్పులు యివ్వాలి. అన్నిరకాల ప్రభుత్వ దుణాలు వసూలు వాయిదా వేయాలి. పేద ప్రజలకు ఆహార ధాన్యాలు సప్లయి చేయాలి.

వెంటనే ప్రభుత్వం కదిలి పై సూచనలను అమలు జరపగలరని విజ్ఞప్తి విస్తూ యున్నాను.

వరదల్లో ఇల్లుకూలి ఒక బాలిక మృతి

అదంకి, అక్టోబరు 15

గత నెల 26 వ తేదీనుండి ఈ ప్రాంతంలో ఈ రోజు వరకూ భారీ వర్షాలు కురుస్తూనే ఉన్నయి. ఈ మధ్య వచ్చిన నుడిగాలి వల్ల ఎ. వేమవరంలో 10 ఇండ్లుపడిపోయినవి. కొన్నిచెట్లు పడిపోయినవి. శ్రీ బర్ల సుబ్బారావు అనే చేనేత పారిశ్రామికుని కుమార్తె యిల్లు కూలిన పరిణంగా దెబ్బతగిలి వెంటనే మరణించింది. శ్రీ వల్లా శాతబ్దాలు అనే మరో చేనేత కార్మికుని కాలు విరిగిపోయింది. అనేక చేనేత మగ్గాలు పూర్తిగా ధ్వంసమయినవి.

చేనేత కార్మికుల ఇండ్లు కొన్ని మునిగిపోయినవి. నక్కలంకొల్వ ముంపువల్ల ఎ. వేమవరంకు చెందిన పంటపొలాలు మునిగి నష్టం పడ్డవి. మినుమిచిలిపాడు తదితర గ్రామాలలో వందల కొలది ఎకరాలలో వరి సస్యం పూర్తిగా పాడయిపోయినది. ఇప్పటివరకు వీటన్నిటి నుంచి యున్నాయి. (వి. వి.)

చదలవాడ యువజన మండలి ఆదర్శ కృషి

తెనాలి, అక్టోబరు 16

తెనాలి తాలూకా చదలవాడ ఆదర్శ యువజన మండలివారు 12 వ తేదీన గ్రామములో ఇంటింటికి తిరిగి మాదర్ల వరదబాధితుల సహాయార్థం 80 కిలోల బియ్యం, హుండీ ద్వారా రు. 3.87 పైసలు వసూలు చేసినారు.

మంగళగిరి తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ

మంగళగిరి, అక్టోబరు 14

గుంటూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ 7 వ మహాసభ అక్టోబరు 3, 4 తేదీలలో మంగళగిరిలో జరిగింది, సభా ప్రారంభానికి ముందు వమోవృద్ధులు, చింతలపల్లిపాడు వందయతి అధ్యక్షులు శ్రీ మన్నం తిరువతయ్యగారు జాతీయ పతాకం ఆవిష్కరించారు.

వివరీతంగా జరిగిన వర్షాంవల్ల కృష్ణవరదల వల్ల మహాసభకు ప్రతినిధులుగా రావలసిన వారు కొందరు రాలేక పోయినారు. ముఖ్యంగా ఏటి ప్రక్క గ్రామాల కరకట్ట పటిష్టంలోనైనా తెగవచ్చునని భయంతో ఆ గ్రామాల ప్రతినిధులు మహాసభలో పాల్గొనలేక పోయినారు. అయినా 30 గ్రామాలనుండి వచ్చిన 130 మంది ప్రతినిధులు మహాసభలో పాల్గొన్నారు.

మహాసభ ప్రతినిధులకు ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ మిద్రా లక్ష్మీనారాయణగారు స్వాగతంచెప్పిన అనంతరం మహాసభకు అధ్యక్షవర్గంగా శ్రీమన్నం తిరువతయ్య (చేంతవర్లిపాడు) న:బాయతీ అధ్యక్షులు) శ్రీ భీమరెడ్డి వెంకటరెడ్డి, డాక్టరు వి. నారాయణరావుగార్లను ఎన్నుకొన్నారు.

కార్యదర్శి శ్రీ వంగలూరి కోటేశ్వర్రావుగారు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు.

పార్టీ ముసాయిదా కార్యక్రమం గురించి 'ఏకాలాంధ్ర' సంపాదకులు శ్రీ ఏటుకూరి బలరామమూర్తిగారువివరించారు. పార్టీ ముసాయిదా దర్శల్లో ఎదిహేనుమంది పాల్గొన్నారు.

మహాసభ రెండవరోజు కార్యక్రమంలో కార్యదర్శి నివేదికపై చర్చజరిపి తాలూకా పార్టీ గత కార్యక్రమాలు గురించి, భవిష్యత్ కార్యక్రమం గురించి వివరంగా చర్చించారు.

అనంతరంతాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శిగా శ్రీ వంగలూరి కోటేశ్వరరావుగారిని, వదముగ్గురుతో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

మహాసభ సందర్భంలో సాయంత్రం హనుమంతుని గుడివద్ద బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ వంగలూరి కోటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. సభలో 'ఏకాలాంధ్ర' ప్రధాన సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారు, ఆంధ్రప్రదేశ్ శాసనసభా ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు, పట్టణ కమ్యూనిస్టుపార్టీ నాయకులు డాక్టర్ వి. నారాయణరావుగారు మాట్లాడారు. అహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ మిద్రా లక్ష్మీనారాయణగారి అభినందనలతో సభ ముగిసింది. (వి. వి.)

పరుచూరి ప్రాంతీయ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల సమావేశం

గుంటూరు, అక్టోబరు 15

గుంటూరు జిల్లా పరుచూరు ప్రాంతీయ కమ్యూనిస్టు కార్యకర్తల సమావేశం ఈ నెల 12 వ తేదీన శ్రీ బాలినేని సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి జిల్లా కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ హాజరై జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపైన, గత రెండు సంవత్సరాలుగా కమ్యూనిస్టుపార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాలపైన, పోటీపార్టీ విచ్ఛిన్న, కార్యకలాపాలపైన సుదీర్ఘమైన ప్రసంగంచేశారు.

కానన సభ్యులు జాగర్లమూడి లక్ష్మీనారాయణ, బొడ్డు కృపానందంగార్లు తాలూకాలో పార్టీ నిర్మాణ పరిస్థితిని వివరించారు.

ప్రాంతీయ పార్టీ నిర్మాణం గురించి, రైతులకు శ్రీ తులసివెంకటేశ్వర్లు వివరించారు.

పరుచూరు వాగు గ్రామాలమీద పొంగే ప్రమాదం ఉన్నందున, ఆ వాగుకు కట్ట వేయవలసిందిగా ప్రభుత్వానికి యీ సమావేశం విజ్ఞప్తి చేసింది.

చాక దిపోలను శెరవాంని కూడ మరో తీర్మానం చేసింది.

వచ్చే పదేండ్లలో రేడియో ప్రసారాల అభివృద్ధికి కృషి

న్యూఢిల్లీ, అక్టోబరు 15

దేశంలో వచ్చే 10 సంవత్సరాలలో రేడియో ప్రసారాల అభివృద్ధికి కేంద్ర రేడియో, సమాచారశాఖ మంత్రిత్వశాఖ ఒక పథకాన్ని రూపొందించుచున్నట్లు తెలుస్తున్నది. దేశంలో టెలివిజన్ ప్రసారాలనుకూడా ప్రవేశపెట్టడానికి ఇందులో భాగంగా ప్రయత్నిస్తారు.

నాల్గవ ప్రణాళికలో రేడియో ప్రసారాలకు రు. 85 కోట్లు ఉండాలని తాత్కాలిక అంచనా.

దొంగ బియ్యం స్వాధీనం

సేలం, అక్టోబరు 14

సేలంనుండి, తిరువూరుకు పోతున్న ఒక బియ్యపులారీని పోలీసులు, సివిల్ సప్లయి అధికారులు పట్టుకొని, దొంగతనంగా రవాణా చేస్తున్న 63 బస్తాల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

మార్కాపురం కాల్పులపై న్యాయవిచారణ అవసరం

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి కమ్యూనిస్టు నాయకుల మెమొరాండం

హైదరాబాద్, అక్టోబరు 15

కర్నూలు జిల్లా మార్కాపురం పోలీసు కాల్పులకు సంబంధించిన అధికారులను వెంటనే బదిలీ చేయాలని, పోలీసులు జరాయించుకున్న శేనులను వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రస్తుతం అమలులో వున్న 144 శెక్షన్‌ను, ఉపసంహరించుకోవాలని, ఈ ఘటనను న్యాయముగాను, విశ్వాసీకంగాను దర్యాప్తు జరుపుటకై వాడ జడ్జీని నియమించవలసినదిగాను, తుపాకి గుండ్ల కాహుతియైన బాధితులకు నష్టపరిహారం చెల్లించేటట్లు చూడవలసినదిగాను కోరుతూ శ్రీయుతులు మద్దూం మొహియుద్దీన్, పూలసుబ్బయ్యగారలు మొన్న ముఖ్యమంత్రిని కలుసుకొని ఒక మెమోరాండం అందజేశారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు జవాబిస్తూ, యీ ఘటనలకు సంబంధించిన నివేదిక డివ్యూటీ కలెక్టరు వద్దనుండి రాలేదని, పోలీసు కాల్పులు జరిగినప్పుడు కాల్పులు విధిలేని పరిస్థితుల్లోనే జరపవలసినదని, ఆకాల్పులు కూడ మోకాళ్ళ క్రింది భాగములో జరపవలసినదని వృత్తాన్తున్నాయనీ, ఆ వృత్తాన్తం పాతకాగితాలలో పడివుంటుందనీ, ఏది యెట్లయినా నివేదిక చేతికి వెంటనే తగినతర్యాత తీసికుంటామనీ ఆయన చెప్పాడు.

ఎన్. జి. రంగా, జీతములో రు 5, 6 లు పెంచకం, పెరిగే యీ ఆహార పదార్థాలకను గుణముగాలేదనగా, యీ కొద్ది పెంచడము వలన రాసు కూడా సంతృప్తినడడంలేదనీ, యీ సమస్యకు పరిష్కారము ధరలను నిరోధించడమేనని అన్నారు. ఆహార పదార్థాల సప్లయి, డిమాండుకు తగినంత లేదుగదా, యిదియెలా పాధ్యమౌతుందనగా, బియ్యం తొన్నుల యెగుమతులనరికట్టామనీ, యీ నెల యేదో విధముగా గడిచిపోతుందనీ, వచ్చే సంవత్సరం అభివృద్ధి పాలసీగా యీ సమస్యను ఆలోచించాలని అన్నారు. ఉన్న చిక్కల్లా పంపిణీలోనే సనగా, దానికి ఒక మహాసభను ఏలుప్తే దాగుబటుందని చెప్పగా, తప్పక అట్టిది జరుపుతామన్నారు.

కర్నూలుజిల్లా ఆహార పరిస్థితి బాగాలేదని, మార్కాపుర వగైరా మెట్ట తాలూకాల్లో బియ్యం సప్లయి సరిగాలేదనగా, ఆలోచిస్తామనీ, యీ విషయం ఆహారశాఖామంత్రి శ్రీ బరిగామిరెడ్డిగారితో కూడా మాట్లాడామని అన్నారు.

దేవరకొండ తాలూకా కమ్యూనిస్టు మహాసభ

దేవరకొండ, అక్టోబరు 18

దేవరకొండ బ్లాక్ కమ్యూనిస్టు పార్టీ ద్వితీయ మహాసభ 9 వ తేదీన ప్రారంభమయినది. జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ మోటూరు వీరరాఘవయ్యగారు జెండా ఎగురవేశారు. శ్రీయుతులు ఏల్మినేటి పెద్దయ్య, పి. మల్లప్ప, టి. మల్లారెడ్డిగార్లను అధ్యక్ష వర్గంగామహాసభ ఎన్నుకున్నతరువాత కామ్రేడ్సు మారిస్ థోరే, పామీదత్ బ్రోగ్లియాటీ, గ్రోట్‌వాల్, నెహ్రూ, బాలిగా, డా॥ జయసూర్యగార్ల మరణానికి సంతాపం తెలుపుతూ తీర్మానాలు అర్పించారు. మృతిచెందిన కార్యకర్తలుకామ్రేడ్స్ నల్ల రామచంద్రం, పి. ధర్మారావు, ముసయ్య, గొర్లు లింగయ్య, నల్ల పట్టాభిరెడ్డిగార్లకు తీర్మానాలు అర్పించారు.

తదుపరి బ్లాక్‌పార్టీ కార్యదర్శి శ్రీ పి. రామశర్మగారు కార్యవర్గ నివేదికను, వందాయతి ఎన్నికల సమీక్షను ప్రవేశపెట్టారు. గత మహాసభనుండి కార్యకలాపాల సమీక్షను ప్రవేశపెట్టారు. శ్రీ మోటూరు వీరరాఘవయ్యగారు క్రమం ముసాయిదా ప్రవంద కమ్యూనిస్టు ద్యమంలో వచ్చినసిద్ధాంత భేదాభిప్రాయాలపై వివేచించారు. వీటిని ఆమోదించారు.

తదుపరి నూతన బ్లాక్ కార్యవర్గం 11 మందితో ఎన్నికయ్యింది. ముగ్గురు కార్యదర్శి వర్గంగా ఎన్నుకొన్నారు. కమిటీ సభ్యులు శ్రీయుతులు పి. కృష్ణారెడ్డి, ఎస్. వాసుదేవ్, పి. మల్లప్ప, ఎస్. రామారావు, టి. పర్వతం, ఎల్మినేటి పెద్దయ్య, ఎం. రాంరావు, కృష్ణశర్మ, లక్ష్మణాచారి, కె. రఘూనాథరెడ్డిగార్లు.

జిల్లా మహాసభ ప్రతినిధులుగా 65 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ నరసింహారెడ్డి ప్రసంగంతో ముగిసింది.

రాత్రి శ్రీ వి. రామశర్మ అధ్యక్షతన బహిరంగసభ జరిగినది.

"తన సంవత్సరం లోంకరిలో కొద్దివర్షాలుపడి తదుపరి వర్షాలు లేనందున పునాస ప